


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :208 మంగళవారం , నవంబర్ 18, 2025, పేజీలు -20 వెల :5/-


## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతలంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు -మిగతా2లో

### సౌదీ ప్రమాద బస్సు ఘటనపై
## రేవంత్ దిగ్భ్రాంతి

-వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం
-కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే -2లో

## ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మక్కా యాత్రకు వెళ్లిన పలువురు భారతీయ యాత్రికులు మదీనాలో రోడ్డు ప్రమాదానికి గురై పెద్ద సంఖ్యలో యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'మదీనా రోడ్డు ప్రమాదంలో భారతీయులు మృత్యువాత పడటం బాధాకరం. ఈ ప్రమాదంలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబసభ్యులకు నా -2లో

# మరో 15 ఏళ్లు
# కాంగ్రెస్‌దే అధికారం

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మరో 15 ఏళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో ఇది రుజువైందని చెప్పారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి వద్ద రింగురోడ్డు పనులకు మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఒక పార్టీకి డిపాజిట్ గల్లంతైందని.. మరో పార్టీ కుటుంబ కలహాలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అన్ని సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారి ద్వారా అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. స్థానిక ఎన్నికలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో





## అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

### హైకోర్టు ఆదేశాలతో హైడ్రా చర్యలు

2లో

## పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ



స్పీకర్ తీరును తప్పుపట్టిన సుప్రీం

నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర -2లో

## డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు

ప్రజాపాలన వారోత్సవాల అనంతరం నోటిఫికేషన్
కేబినేట్‌లో మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్
ప్రజాపాలన వారోత్సవాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ -2లో



### ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

-అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం
-అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు
-తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని -2లో

## పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు
సిసిఐ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు
కేంద్ర,రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కెటిఆర్ విమర్శలు



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది. తీసిన పత్తిని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... -మిగతా2లో



### బీహార్‌లో బిజెపి
## ఓట్ చోరీ సుస్పష్టం

ఓట్లు వచ్చినా సీట్లు తగ్గిన మహాకూటమి
ఓట్లు తగ్గినా సీట్లు బిజెపికి పెరిగాయి
గాంధీభవన్ ముందు యూత్ కాంగ్రెస్ నిరసన
పిసిపి చీఫ్ మహేశ్, మంత్రి పొన్నం విమర్శలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే కూటమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలన్నారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్ని చైతన్య వంతం చేసే విధముగా ఉందని కొనియాడారు. ఓట్ చోరీపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. -2లో

## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి
డిసెంబర్ 13న సిఎండి కార్యాలయ ముట్టడి
ఖమ్మం జాగృతి బాటలో కవిత వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ఖమ్మం జిల్లాలో జాగృతి బాటలో కవిత ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని...డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. -2లో



## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్
ఎన్ఐఎ కస్టడీకి అప్పగించిన పాటియాల కోర్టు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన భారీ పేలుడు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేలుడుకు పాల్పడిన ఉమర్‌కు సహకరించిన నిందితుడు అమీర్ రషీద్ అలీని కట్టుదిట్టమైన భద్రత మధ్య పాటియాలా హౌస్ కోర్టు కాంప్లెక్స్‌లోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ -2లో

## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

- రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
- బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ
- పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నారు
- కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. -మిగతా12లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

-మొదటిపేజీ **తరువాయి:** నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెద్దా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

-మొదటిపేజీ **తరువాయి:** భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో గచ్చిబౌలిలో సోమవారం భారీ కూల్చివేతలు చేపట్టారు. ఎఫ్‌సీఐ లే అవుట్‌లో అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ భవనాలను నేలమట్టం చేశారు. హైడ్రాలిక్ జాక్ క్రషర్‌తో నిర్మాణాలను కూల్చివేశారు. తమ ప్లాట్లను ఆక్రమించి సంధ్యా శ్రీధర్ రావు రోడ్లు వేశారని తెలంగాణ హైకోర్టును బాధితులు ఆశ్రయించారు . ఈ క్రమంలో సంధ్యా శ్రీధర్ రావు అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది హైకోర్టు. న్యాయస్థానం ఆదేశాలతో హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే, అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దూకుడుతో ముందుకెళ్తున్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వస్తే శరవేగంగా చర్యలు చేపడుతున్నారు. హైడ్రా అధికారులు తమకు అండగా నిలవడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

-మొదటిపేజీ **తరువాయి:** సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. బాధితులకు అండగా నిలవాలని ఈ భేటీలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యేతోపాటు మైనార్టీ విభాగానికి చెందిన ఉన్నతాధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపాలనీ కేబినెట్ నిర్ణయించింది. బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబసభ్యులకు చెందిన ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది మరణించారు. వీరంతా హైదరాబాద్ వాసులని తెలంగాణ హజ్ కమిటీ ఒక ప్రకటన వెల్లడించింది. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని తెలిపింది. హైదరాబాద్‌లోని మొత్తం 4 ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నవంబర్ 9వ తేదీన వీరంతా ఉమ్రాకు బయలుదేరి వెళ్లారు. క్కా యాత్ర పూర్తి చేసుకుని వారంతా మదీనాకి వెళ్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

## పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

మొదటిపేజీ **తరువాయి:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన భారీ పేలుడు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేలుడుకు పాల్పడిన ఉమర్‌కు సహకరించిన నిందితుడు అమీర్ రషీద్ అలీని కట్టుదిట్టమైన భద్రత మధ్య పాటియాలా హౌస్ కోర్టు కాంప్లెక్స్‌లోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు ముందు సోమవారం నాడు హాజరుపరిచారు. ఈ మేరకు 10 రోజుల ఎన్ఐఏ కస్టడీకి కోర్టు ఆదేశించింది. ఆ వెంటనే రషీద్‌ను ఎన్ఐఏ కార్యాలయానికి అధికారులు తరలించారు. అమీర్ రషీద్ అలీని కోర్టుకు హాజరుపరిచే సమయంలో మీడియాను అనుమతించలేదు. కోర్టు కాంప్లెక్స్ చుట్టూ ఢిల్లీ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మోహరించారు. అల్లర్ల వ్యతిరేక టీమ్‌నూ సిద్ధం చేశారు. నవంబర్ 10న జరిగిన ఢిల్లీ పేలుడు ఘటనలో 10 మంది మృతిచెందగా, 13మంది గాయపడ్డారు. ఐఈడీ అమర్చి పేల్చిన ఐ20 కారు అమీర్ పేరుతో రిజిస్టర్ కావడంతో ఎన్ఐఏ అతన్ని అదుపులోకి తీసుకుంది. సూసైడ్ బాంబర్ ఉమర్ నబీతో కలిసి ఈ దాడికి అమీర్ రషీద్ కుట్రపన్నినట్టు ఎన్ఐఏ వెల్లడించింది. అమీర్ జమ్మూకశ్మీర్‌లోని పంపోర్‌కు చెందిన వ్యక్తి కాగా, ఉమర్ ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. తదుపరి విచారణలో భాగంగా ఉమర్ ఉపయోగించిన మరో కారునూ ఎన్ఐఏ స్వాధీనం చేసుకుంది. ఇంతవరకూ గాయపడిన బాధితులతో సహా 73మంది సాక్ష్యులను ఎన్ఐఏ విచారించింది. మరోవైపు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్ కేసులో ప్రమేయం, మోసం, ఫోర్జరీకి పాల్పడిన ఆరోపణలపై అల్-ఫలాహ్ యూనివర్శిటీ చైర్మన్‌కు ఢిల్లీ పోలీసులు రెండు సమన్లు జారీ చేశారు. యూజీసీ, ఎన్ఏఏసీ లేవనెత్తిన ఆందోళనలపై రెండు ఎఫ్ఐఆర్‌లనూ నమోదు చేశారు. యూనివర్శిటీ గుర్తింపు క్లెయిమ్స్‌పై జరిపిన సమీక్షల్లో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్టు గుర్తించారు.

## సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

-మొదటిపేజీ **తరువాయి:** ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబసీ అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, 91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి

-మొదటిపేజీ **తరువాయి:** కుటుంబసభ్యులకు నా ప్రగాఢసానుభూతి. గాయపడ్డ వారు అత్యంత త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. రియాద్‌లో ఇండియన్ ఎంబసీ, జెద్దాలోని కాన్సులేట్ సాయం అందిస్తున్నాయి. భారత అధికారులు సౌదీ అధికారులతో ఈ ప్రమాదం గురించి ఎప్పటికప్పుడు చర్చిస్తూ ఉన్నారు' అని అన్నారు. కాగా, సోమవారం తెల్లవారు జామున భారతీయ యాత్రికులు మక్కాలో ప్రార్థనలు ముగించుకుని బస్సులో మదీనా వెళుతూ ఉన్నారు. వారు ప్రయాణిస్తున్న బస్సు 1.30 గంటల ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. పెద్ద సంఖ్యలో యాత్రికులు సజీవ దహనం అయ్యారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు.

## మరో 15 ఏళ్లు కాంగ్రెస్‌దే అధికారం

-మొదటిపేజీ **తరువాయి:** స్థానిక ఎన్నికల్లో మిర్యాలగూడ ప్రజలు కాంగ్రెస్‌కి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రూ.180.25 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు మంత్రులు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి సింగిల్ రోడ్డును, డబుల్ రోడ్డుగా చేస్తామని పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మిర్యాలగూడ కేఎన్ఎం డిగ్రీ కాలేజీని.. ప్రభుత్వ కాలేజీగా మార్చింది తామేనని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ దక్కలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాలుగు ముక్కలైందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలను విమర్శించేందుకు కూడా తమకు నోరు రావట్లేదని దెప్పిపొడిచారు. తెలంగాణలో మరో 15 ఏళ్లు తామే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యకర్తల కృషి కారణమన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని రెండేళ్లలో చేసి చూపించామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర చెల్లించడంతోపాటు 48 నుంచి 72 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఉత్తమ్ తెలిపారు.

## డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు

మొదటిపేజీ **తరువాయి:** డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. బిసి రిజర్వేషన్ల వ్యవహారంతో ఆగిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఉంటుందని పేర్కొంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ ఉంటాయని మంత్రివర్గ భేటీ స్పష్టం చేసింది. వారోత్సవాల సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ సహా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల తరవాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గ భేటీలో చర్చించినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాన్నే లోకల్ బాడీ ఎలక్షన్‌లలో పునరావృతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి 20 నెలలు పూర్తయ్యాయి. ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై హైకోర్టు, సుప్రీం కోర్టు వ్యతిరేకంగా తీర్పు నిచ్చాయి. రిజర్వేషన్లు 50శాతం దాటరాదన్న నిబంధనలను పాటించాలని సూచించాయి. మొత్తానికి డిసెంబర్‌లో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేయొద్దని.. వీలైనంత త్వరగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించింది మంత్రివర్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ప్రజాపాలన వారోత్సవాలతో గ్రామ స్థాయి కేడర్‌లో మరింత ఉత్సాహం నింపి స్థానిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని భావిస్తున్నారు.

## పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

మొదటిపేజీ **తరువాయి:** మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు. రైతుల కు మద్దతు ధర కోసం బీఆర్ఎస్ నిరసనకు దిగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని.. నీళ్లు బంద్ చేస్తాం, పెన్షన్లు బంద్ పెడతామని బెదిరించారని మరో బీఆర్ఎస్ నేత రాజయ్య ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. పత్తి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దొంగే దొంగా అన్నట్టుగా రేవంత్ పాలన ఉందనిమండిపడ్డారు. పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్దతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## బీహార్‌లో బిజెపి ఓట్ చోరీ సుస్పష్టం

మొదటిపేజీ **తరువాయి:** ఓటు విలువ తెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులకు తెలియని విషయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెలవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బీహార్ లో ఎన్డీయే కూటమికి సీట్లు గెలుచుకుందన్నారు. దేశ భవిష్యత్ కి విఘాతం కలిగించే విధంగా ఓట్ చోరీ ఉందన్నారు. ఓట్ శాతం మహాఘూట్ బంధన్ కి ఎక్కువ వస్తే.. ఎన్డీయే కూటమికి సీట్లు పెరిగాయని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.సెక్యులర్ ఓట్లను తొలగించారు.. ఓట్ చోరీ తో రాజ్యాంగానికి తూట్లు.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీరు తెన్నులు శోచనీయం.. అధికార బిజెపికి అనుకూలంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పని చేస్తుంది. దేశం బాగుపడాలంటే ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవశ్యకత ఉంది.. అధికారం పరమావధిగా మోడీ అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారు.. బీహార్ ఎన్డీయే కూటమి గెలుపు అప్రజాస్వామికం.. ఓట్ చోరీ గురించి 8 ఏళ్ల క్రితమే పోరాడాం.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బీజేపీకి ఫ్రంట్ ఆర్గనైజర్ గా పనిచేస్తుంది.. రేపటి నుంచి తెలంగాణలో ఓట్ చోరీ సంతకాల సేకరణ ముమ్మరంగా జరుగుతుంది.. తెలంగాణలో సర్ పేరిట ఓట్లు తొలగించే ప్రమాదం పొంచి ఉందని టీపీసీసీ ఛీఫ్ వ్యాఖ్యానించారు. భాజపా అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతోందని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపనున్నట్లు చెప్పారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నంతో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శక్తివంతంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. దేశవ్యాప్తంగా ఓటుచోరీపై నిరసనలు ఉధృతం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చెప్పారు. అలాగే, సౌదీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన యాత్రికులకు యూత్ కాంగ్రెస్ నివాళులులు అర్పించింది.

## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

మొదటిపేజీ **తరువాయి:** అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కొట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు. సింగరేణి కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలని కవిత సూచించారు.

# పొగమంచు దృష్ట్యా వాహనాలను జాగ్రత్తగా డ్రైవ్ చేయండి

-వాహనదారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 17



పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు వాహన వేగం తగ్గించుకోవాలి, అటువసరమైతే రోడ్డు పక్కకు ఆపి పరిస్థితి మెరుగుపడిన తర్వాతే ప్రయాణం కొనసాగించాలి. హెడ్‌లైట్లు, ఫాగ్‌లైట్లు ఆన్ చేసి ప్రయాణించాలి. హెడ్‌లైట్లు హై-బీమ్‌లో పెట్టకుండా లో-బీమ్‌లో ఉపయోగించాలి.ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి. ఆకస్మికంగా బ్రేక్ వేయడం ప్రమాదాలకు దారితీస్తుంది.పొగమంచు ఉన్నప్పుడు ఓవర్‌టేక్ చేయడం అత్యంత ప్రమాదకరం. ఎదురుగా లేదా పక్కన ఉన్న వాహనాలు స్పష్టంగా కనిపించనందున, ఓవర్‌టేక్ ప్రయత్నాలు తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు. పొగమంచు అధికంగా ఉన్న సమయంలో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయకండి. ఒకవేళ రోడ్డు పక్కన పార్క్ చేయాల్సి వస్తే ఇండికేటర్లను ఆన్ చేయాలి.రోడ్ బే,పెట్రోల్ బంక్ వంటి సురక్షిత ప్రదేశాల్లో ఆగడం మంచిది.రోడ్డుపై జీబ్రా లైన్లు, సైన్‌బోర్డులు కనిపించకపోవచ్చని గుర్తుంచుకొని అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి.బైక్ రైడర్లు తప్పనిసరిగా హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ ధరించాలి.పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా చూసి,అవసరమైతే వాహనాలు పూర్తిగా ఆగేవరకు వేచి ఉండాలి. హైవేలపై ప్రయాణించే వారు ముందుగానే వాతావరణ పరిస్థితులు తెలుసుకుని బయలుదేరాలి.బస్సులు, లారీలు, ఆటోలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత జాగ్రత్తలు పాటించాలి.శీతాకాల రాత్రుల్లో పొగమంచు వల్ల దృష్టి తగ్గడం సహజం కానీ ప్రమాదాలు మాత్రం మన జాగ్రత్తలతో తప్పించుకోవచ్చు అని ప్రతి డ్రైవర్ ఓర్పు, అప్రమత్త, నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చు అని పై సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్పీ సూచించారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి

-అమాయక ప్రజలు చైతన్యంగా ఉండాలి

-డబ్బు పై అత్యాశ, ఉద్యోగం పై ఆసక్తితో, తక్కువ సమయంలో లోను వస్తుందని ఆశలు చూపి సైబర్ నేరాల్ల మోసాలు.

-ఆర్థిక నేరం, సోషల్ మీడియా నేరం, యూపీఐ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకె ఫైల్స్, డిజిటల్ అరెస్ట్, ఏఐ మార్ఫింగ్, ఎలాంటి సైబర్ నేరాలకైన 1930 కి సంప్రదించాలి.

-ఈవారం జిల్లాలో 11 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ.

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

(తెలంగాణ పత్రిక) నవంబర్ 17



దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేరాల్లు ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు దానికి తగ్గట్లుగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని జిల్లా అఖిల్ మహాజన ఐపిఎస్ తెలియజేశారు. ఈవారం జిల్లా సైబర్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే బాధితులు గ్రహించి ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకుల నందు ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హావర్ ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపోయినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమోదు చేయాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఏఐ ఆధారిత వీడియో కాల్స్ తో ప్రజలను మోసం చేసి డబ్బులను అడిగే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలలో ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్నవాళ్లకు సైబర్ నేరాల్ల లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ నందు ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. వీటన్నింటి పట్ల అప్రమత్తతో ఉండడం శ్రేయస్కరమని ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా నందు నమోదైన పలు సైబర్ నేరాల వివరాలు సైబర్ నేరాల పద్ధతులు. పాత రెండు రూపాయల నోటుకు 32 లక్షలు ఇస్తామని తలమడుగు చెందిన ఫేస్బుక్ నందు చూసిన ప్రకటనతో సైబర్ నేరాల్ల చేతిలో దాదాపు 39000 వేల రూపాయలను మోసపోవడం జరిగింది. ఆన్లైన్ నందు దినసరి మందులు టాబ్లెట్లకై వెతకగా గుర్తుతెలియని వ్యక్తి నుండి ఫోన్ వచ్చి ఆర్డర్ తీసుకుని దాదాపు బాధితుని వద్ద నుండి 43 వేల రూపాయలను తస్కరించడం జరిగింది. ఉట్నూరు మండలంలోని ఒక యువతికి టాటా కంపెనీ నుండి ఉద్యోగం వచ్చిందని ఫోన్ ద్వారా తెలియజేసి మహిళ వద్దనుండి ఓపెనింగ్ ఫీ అని తెలియజేసి 6000 రూపాయలను సైబర్ నేరాల్లు తిరస్కరించడం జరిగింది. ట్రాఫిక్ ఈ చలాన్ పేరుతో చలామణిలో ఉన్న ఒక నకిలీ అప్లికేషన్ ద్వారా బాధితుడు 21 వేల రూపాయలను మోసపోవడం జరిగింది.

## ఈనెల 19వ తేదీన హైదరాబాద్ లో జరుగు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 17



భారత విప్లవోద్యమ నిర్మాత ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ హైదరాబాదులోని సుందర విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఆ, పార్టీ నాయకులు తెలిపారు. ఈరోజు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి 1942 క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో మద్రాసు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ ఉద్యమంలో పాల్గొన్నారు .దేశానికి సంపూర్ణ స్వాతంత్రం రావాలంటే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోనే జాతీయోద్యమం నడపాలని భావించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో కూడా పాల్గొన్నారు. సిపిఐ సిపిఎం పార్లమెంటరీ రాజకీయ విధానాలను వ్యతిరేకిస్తూ, నూతన ప్రజాస్వామిక విప్లవమే ఏకైక మార్గం అన్నారు. భారత విప్లవోద్యమ నిర్మాణం కోసం గోదావరి నది పరివాహక ఫారెస్ట్ ప్రాంత జిల్లాలో ప్రతిఘటన నోద్యమాన్ని నిర్మించారు. పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ 1984 నవంబర్ 9న కలకత్తా నగరంలో మరుణించారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 19వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటలకు పార్టీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది .ఈ సభకు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారని కేంద్ర కమిటీ సభ్యులు వీకే వలోలి ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు వేములపల్లి వెంకటరామయ్య ఏపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి ప్రసాద్ తెలంగాణ కార్యదర్శి వర్గ సభ్యులు జేవి చలపతిరావు ఐ ఎఫ్ టి యు జాతీయ నాయకులు బి ప్రదీప్ ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్, జి ఝాన్సీ నాయకురాలు వి సంధ్య తదితరులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి రచించిన వివిధ గ్రంథాలలోని కొన్నింటిని కూర్చు చేసి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఎరిన రచనలు అనే పుస్తకావిష్కరణ ఉంటుందని అన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని వివిధ వర్గాల ప్రజలను, వారు కోరారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ నాయకులు, బండి కోటేశ్వరరావు పిడిఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ పి వై ఎల్ జిల్లా నాయకులు శనిగరం చరణ్, కరుణాకర్ ,అనిల్, సంపత్ పాల్గొన్నారు.

# పార్కింగ్ లేని స్థలంలో వైన్స్ కు పర్మిషన్లు ఇవ్వకూడదని కలెక్టర్కు వినతి పత్రం అందజేత..

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.17





పార్కింగ్ లేని స్థలాల దగ్గర వైన్స్ కు పర్మిషన్లు ఇవ్వకూడదని కలెక్టర్ మరియు ఎక్సైజ్ కమిషనర్ మరియు మున్సిపల్ కమిషనర్ మరియు ఎక్సైజ్ సీఐ గారికి వినతి పత్రం అందజేశారు. 2025 ప్రభుత్వ టెండర్ వచ్చినటువంటి వైన్స్ యజమానులకు వైన్స్ దుకాణాలకు పార్కింగ్ లేకుండా దుకాణాలు తీసుకుంటే ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే దుకాణాలకు పర్మిషన్లు ఇవ్వకూడదని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి కోరడం జరుగుతుంది. ముఖ్యంగా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ శాఖ వ్యాపార వర్గాల దుకాణాలకు ఎలాంటి నిబంధనలు చూడకుండా పార్కింగ్ స్థలం లేకున్నా పర్మిషన్లు ఇవ్వడని అలాగే జిల్లా కలెక్టర్ మరియు ఎక్సైజ్ సూపరెండెంట్ కూడా తనిఖీ చేసి పార్కింగ్ లేని దుకాణాల వద్ద పర్మిషన్లు ఇవ్వకూడదని పార్కింగ్ స్థలం ఉన్న చోటనే వాయిస్ దుకాణాలకు అనుమతి ఇవ్వాలని కోరడం జరుగుతుంది. ముఖ్యంగా గతంలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఎలాంటి పార్కింగ్ స్థలం లేకున్నా కూడా ఇస్తాను సారంగా పర్మిషన్లు ఇవ్వడంతో రోడ్లపైనే వ్యాపారం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడింది ఎందుకంటే వైన్స్ దుకాణాలకు వినియోగదారులు వస్తుంటే వాహనము ఎక్కడ పెట్టాలి అని తెలవకుండా ఇస్తాను సారంగా రోడ్లపైనే వాహనాలు పెడుతూ వాహనదారులకు గాని ప్రజలకు గాని చాలా ఇబ్బందులు ఏర్పడింది దీనిపై గతంలోనే పోలీస్ శాఖకు ఫిర్యాదు చేస్తే మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయాలని రెండు శాఖల సమన్వయంతో ట్రాఫిక్ కంట్రోల్ చేస్తామని చెప్పడం జరిగింది కాబట్టి ప్రభుత్వము కొత్త దుకాణాలు టెండర్లు అయిపోయి వచ్చే నెలలో కొత్తగా వైన్స్ దుకాణాలు ఏర్పాటు చేయుచున్నందున గతంలో ప్రజలకు గాని వాహనదారులకు గాని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పార్కింగ్ లేని దుకాణ సముదాయంలో హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ వ్యాపార సముదాయ దుకాణం కు పర్మిషన్ ఇవ్వద్దని కోరడం జరుగుతుంది ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు ఎక్సైజ్ సూపరెండెంట్ మరియు సిద్దిపేట్ జిల్లా పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం కాకుండా వారికి ఒక వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది దీనిపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున వాహనదారులు ప్రజలతో ఆందోళన చేపడతామని తెలిపారు.

# భర్త వెంకన్న చేతిలో భార్య పద్మ హతం

-భార్య భర్తల మధ్య కలహాలే కారణం

మోతె నవంబర్ 17 తెలంగాణ పత్రిక




మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కారింగుల వెంకన్న అను వ్యక్తి తన భార్య కారింగుల పద్మ(40) ను రోకలి బండతో కొట్టి హతమార్చాడు హత్యచేసిన భర్త వెంకన్న సరాసరి పోలీసులకు లొంగిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది ఈ సమాచారం అందుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు భార్య భర్తల మధ్య దాంపత్య కలహాలే ఈ హత్యకు దారితీసినట్లు స్థానికులు వెల్లడించినట్లు యస్ ఐ అజయ్ కుమార్ తెలిపారు.

# ఈవీఎం గోదాము పరిశీలించిన కలెక్టర్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 17

ధరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును సోమవారం తనిఖీ చేసారు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్.ప్రతినెల ఈవీఎం ల తనిఖీ లో భాగంగా గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూబి.ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కలెక్టరేట్ ఏవో హాకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

## KU పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి




తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 16

KU పరిధిలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ADB జిల్లాల్లో డిగ్రీ కోర్సుల బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ, బీఎస్‌డబ్ల్యూ మొదటి, మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 18 నుంచి డిసెంబర్ 15 వరకు జరిగే ఈ పరీక్షలను మొత్తం 116 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. 1,35,461 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు, హాల్ టికెట్లు ఈనెల 15 నుంచి కేయూ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు నియంత్రణాధికారి ప్రొ. కె. రాజేందర్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను అందచేసిన చేగుంట తాజా మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్



మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక 17/11/2025

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల కేంద్రానికి చెందిన తిరుమల కృష్ణ మూర్తి భార్యకు హాస్పిటల్ ఖర్చు నిమిత్తం 60,000/. - ,60,000/- వేల రూపాయల రెండు సీఎం రిలీఫ్ ఫండుల చెక్కుల ను అందచేసిన చేగుంట మండల సర్వంచ్ ఫోరం అధ్యక్షుడు, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ లబ్ది దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట సీనియర్ నాయకులు మంచికట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 17



సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో పలువురు నిరపరాధుల ప్రాణాలు కోల్పోవడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి గురించి వస్తున్న సమాచారం మరింత కలచివేస్తోందని ఆయన అన్నారు. ప్రమాదంలో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో ఉండటం హృదయాన్ని మరింత కలతపెట్టే విషయం అని నాయిని రాజేందర్ రెడ్డి గారు విచారించారు. ప్రాణాలు కోల్పోయిన ప్రతి ఒక్కరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని, బాధిత కుటుంబాలు ఈ కష్ట సమయంలో ధైర్యం కోల్పోకుండా భగవంతుడు వారి వెంట ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

– పిసిసి సభ్యులు మున్నూరు కిషన్



తెలంగాణ పత్రిక రేగోడు నవంబర్ 17:

నిరుపేదల సొంతింటి కలలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అని పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ అన్నారు, సోమవారం మండలంలోని గజవాడ గ్రామం లో పూర్తయిన ఒక ఇందిరమ్మ ఇల్లు తో పాటు పంచాయతీ పరిధిలోని తండాలో ఒక ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని పూర్తి చేసుకున్న వారి ఇల్లు కు కొబ్బరికాయ కొట్టి గృహ ప్రవేశం చేశారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలందరూ ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్తారెడ్డి, ఎంపీడీవో సీతారావమ్మ, కార్యదర్శి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణానికి భారీ విరాళాలు



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 17 తెలంగాణ పత్రిక

బీరంగూడ గుట్టలో నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి నూతన ఆలయానికి భక్తులు విశేషంగా స్పందిస్తున్నారు. ఆలయ నిర్మాణ పనులు వేగవంతం కావడానికి పలువురు దాతలు ఉదారంగా విరాళాలు అందించారు. మాజీ సర్పంచ్ సిగారి చంద్రశేఖర్ ?1,51,116 విరాళం అందించగా, కొండాపూర్‌కు చెందిన రమేష్ ఏకశిలా పదునెట్టాంబడి కోసం ?7,51,000 దానం చేశారు. అలాగే జయలక్ష్మీ నగర్‌కు చెందిన గుండేటి మాధవి ధ్వజస్తంభం దాతగా ?5,00,116 విరాళం అందించారు. ఆలయ నిర్మాణానికి విలువైన విరాళాలు అందించిన దాతలందరికీ, వారి కుటుంబాలకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని శ్రీ అయ్యప్ప స్వామి కమిటీ బీరంగూడ గుట్ట అభిలషించింది.

## ముష్టిబండ దుర్గా మల్లేశ్వర ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 17



కార్తీక మాసం చివరి సోమవారాన్నీ పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు దమ్మపేట(మండలం), ముష్టిబండలోని శ్రీ భువన సుందరి సమేత దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుబ్బారావు, జోనుబోయిన శ్రీను,రాకేష్ తదితరులు ఉన్నారు.

# చలిలో పట్టువదలని “విక్రమార్కుడి”లా ఛలో ఢిల్లీ

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 17, తెలంగాణ పత్రిక




ఎముకలు కోరికే చలిలో ఢిల్లీ సైకిల్ యాత్ర ఎనిమిదో రోజు పూర్తయ్యింది.. నిజామాబాద్ నుంచి సైకిల్ పై యాత్ర ప్రారంభించిన శ్రీనివాస్ ఇప్పుడు మహారాష్ట్ర నాగ్ పూర్ మీదుగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోకి అడుగు పెట్టారు.. చేరుకున్నారు.. అంటే 450 కిలోమీటర్లకు పైగా సైకిల్ పై వెళ్లారు.. ఆదివారం ఉదయం బుట్టి బోరి అనే గ్రామంలో ఉన్నారు.. ఎడమ కాలి నొప్పితో బాధపడుతూ నాగ్ పూర్ లో ఆసుపత్రికి వెళ్లి మెడిసిన్స్ తీసుకున్నారు.. ఢిల్లీ ఇంకా వెయ్యి కిలోమీటర్ల దూరం.. చలి తీవ్రత విపరీతంగా ఉంది.. ఎముకలు కోరికే చలిని సైతం ఏమాత్రం పట్టించుకోకుండా శ్రీనివాస్ పట్టువదలని విక్రమార్కుడిలా ఢిల్లీ రూట్ లో ముందుకు సాగుతున్నారు .. అయ్యప్ప స్వామి మాలలో ఉన్న శ్రీనివాస్ అందులోనూ హైవేపై చలిగాలుల మధ్య సాహసం చేస్తున్నారు.. మోకాలి నొప్పి కూడా స్టార్ట్ అయ్యింది.. అయినా సరే ఆడ పిల్లల సంక్షేమం కోసమే ఆయన తపన అంతా.. సేవ్ గర్ల్ చైల్డ్ డిపార్ట్ మెంట్ ను సాధించాలని హస్తినకు బయలుదేరారు శ్రీనివాస్.. నిజామాబాద్ నుంచి ఢిల్లీ వరకూ సైకిల్ పై యాత్ర చేపట్టారు.. ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని కలసి సేవ్ గర్ల్ చైల్డ్ డిపార్ట్ మెంట్ ను ఏర్పాటు చేయాలని కోరనున్నారు శ్రీనివాస్.. ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో సేవ్ గర్ల్ చైల్డ్ పేరుతో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు.. రోడ్లపై ఫ్లెక్సీలు ప్రదర్శించారు.. అధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి వెళ్ళినా లక్ష్యం మాత్రం కేంద్ర స్థాయిలో నెరవేరితే బాగుంటుందని ఆలోచనతో ఢిల్లీ బాట పట్టారు.. ప్రధాని మోడీని కలిసి వినతిపత్రం అందించి సేవ్ గర్ల్ చైల్డ్ డిపార్ట్ మెంటు ఏర్పాటు అయితే ప్రమాదం నుంచి ఆడ పిల్లలకు పునర్జన్మ లభిస్తుందని ఆయన ఉద్దేశం.. ఆ డిపార్ట్ మెంటు వల్ల పుట్టిన ఆడ పిల్లల విషయంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే తల్లిదండ్రులకు చట్టపరమైన చర్యలు తీసుకునే వీలుంటుంది.. ఆడ పిల్లల భ్రూణ హత్యలు పుట్టాక ఆడ పిల్లల్ని వదిలించుకోవడం అనాధలు చేయడం లాంటివి తగ్గుతాయ్.. ఇదంతా జరగాలంటే.. ఒక డిపార్ట్ మెంట్ ప్రత్యేకంగా ఏర్పడాలి.. ఆ విభాగం కోసమే శ్రీనివాస్ ఉద్యమం కొనసాగిస్తున్నారు.. తాగే మద్యం కోసం కూడా ఒక ప్రభుత్వ శాఖ ఉన్నప్పుడు దేశానికి శక్తి ఇంటికి ఇల్లాలు తల్లి అమ్మమ్మ నానమ్మ చెల్లి కూతురు అయిన ఆడ పిల్లకు ఎందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయరనేది శ్రీనివాస్ ప్రశ్న.. అదే జరగక పోతే 2050 లో ఆడ పిల్లల్ని మ్యూజియం లో బొమ్మ లాగా చూడాల్సిన ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.. శ్రీనివాస్ కు కూడా ఒక కూతురు కొడుకు.. భార్యా పిల్లలను వదిలి సైకిల్ పై ఎముకలు కోరికే చలిని తట్టుకుంటూ దేశం మొత్తం ఆడపిల్లల సంక్షేమం కోసం సాహస యాత్ర నిర్వహిస్తున్నారనే చెప్పాలి.. శ్రీనివాస్ సైకిల్ యాత్ర ఉద్దేశం చూసి తెలుసుకొని దారి పొడవునా అయ్యప్ప స్వాములు జనాలు పలు శాపుల యజమానులు ఆయన్ను అభినందిస్తున్నారు.. ఆశీర్వదిస్తారు.. నిజంగా శ్రీనివాస్ సాహసయాత్ర హ్యాట్సాఫ్ అనే చెప్పక తప్పదు..

# ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి.. నిజామాబాద్ కలెక్టర్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 17, తెలంగాణ పత్రిక





ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నిజామాబాద్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 101 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, డీపీఓ శ్రీనివాస్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా, మహిళా, శిశు, వయో వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన గోడ ప్రతులను ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

# రసాయన శాస్త్రంలో నీరజ వడగంకు పీహెచ్.డి.

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 17 తెలంగాణ పత్రిక



ఇస్నాపూర్ మున్సిపాలిటీ గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని నీరజ వడగం పీహెచ్.డి. పట్టాకు అర్హత సాధించారు. 'లిక్విడ్ క్రోమాటోగ్రఫీ ద్వారా ఫార్మాస్యూటికల్ డోసేజ్ ఫార్ముల్లో చిరల్ మలినాల విభజన, పరిమాణాత్మక అంచనా' అంశంపై ఆమె చేసిన అధ్యయనానికి సంబంధించి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించినట్లు పరిశోధన మార్గదర్శకుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరిదాస్యం తెలిపారు. నీరజ అభివృద్ధి చేసిన క్రోమాటోగ్రఫీ పద్ధతులు ఔషధాలలో చిరల్ మలినాల స్టీరియో-సెలెక్టివ్ విభజన, పరిమాణీకరణకు ఉపయోగపడతాయని, ఇవి ఔషధ సూత్రీకరణల నాణ్యత, భద్రతను మెరుగుపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ నీరజ పీహెచ్.డి. అర్హత సాధించిన సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, అధ్యాపకులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు...

హుస్నాబాద్. తెలంగాణ పత్రిక.17.




సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ సందర్భంగా జిల్లా ఐక్యత పాదయాత్రలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ గారిని సన్మానం చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లా మీరా యువభారత్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి సందర్భంగా జిల్లా ఐక్యత పాదయాత్రను మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం రఘునందన్ రావు బాలురు జూనియర్ కళాశాలలో ప్రారంభించి డిగ్రీ కళాశాల మైదానంలో సమావేశానికి హాజరైన ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ గారిని పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు శాలువాతో సన్మానం చేసి మెమొంటోను బహుకరించారు ఈ సందర్భంగా యువజన అవార్డు వలస సుభాష్ చంద్రబోస్ గురించి మాట్లాడుతూ నేటి యువత దేశ ఐక్యతకు దేశ సమగ్రతకు పాటుపడాలని ఆయన కోరారు. దేశం నాకేమిచ్చిందనే కాకుండా దేశానికి నేనేం చేయాలనే తపన యువతలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. నేను చేస్తున్న సామాజిక సేవా రంగాన్ని గుర్తించి నేడు మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు గారు చేతుల మీదుగా సన్మానించడం నాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. రానున్న రోజుల్లో సామాజికహిత కార్యక్రమాలు ఎన్నో చేపట్టబోతామని ఆయన పేర్కొన్నారు. నాకు ఈ సన్మానం చేసిన ఎంపీ రఘునందన్ రావు జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మీరా యువభారత్ జిల్లా యువజన అధికారి మూల రంజిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు..

# బీరంగూడలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 17 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ మల్లికార్జున హిల్స్ కాలనీలో, మున్సిపల్ మాజీ వైస్- చైర్మన్ నందారం నరసింహా గౌడ్, నందారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి హాజరై, స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే, అయ్యప్ప స్వామి భక్తిని ఉద్బులపరిచే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్ధాలను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాండు, రమేష్ గౌడ్, సిఐ నరేష్ తదితరులు హాజరయ్యారు.

# బీరంగూడ గుట్టలో భక్తుల రద్దీ

**-కార్తీక మాసం చివరి సోమవారం ప్రత్యేక పూజలు**

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 17 తెలంగాణ పత్రిక**

బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు వైభవంగా కార్యక్రమాలు చేపట్టారు. అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు జరిపారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ దంపతులు, కమిటీ సభ్యులు హెూమంలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. పటాన్‌చేరు డీఎస్పీ ప్రభాకర్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని అన్నదాన సత్రంలో భక్తులకు



అన్నదానం ఏర్పాటు చేయగా, భక్తులు భారీగా పాల్గొన్నారు. అన్నదానానికి దాతలు వెంకట్ నరసింహ 51,000, కొండాపూర్‌కు చెందిన నానుముని శేఖర్ రెడ్డి 1,00,101 విరాళాలు అందజేశారు. వారి కుటుంబాలకు స్వామివారి ఆశీస్సులు నిండుగా లభించాలని చైర్మన్ సుధాకర్



యాదవ్ ఆకాంక్షించారు. ఆలయాభివృద్ధికి దాతలు మరింతగా సహకరించాలని కోరారు. భక్తులు కుటుంబసభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి స్వామివారిపట్ల తమ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు మల్లికార్జున్ రెడ్డి బృందం, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# వినతి ఇచ్చి వెళ్లిన తర్వాత వెంటనే పరిష్కారంచూపాలి

**- పి . ప్రావీణ్య , జిల్లా కలెక్టర్**

**-ప్రజావాణి కి 25 దరఖాస్తులు.**

**సంగారెడ్డి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి....**

ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు వినే కార్యక్రమంగా కాకుండా, పరిష్కారాల వేదికగా నిలపాలని ,వినతి ఇచ్చి వెళ్లిన తర్వాత ,వెంటనే పరిష్కారం చూపాలని పి . ప్రావీణ్య , జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు . సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 దరఖాస్తుల అందాయని తెలిపారు . ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతిపత్రాలు అధికారులతో కలిసి స్వీకరించారు . రెవెన్యూ , పంచాయతీరాజ్ , సంక్షేమ పథకాల అర్హత, మున్సిపల్ సమస్యలు వంటి అనేక అంశాలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి,



సంబంధిత శాఖల అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... ప్రజలు నేరుగా అధికారులను కలుసుకొని తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించడం వల్ల పారదర్శక పరిపాలనకు తోడ్పడుతోందని అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని, పేర్కొన్నారు . కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు



అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు , సిబ్బంది చురుకుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,డి ఆర్ ఓ పద్మజారాణి , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి , వివిధశాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# మత్స్యకారుల ఉపాధి, జీవన ప్రమాణాల పెంపుకోసమే

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 17:**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని పెద్ద చెరువు వద్ద జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉచిత చేప పిల్లల విడుదల" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై సుమారు 1.27 లక్షల చేప పిల్లలను చెరువులోకి విడిచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చెరువులపై ఆధారపడి జీవనం కొనసాగించే గంగపుత్రులు, ముదిరాజ్ ల ఆర్థిక ఉన్నతికై రూపొందించబడినదే చేప పిల్లల పంపిణీ కార్యక్రమమన్నారు. కుల వృత్తులు పునరుజ్జీవనం ద్వారానే జీవన మనుగడ సాధ్యమని నమ్మిన



నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డీఎఫ్ఓ సుకీర్తి, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ కాపర్తి మోహన్ కృష్ణ, డైరెక్టర్లు రాము, సంతోషి, సత్యవతి, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం బౌరంపేట్ అధ్యక్షులు మన్నె బాల్ రాజ్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భాగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నె శేఖర్, ఉపాధ్యక్షులు దుగురి సత్యనారాయణ, సభ్యులు చింత మల్లేష్, బిక్షపతి, గడిల మల్లేష్, గడిల సత్యనారాయణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పఠనా శక్తిని పెంపొందించుకోవాలి : వారాల ఆనంద్






**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 17 తెలంగాణ పత్రిక**

విద్యార్థులు పఠనా శక్తిని పెంపొందించుకోవాలని పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నంది పురస్కారాల మాజీ జ్యూరీ సభ్యులు, సీనియర్ లైబ్రేరియన్ శ్రీ వారాల ఆనంద్ సూచించారు. స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారాల ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులు సమాచార సేకరణ కోసం ఇంటర్నెట్, ఆన్లైన్ వనరులను వినియోగించినా, పుస్తక పఠనం ద్వారా లభించే జ్ఞానం, అభిరుచి, పఠనా శక్తి అమూల్యమని పేర్కొన్నారు. పుస్తకాల ద్వారా రైటింగ్ నైపుణ్యం, సాహిత్య అవగాహన, భాషా పరిమళం పెరుగుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి వారానికి కనీసం రెండు రోజులు గ్రంథాలయంలో రీడింగ్ క్లబ్‌లో పాల్గొనాలని సూచించారు. యువత మానవ విలువలు, మానవతా దృక్పథం అలవరచుకోవాలని, కష్టపడి పనిచేసే మనస్తత్వం ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ విద్యార్థులు గ్రంథాలయ వనరులను పూర్తిగా వినియోగించుకోవాలని, ప్రతిరోజూ వివిధ భాషల పత్రికలు చదివి సామాజిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి డాక్టర్ జె. విమల సమన్వయం చేశారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ నోముల యోగి బాబు, డాక్టర్ పూనమ్ కుమారి, డాక్టర్ బి.వి. రమణి, డాక్టర్ సుజాత, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ షరీఫ్, డాక్టర్ కరుణ, డాక్టర్ శివదీప్తి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి దాదాపు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## కళాకారుడి వేదన నా కళను ప్రభుత్వం గుర్తించాలి



**ఇల్లంతకుంట, నవంబర్ 17 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామానికి చెందిన తునికి తిరుపతి చిన్న ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నా, అతడిలో దాగి ఉన్న కళా నైపుణ్యం మాత్రం అసాధారణం. పాటలు, కవితలు రాయడంతో పాటు ఏకపాత్రాభినయం, కళావేషాలలో ప్రదర్శనలిచ్చి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులు, మెమెంటోలు, డాక్టరేట్ సహా అనేక సర్టిఫికెట్లు పొందాడు.అవార్డులు భారంగా ఉన్నాయి. కానీ జీవనం మాత్రం భారమైపోతుందంటూ తిరుపతి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.దేశం-రాష్ట్రం నా కళను గౌరవించింది. కానీ మన మండలంలో మాత్రం కళాకారుడికి కావాల్సిన గుర్తింపు రావడం లేదు. కుటుంబ జీవనం నెట్టుకురావడం చాలా కష్టంగా మారింది అని తెలిపాడు.ప్రదర్శనల కోసం అనేక ప్రాంతాలకు వెళ్లాలంటే ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడిన సందర్భంలో కొంతమంది దాతలు ముందుకు వచ్చి సహాయం చేసినట్టు చెప్పి వారికి కృతజ్ఞతలు తెలిపాడు.ఇకనైనా దాతలు తోడుంటే నా కళను మరిన్ని చోట్ల ప్రదర్శించగలను అని అభిలాష వ్యక్తం చేశాడు.మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ నా కళను గుర్తించి, కళారంగంలో కానీ ఏ శాఖలో అయినా ఒక చిన్న ఉద్యోగం ఇచ్చి మా కుటుంబానికి అండగా నిలవాలి" అని తిరుపతి వేడుకుంటున్నాడు.

## వెలుగు గుట్ట మల్లికార్జున స్వామి ఆలయంలో నేడే గిరిప్రదక్షిణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 17 తెలంగాణ పత్రిక**

శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం లో తేది.18.11.2025 మంగళ వారం, మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 6.00 గం.ల నుండి వెలుగు గుట్ట చుట్టూ స్వామి వారి ఊరేగింపు ని ఆలయ అర్చకులు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీకాంత్ పెద్ది గారు శ్రీకాంత్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిప్రదక్షిణ ఫలితం పరమేశ్వరుడు స్వయంభూ లింగ రూపంలో వెలసిన ఈ ఎలుగుగుట్ట కాలాంతరంలో వెలుగు గుట్టగా మారింది వెలుగులు కురిపించే ఆలింగ రూపుడైన మల్లిఖార్జుని దివ్యకాంతులతో కూడా ఆ పేరు వచ్చివుండవచ్చు. ఈ అద్భుత శైవక్షేత్రం సమస్త దేవతల నివాస స్థానం కావున హరిహరాదులకు ఎంతో ప్రీతికరమైన ఈ పరమ పవిత్రమైన ఈ కార్తీక మానమున భక్తుల కొంగు బంగారమైన ఈ వెలుగు గుట్ట కు గిరిప్రదక్షిణ చేసినంత మాత్రానే గత జన్మల చెడు కర్మలన్నీ తొలగిపోయి కోరికలు నెరవేరుతాయని మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. "ఐశ్వర్యం ఈశ్వరాదిచేతే " అది ఈ శాస్త్ర వచనం.. అనగా సకల ఐశ్వర్యములు అనుగ్రహించువాడు ఆపరమేశ్వరుడు కావున ఈ గిరిప్రదక్షిణ వలన సకల కర్మలు, గ్రహ, దారిద్ర్య దోషములు తొలగి అష్టైశ్వర్యములు, మోక్షము కలగి ఆధ్యాత్మిక జ్ఞానము సిద్ధించును. మీ అన్ని కొరికలు నెరవేరును భక్తులు ఇట్టి మహత్కార్యంలో అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని అన్నారు ప్రదక్షిణ నియమాలు సాంప్రదాయ దుస్తులతో, పాదరక్షలు లేకుండా "ఓం నమః శివాయ" భగవన్ నామస్మరణతో చేయవలని ఆలయ పూజారి ఫణి శర్మ తెలియజేశారు.

## శ్రీ వర వర రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు కార్తీక మాసం వనభోజనాలు

**-దేవాలయం చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి**



**కోదాడ : నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)**



కార్తీకమాసం సందర్భంగా సోమవారం కోదాడ మండలం గణపవరం గ్రామంలో శ్రీ వర వర రంగనాయక స్వామి దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక మాస వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ గణపవరం గ్రామ శాఖ అధ్యక్షులు ముడియాల వెంకటరెడ్డి రామ తులసమ్మ మరియు శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయం చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి లక్ష్మి దంపతులు మరియు కాంగ్రెస్ గ్రామశాఖ ఉఫాధ్యక్షులు బండి చినకోటయ్య, వీరేష్, సైదమ్మ, కృష్ణమాచార్యులు, శివ దంపతులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

- మాజీ ఎంపీ నామ ప్రగాఢ సంతాపం



(తెలంగాణ పత్రిక నవంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన అనేక మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మక్కా యాత్ర ముగించుకొని మదీనా వెళ్తున్న సమయం లో వారు ప్రయాణిస్తున్నా బస్సు డిజిల్ ట్యాంకర్ ను ఢీకొని భారతీయ యత్రికులు సజీవ దహనమైన ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన, ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే, గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించే విధంగా సౌదీ అధికారులతో మరియు భారత్ రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి బాధిత కుటుంబాలకు సహాయం అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్లాబ్ ఏరియా 1000 స్క్వేర్ ఫీట్స్ మించవద్దు

-గ్రామ కార్యదర్శులకు, లబ్ధిదారులకు డి ఈ వెంకటరమణ సూచన..



వీణవంక ప్రతినిధి, నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ఇందిరమ్మ ఇంటి నమూనా ఇంటిని గ్రామ కార్యదర్శులకు, లబ్ధిదారులకు చూపిస్తూ, సోమవారం ఇందిరమ్మ నిర్మాణంపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఇందిరమ్మ ఇంటి నమూనా అవగాహన కార్యక్రమంలో డీ ఈ వెంకటరమణ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో స్లాబ్ ఏరియాను పెంచుకునే లబ్ధిదారులకు అదనపు ఛార్జీలు ఖర్చు పెరగడం జరుగుతుందని, స్లాబ్ ఏరియా తగ్గించాలని,స్లాబ్ ఏరియాను 800-900 చదరపు అడుగులకు పరిమితం చేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు.ప్రొజెక్షన్స్: మెట్ల వైపు 5-6 అడుగులు, ఇతర వైపులు గరిష్ఠంగా 1-2 అడుగులు మాత్రమే ఉండేటు చెప్పలని,1000 చదరపు అడుగులు మించిన స్లాబ్‌లకు చెల్లింపు ఉండదని,ఇప్పటి నుండి- ఇందిరమ్మ అప్ లో కూడా " స్లాబ్ ఏరియా ( స్క్వేర్ ఫీట్ ) అని మెన్షన్ చేయడం జరిగిందని, లబ్ధిదారులుకు, ఈ విషయాన్ని త్వరగా తెలియజేయానిచో స్లాబ్ బిల్లు రావడం ఇబ్బంది అవుతుందన్నారు. గ్రామ కార్యదర్శులు గ్రామాలలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి, తగు జాగ్రత్తలతో సూచనలతో, ఇంటి నిర్మాణంలో స్లాబ్ ఏరియా 1000 స్క్వేర్ ఫీట్స్ మించవద్దని అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ వెంకటరమణ తో పాటుగా, డి ఈ ప్రవీణ్ కుమార్, మహేష్ వర్మ, గ్రామాల కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

-అయ్యప్ప స్వామి చల్లని చూపుతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

-శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి పూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే




తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 17

అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం ముష్టిమండ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మల్లికార్జునస్వామివారి దేవాలయంలో (శివాలయం )అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసిన పూజా ఇరుముడి మహోత్సవంలో శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం గండుగులపల్లి ప్రైమరీ స్కూల్ లో ఇరుముడి పూజామహోత్సవంలో పాల్గొని, స్వామివారి (బిక్ష) అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు.. అయ్యప్ప స్వాములు.. భక్తులు తదితరులు..పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ ఆవిర్భావ సదస్సును విజయవంతం చెయ్యండి

తల్లాడ (తెలంగాణ పత్రిక)నవంబర్17

ఖమ్మం జిల్లా కేంద్రంగా గుర్రం జగన్ మోహన్ రావు గార్డెన్స్ ప్రాంగణంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఆవిర్భావ సదస్సు ఈ నెల 30న జరిగనుంది.కావున బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజలు మేధ్నాలు, జర్నలిస్టులు, కవులు కళాకారులు, మహిళా సంఘాలు ,వివిధ రాజకీయ పార్టీల బీసీ ,ఎస్సీ, ఎస్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఈ రోజు తల్లాడ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ బీసీ ఎస్సీ,ఎస్టీల, సంఘాల ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ,ఎస్టీల ఆవిర్భావ సదస్సు కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది . తల్లాడ




ఎస్ఐ ఎన్. వెంకటకృష్ణకు సదస్సు ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బీసీలంతా ఏకతాటిపై ఐక్యంగా కదలాలని, రేపు జరగబోయే శీతాకాల సమావేశాల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి బీసీ, సమాజానికి న్యాయం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సదస్సు బీసీ ల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని బీసి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల సంఘాల నాయకులు కోదూరి వీరకృష్ణ,చల్లా నాగులు, తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడి పల్లి నారాయణ ,చల్లా నాగేంద్రబాబు గురవయ్య మేడి బసవయ్య మహారాజ్, శివన్ మహారాజ్ ,రక్షకభటులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ ఏకలవ్య గురుకుల పాఠశాల ఎదుట డిఎస్ఎఫ్ఐ. అధ్వర్యంలో ధర్నా

-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా కారంతో భోజనం పెట్టడం పట్ల ఆగ్రహించిన డి ఎస్ ఎఫ్ ఐ. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బానోత్ దేవేందర్

-సమస్యలు తెలుసుకునేందుకు అనుమతి ఇవ్వకపోవడంతో గేట్ ఎదుట ధర్నా!

-ఏజెన్సీ ప్రాంతాల్లో గురుకులాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్ సి ఓ. పై చర్యలు తీసుకోవాలి.

సంబంధిత వార్డెన్ ప్రిన్సిపాల్ లను తక్షణమే సస్పెండ్ చేయాలి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో గత ఐదు రోజుల నుండి ఏకలవ్య పాఠశాలలో ఉప్పు కారంతో కూడిన భోజనం తిని, కడుపులో మంటతో పిల్లలు అవస్థలు పడుతున్న విద్యార్థుల గోడును తెలుసుకుందామని, ఏకలవ్య గురుకుల పాఠశాలకి వెళ్తే అనుమతించకోవడంతో, గెట్ ఎదుట డి ఎస్ ఎఫ్ ఐ. అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగాడి ఎస్ ఎస్ ఐ. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... పాఠశాలకు కూరగాయల పంపిణీ టెండర్



ముగిసిపోయి 15 రోజులు గడిచినప్పటి నుండి నేటి వరకు కూడా? కూరగాయలు తెప్పించకుండా అందుబాటు లో ఉన్న ఎల్లిపాయ కారంతో భోజనం పెట్టి చేతులు దులుపుకుంటున్నారని, ఈ పాఠశాల అడవి ప్రాంతంలో ఉండటంవల్ల పిల్లలు బయటకు రాలేక, ఎవరికి చెప్పుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీసినప్పటికీ? చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా పాఠశాల యాజమాన్యం మౌనంతో ఉండడంతో, డిఎస్ఎఫ్ఐ నేతలు అగ్రహించారు. చివరికి ఆదివారం రోజున పేరెంట్స్ కమిటీ సభ్యులు వస్తున్నారని తెలుసుకొని గుడ్డుతో కూడిన భోజనం పెట్టడంతో, ఆ భోజనంలోనే పురుగులు రావడంతో కంగుతిన్న పేరెంట్స్? అట్టి భోజనాన్ని ఆరుబయటపడేసి, ఉపాధ్యాయులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. ఇది ఇలా ఉండగా ఏకలవ్య స్కూలు ఇంగ్లీష్ మీడియం అయినప్పటికీ ఉత్తర భారతదేశం నుండి వచ్చిన ఉపాధ్యాయులు పూర్తిగా హిందీలోనే బోధిస్తున్నారని, ఈ భాష ఈ ప్రాంత విద్యార్థులకు అర్థం కాకపోవడం తో విద్యార్థులు చదువులు అప్పటికంటే ఇప్పుడే చాలా వెనుకబడి ఉన్నారని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, డిఎస్ఎఫ్ఐ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు వచ్చిన ఉపాధ్యాయులు మధ్యాహ్నం ఒంటిగంట వరకే ఉండి, ప్రభుత్వం వాళ్లకు కల్పించిన క్వార్టర్స్ లోకి వెళ్లిపోయి మళ్లీ పిల్లల ముఖం చూడటంలేదని ధ్వజమెత్తారు. అసలు పాఠశాలలో విద్యార్థులు ఏం చేస్తున్నారని కూడా కనీసం పట్టించుకోవడం లేదని పేరెంట్స్ కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఏకలవ్య స్కూలుకు చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్పందించి, ఆర్ సి ఓపై, పాఠశాల యాజమాన్యం పై చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకోవాలని, డిఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ. మండల నేతలు శేఖర్, నవీన్, సురేష్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య,ఆరోగ్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఐక్య ఉద్యమం తప్పదు.లిడాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్

(తెలంగాణ పత్రిక నవంబర్ 17

రాష్ట్ర ప్రభుత్వం వైద్య,ఆరోగ్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు తప్పవని తెలంగాణ Doctors Association జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీమహాసభ సిఐటియు జిల్లా కార్యాలయం లో జరిగింది,ఈ మహాసభకు జిల్లాలోని నర్సింగ్ ఆఫీసర్లు,ఏఎన్ఎంలు,ఫార్మసీ ఆఫీసర్లు,ల్యాబ్ టెక్నీషియన్లు,ఆరోగ్య మిత్రాలు,104,108 ఎంప్లాయిస్,ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్,పేషెంట్ కేర్ ఉద్యోగులు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఉద్యోగులు,ఆయుష్ ఉద్యోగులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న సూపర్వైజర్స్ క్యాడర్ల ఉద్యోగులు,ఇతర సిబ్బంది హాజరయ్యారు,ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా జాల ఏడుకొండలు, బి కృష్ణవేణి వ్యవహరించారు,ఈ సందర్భంగా యాద నాయక్ మాట్లాడుతూ... వైద్య ఆరోగ్యశాఖలో




పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు,దశాబ్దాల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరికి వేతనాలు పెంచాలని అన్నారు.రాష్ట్రంలోని ఏఎన్ఎంల పని భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు,రాత పరీక్ష పూర్తయి పెండింగ్ లో ఉన్న 2246 ఏ ఎన్ ఎం పోస్టులు,2300 నర్సింగ్ ఆఫీసర్స్,1284 ఎల్ టి,735 ఫార్మసిస్ట్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఆరోగ్య శ్రీలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.104 ఉద్యోగులందరికీ జీతాలు ఇవ్వాలని,స్వంతజిల్లాలో నియమించాలని కోరారు.ఈనెల నవంబర్ 18 రాష్ట్ర మహాసభ సంగారెడ్డి ఉంటుందని ఉద్యోగులందరు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు కాసాని వీరయ్య, 104 ఉద్యోగుల జిల్లా కార్యదర్శి రెడ్డి బోయిన రామారావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీట్ల రాణి, నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి రాధాబాయి, తదితరులు మాట్లాడారు..

## నేను రాను బిడ్డో సర్కారీ దవాఖానకు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 17(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి నిత్యం రోగులతో కిటకిటలాడుతుంది చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల సిజినాల్ వ్యాధులు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బదులకు గురవుతున్నారు పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి కి రావడం వలన కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అధికారుల నిర్లక్ష్యం అశ్రద్ధతో కనీసం మందులు సూదులు లేక జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సామాన్య పేద ప్రజలకు చికిత్స అందించడంలో పూర్తిగా విఫలం అయిపోతుంది పి రాములు నేత జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఈ పెద్ద ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజు 500 నుండి 1000 మంది వరకు రోగులు వస్తూ ఉంటారు కానీ రోగులకు సేవలు చేయడంలో ప్రభుత్వాసుపత్రి పడకేయడంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి తమ సమయాన్ని ధనమును కోల్పోతున్నారు ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి లో కనీస మందులు లేక మందులుంటే సూదులు లేక చిన్నపిల్లలు వృద్ధులు వికలాంగులు పేద రోగులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు వీటన్నిటిని



చూస్తూ ఆస్పత్రి ప్రధానాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు దీని మూలంగా ప్రజా సంక్షేమం కోరే ప్రజా పాలనపై ప్రజలు రోగులు లో లోపల గుసగుసలాడుతున్నారు ఇంత మంచి ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగుతున్న అధికారుల అశ్రద్ధతో నిర్లక్ష్యంతో ఆస్పత్రి రోజు రోజు కు రోగులకు సేవలు అందించడంలో విఫలమైపోతుంది సామాన్య రోగులు డాక్టర్లు రాసిన చీటీలతో మందులు ఇంజక్షన్లు పొందుటకు వెళితే ఈ మందులు సప్లై లేవు పైనుండే రావడం లేదని నేరుగా ప్రజలతో చెబుతున్నారు అదేవిధంగా వృద్ధులు వెళ్లి సూది తీయించుకోవాలి అంటే కనీసం సూదులు లేక ప్రైవేట్ మెడికల్ షాపుల వెనకాల తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారు జహీరాబాద్ ఆస్పత్రికి రాష్ట్రంలోనే మంచి పేరు ఉన్నది కాబట్టి జిల్లా మంత్రి ఆస్పత్రి




పై ప్రత్యేక దృష్టి పెట్టి ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందేలా స్థానిక ప్రజలు సంతోషించేలా తగు చర్యలు తీసుకుంటారని ఆశా భావం వ్యక్తం చేస్తున్నాము కాలానుగుణంగా వచ్చే వ్యాధులకు అంటే చర్మ వ్యాధులకు జలుబుకి దగ్గు జ్వరానికి సరైన మందులు లేవు కనీస మందులను అతి త్వరలో తెప్పించి స్థానిక పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జహీరాబాద్ ప్రజల పక్షాన జాగో తెలంగాణ ప్రశ్నిస్తుంది పత్రికా ముఖంగా ప్రభుత్వానికి తెలియజేస్తుంది కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజ్జ భాస్కర్ ఉస్మానియా యూనివర్సిటీ సభ్యులు మాదినం శివప్రసాద్ అరవింద్ ప్యార్ల దశరథ్ బాలు మొదలగు వారు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

- పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలి
- మెనూకు అదనపు బడ్జెట్ పెంచాలి
- బిల్లులు రాక అప్పుల పాలు అవుతున్న కార్మికులు

లక్షెట్టిపేట, నవంబర్17,తెలంగాణ పత్రిక:






మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం రోజున మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం ఎంఈఓ గారికి వినతిపత్రం ఇచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాన్నారు. పది నెలలుగా పెండింగ్లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు, జీతాలు, మెనూ బిల్లులు ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో కార్మికులు అప్పుల చేసి బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వ విధానం సరైనది కాదన్నారు.దాసరి రాజేశ్వరి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేం అధికారంలోకి వస్తే పది వేలు వేతనం చెల్లిస్తామని చెప్పి మాతో ఓట్లు వేయించుకొని , అధికారంలోకి వచ్చిన తర్వాత మా సమస్యలు పట్టించుకోవడం లేదు. బిల్లులు సకాలంలో చెల్లించక పోవడం వలన మాకు కిరాణా దుకాణంలో సరుకులు కూడా ఉద్దెర ఇవ్వడం లేదు. ఇప్పుడు కొత్తగా 60 ఏండ్లు నిండిన కార్మికులను తొలగిస్తామంటూ అంటున్నారు అది సరైనది కాదన్నారు. గత ప్రభుత్వంలో ఐదు నెలల టిఫిన్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ధరలకు అనవణంగా మెనూ చార్జీలు పెంచాలి. కోడిగుడ్లను, గ్యాస్ ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేయాలి. ప్రతి కార్మికురాలికి ప్రమాద బీమా, ఉద్యోగ భద్రత, పెన్షన్ మరియు ప్రభుత్వ సంక్షేమా పతకాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పోసమ్మ అమృత శంకరమ్మ లక్ష్మి లచ్చవ్వ మల్లేశ్వరి జానకి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

- మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య

వీణవంక ప్రతినిధి, నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో "బీసీల హక్కులు బీసీలకు దక్కాలి", "బిసి రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే" అనే నినాదాలతో బీసీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాల్పోస్టర్ ఆవిష్కరణ వీణవంక మండల కేంద్రంలో జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి స్థానిక సంస్థల చట్టసభల్లో తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు కోర్టులు అడ్డు రానీ విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలి. రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర సంస్థల్లోనూ ఆ మేరకు రిజర్వేషన్లు పెరగాలి ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు కావాలి బీసీలలో ఎంబీసీడీఇ వర్గీకరణ విద్య ఉద్యోగ రంగాల్లోనే కాదు రాజకీయ రంగాల్లో కూడా ఉండాలి అన్ని స్థానాల్లో అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యం ఉండాలి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికీ అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించాలి. ఈ డిమాండ్లతో 19వ తారీకు బుధవారం రోజున దినేష్ కన్వెన్షన్ హాల్లో ప్రత్యేకమైన సదస్సు నిర్వహిస్తున్నారని దానిని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటి సామ్రాజ్యం, గెల్లు కొమురయ్య భానుచందర్, హరీష్ వర్మ, మహేందర్ కుమార్, రాజయ్య, ఐలయ్య, ముజ్జు, కిరణ్,నరేష్ రాధాకృష్ణ, రాయమల్లు, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమం

భీమారం తెలంగాణ పత్రిక నవంబర్ 17



జగిత్యాల జిల్లా భీమారం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నిరోధక చట్టం పై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయి లకు పెండ్లి చేయడం చట్ట రీత్యా నేరం అని దీనికి 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలియజేశారు. 18 సంవత్సర లోపు అమ్మాయిలకు పెండ్లి జరిగినట్టు అయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఫోన్ చేయాలి అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల్య శిశు సంక్షేమ చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ శ్రవణ్ , ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్య లక్ష్మి, కార్యదర్శి లక్ష్మి,సహాయ వెల్ఫర్ కౌన్సిలర్ లత,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ సరోజన సామాజిక సేవకులు చెక్కపెల్లి రఘు, అంగన్వాడీ నిర్వాహకులు మంజులరాణి,శ్యామల, ఆశ వర్కర్ సంధ్య, కారోబర్ వనిత మహిళ సంఘాల మహిళలు రజిత,లత,లావణ్య, సరిత,మానస, కళ,లక్ష్మి,అశోక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 17




ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్,ఆర్డీఓల తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదుల పై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి త్వరగా పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల,మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్య వేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్ డి వేణు

- అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన కొట్టే నిర్మల గ్రామ శివారు సర్వే నెంబర్ 568-ఏ , బి లో ఉన్న మూడు ఎకరాల 4 గుంటల భూమి 1993లో కొనుగోలు చేసి,2017-18 సంవత్సరానికి సాధా బైనామా కింద పట్టా చేసుకున్నామని, తమకు రైతు బంధు, పీఎం కిసాన్ సమాన్ నిధి అమలు అవుతుందని, అసలు పట్టాదారు తమ భూమిపై కేసు వేశారని మోఖా పరిశీలించి సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్‌కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన శెట్టి నరసయ్య అప్పన్నపేట రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 209 లో ఉన్న భూమి తన మనుమరాళ్ళు శెట్టి ప్రవళిక, శెట్టి సుస్మిత కు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశానని, తమ వృద్ధాప్యంలో ఎటువంటి సహాయం చేయడం లేదని, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకొని తన పట్టా భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లికు రాస్తూ అవసరమైన చర్యలు తీసు కోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం చందపల్లికు చెందిన అనూష ఇంటర్మీడియట్ పూర్తి చేశానని చందపల్లిలోని అంగన్వాడీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నందున అది తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన సంధ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేశామని, బిల్లులు పడటం లేదని, ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లును త్వరితగతిన విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 17 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం నాడు ఉదయం చోటుచేసుకుంది. శంషాబాద్‌లోని కొత్వాల్ గూడ ఏకో పార్కు ఆనంద కన్వెన్షన్ దగ్గరలో ఒక వ్యక్తి చనిపోయి పడి ఉన్నట్లు స్థానికులు 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా శంషాబాద్ ఆర్.జి.ఐ పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు మృతి చెందిన వ్యక్తి వయసు 30 నుండి 35 సంవత్సరాలు ఉండవచ్చని తెలిపారు మృతి చెందిన వ్యక్తి ఎడమ చేతికి సెలైన్ ఎక్కించె బ్యాండేజ్ ఉన్నదని ఆ వ్యక్తి అనారోగ్య సమస్యతోనా లేదా ఇతర కారణాల వలన చనిపోయి ఉండవచ్చునని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన సభ



జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 17(తెలంగాణ పత్రిక)

బిజెపి మరియు ఈ సీ కి వ్యతిరేకంగా నేడు గాంధీ భవన్ లో నిర్వహించిన మహా నిరసన సభలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్బర్ మరియు జహీరాబాద్ డివిజన్ లో గల వివిధ మండలాల యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఝరాసంగం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి చింతలగట్టు శివరాజ్,యుత్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అంబేద్కర్ రాష్ట్ర కోఆర్డినేటర్ శివ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఫకృద్దీన్ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ నవీన్ యుత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

## నవంబర్ 25లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలి.

- జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

నవంబర్ 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి చేప పిల్లల పంపిణీ కొరకు ఆసక్తి గల చేప పిల్లల సరఫరాదారులు పెద్దపల్లి జిల్లా టెండర్లలో పాల్గొనుటకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరము అనగా 2025-26 సంవత్సరానికి చేపపిల్లల సరఫరా నిమిత్తము ఈ-ప్రొక్యూర్మేంట్ ప్లాట్ ఫాం, తెలంగాణ ద్వారా బిడ్లు ఆహ్వానించడం జరిగిందన్నారు. నవంబర్ 18 నుండి బీడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చుని, నవంబర్ 19న ఫ్రీ బీడకు సంబందించిన మీటింగ్ అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు పెద్దపల్లి చాంబర్ లో జరుగుతుందని, నవంబర్ 21 ఉదయం 10:30 గంటల నుంచి నవంబర్ 25 మధ్యాహ్నం మూడు గంటల వరకు బిడ్ దాఖలు చేయవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా పోటీలలో సత్తాచాటిన భిక్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు.

భిక్నూర్, నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలో గల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు,జిల్లా కేంద్రంలో జరిగినటువంటి ఏఎస్ఏంఐ టిఏ ఇండియా వారు, నిర్వహించిన అథ్లెటిక్స్ లీగ్‌లో భిక్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన విద్యార్థులు అండర్ 16 విభాగంలో నిరీక్షణ గోల్డ్ మెడల్ సాధించగా, జోష్ణ బ్రోంజ్ మెడల్ సాధించారు, అండర్ 14 విభాగంలో నందిని గోల్డ్ మెడల్ ,మనుశ్రీ బ్రోంజ్ మెడల్ సాధించారు, విజేతలు రాణించడం పట్ల కోచ్ భరత్ రాజ్ హర్షం వ్యక్తం చేసారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులకు దూరం : సీహెచ్ఓ దేవి పల్లవి



జన్నారం మండల ప్రతినిధి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సీహెచ్ఓ దేవి పల్లవి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డా.ఉమా శ్రీ ఆదేశాల మేరకు సోమవారం మంచిర్యాల జిల్లా జన్నారంలోని పలు కాలనీలలో ప్రజలకు ఎన్సీడీ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. అనంతరం పలువురికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పి.అరుణ, కే.కవిత, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీకి మిషన్ భగీరథ వాటర్ కనెక్షన్ ఇవ్వాలని సి పి ఏం ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి



కామారెడ్డి, నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, బృందావన్ కాలనీ, కౌండిన్య కాలనీ, జిఆర్ కాలనీలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీ,బృందావన్ కాలనీ, కౌండిన్య కాలనీ, జి ఆర్ కాలనీలకు మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం లేకపోవడం వల్ల బోరు నుండి వచ్చే ఫ్లోరైడ్ వాటర్ తాగడం వల్ల అక్కడి ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. అదేవిధంగా బోరు నుండి వచ్చే నీరు అపరిశుభ్రంగా ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉండడం వల్ల పక్షవాతం జుట్టు రాలిపోవడం ఇన్ఫెక్షన్లు వచ్చి అక్కడి ప్రజలు రోగాల పాలవుతున్నారని కావున వెంటనే మిషన్ భగీరథ ద్వారా కనెక్షన్ అందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ , కే సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పశువుల పట్టివేత

వాంకిడి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం గోయగాం గ్రామ శివారులో అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న 14పశువులను పోలీసులు రాత్రి సమయంలో పట్టుకున్నారు . పట్టుబడిన పశువులను కాగజ్నగర్ గోశాలకు తరలించినట్లు ఎస్సై దుర్గం మహేందర్ తెలిపారు. గోవులను అక్రమంగా తరలించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. పోలీసులు మరింత విచారణ కొనసాగిస్తున్నారు.

## అనాధ శవానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 17 తెలంగాణ పత్రిక




ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్డుకి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించిన వ్యక్తికి బంధువులు ఎవరూ రాకపోవడంతో, MDR ఫౌండేషన్ ముందుకు వచ్చి గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు స్వయంగా ఆస్పత్రి నుండి శవాన్ని తీసుకెళ్లి, కుటుంబ సభ్యుడిలా వ్యవహరిస్తూ అన్ని మానవత్వపరమైన కర్మకాండలు నిర్వహించారు. అంత్యక్రియల కు అవసరమైన ఆర్థిక సహకారం మాదిరి ప్రిథ్వీరాజ్ అందించారు. సమాజంలో ఇతరులకు చేయూతనిచ్చే ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రేరణనిస్తాయని, MDR ఫౌండేషన్ మానవత్వం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

## 8వ డివిజన్‌లో మహిళల స్వయం ఉపాధికి కాంగ్రెస్ నాయకుడు బోడా శ్రవణ్ కుమార్ ముందడుగు

(తెలంగాణ పత్రిక నవంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం మున్సిపాలిటీలోని 8వ డివిజన్ వైఎస్ఆర్ నగర్‌లో కాంగ్రెస్ నాయకులు బోడా శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ కార్యక్రమం సోమవారంతో విజయవంతంగా పూర్తయింది. గత రెండు నెలలుగా మాతృశ్రీ మహిళా మండలి స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో మొత్తం 30 మంది మహిళలకు ఈ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ పూర్తి



చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్లను, చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన బోడా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ "ఎనిమిదవ డివిజన్‌లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము. త్వరలో బాలపేట, గోపాలపురం ప్రాంతాల్లో రెండో విడత ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి మరిన్ని మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ అందిస్తాం" అని తెలిపారు.ఇప్పటికే ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని శ్రవణ్ కుమార్ హామీ ఇచ్చారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ముందుకు రావాలని ఆయన సూచించారు.

## నిరుపేద ముదిరాజ్ కుటుంబానికి సహకారం అందించిన పీఆర్ ముదిరాజ్ సేవా సమితి

నర్సంపేట/ దుగ్గొండి నవంబర్ 17 తెలంగాణ పత్రిక

ఇటీవల కాలంలో దుగ్గొండి మండలం పొనకల్ గ్రామ వాస్తవ్యులు రెడ్డబోయిన (డ్యాగల) కుమార స్వామి ముదిరాజ్ గత కొద్ది సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ సూచన మేరకు పీఆర్ ముదిరాజ్ సేవా సమితి మండల అధ్యక్షులు జటబోయిన రాజేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పోనకల్ గ్రామ ముదిరాజ్ కుల పెద్దమనిషి లక్క రమేష్ ముదిరాజ్ గ్రామ కుల బంధువుల సమక్షంలో కీర్తి శేషులు రెడ్డబోయిన డ్యాగల కుమారస్వామి కుటుంబ సభ్యులకు క్వింటాల్ రైస్ అందచేయనైనది. అనంతరం ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ కుల బంధువులు అన్ని రంగంలో అభివృద్ధి అవుతూ ఆర్థికంగా స్థిరపడుతూ నిరుపేద కుటుంబాలకు సాయం చేసే



స్థాయికి ఎదగాలన్నారు,నాయకుల చేతిలో బందీలు గా ఉంటూ వారి మెప్పు పొందుటకు ఆరాట పడవద్దు రిజర్వేషన్ పేరుతో కల్లబొల్లి మాటలతో కాలయాపన జరుగుతుంది, ముదిరాజులు అందరం ఒకే తాటి పైకి వచ్చినప్పుడే మన చిరకాల కోరిక రిజర్వేషన్ అంశాన్ని సాధించుకోవచ్చు లేని యెడల ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంటుందని తారలు మారిన మన బ్రతుకులు మారవు అన్నారు, అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని మీ కుటుంబానికి ముదిరాజ్ మహాసభ ఏ పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ముదిరాజ్ ఐక్య వేదిక పక్షాన మా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ పొనకల్ గ్రామ మాజీ ఎంపీటీసీ.బండి జగన్ పీఆర్ ముదిరాజ్ సేవా సమితి మండల అధ్యక్షులు జటబోయిన రాజేందర్ ముదిరాజ్ జిల్లా నాయకులు ఎలబోయిన రాజు ముదిరాజ్ పొనకల్ గ్రామ కుల పెద్దలు లక్క రమేష్ ముదిరాజ్ ముదిరాజ్ లా ఐక్య వేదిక నాయకులు ఓరుగంటి అశోక్ ముదిరాజ్ గ్రామ పెద్దలు బొమ్మగాని రవి ముదిరాజ్ సమితి సేవకులు దండు చిరంజీవి ముదిరాజ్ కుల బంధువులు అల్లే మహేందర్ ముదిరాజ్ ఎడ రమేష్ ముదిరాజ్ ముదిరాజ్ చిరురి రాజేశ్వర్ రెడ్డబోయిన పవన్ ముదిరాజ్ పి రాజు ముదిరాజ్ కీర్తి శేషులు కుమార స్వామి కుటుంబ సభ్యులు కుల బంధువులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ప్రైవేట్ ఆసుపత్రుల దందా

**– అవసరం లేకున్నా స్కానింగ్లు, టెస్టులు పేరుతో ప్రవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రజల పై భారం వేస్తున్నాయి**

కామారెడ్డి, నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి పట్టణంలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు అనవసరమైన ల్యాబ్ టెస్టులు, స్కాన్లు, స్క్రీనింగ్‌ల పేరుతో రోగులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న సమస్య కోసం వచ్చిన రోగులకు కూడా భారమైన ప్యాకేజీలు సూచించడం, అవసరం లేని స్కాన్లు రాయించడం, అత్యవసర విశ్లేషణ అవసరం లేని సందర్భాల్లో కూడా ఖరీదైన పరీక్షలు చేయించడం పెద్ద ఎత్తున జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా, కమిషన్ ఆధారంగా పనిచేస్తున్నట్లు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.ముఖ్యంగా జ్వరం, జలుబు, గ్యాస్ట్రిక్ సమస్యలు, చిన్న గాయాలు వంటి సాధారణ కేసుల్లో కూడా సీటీ స్కాన్, ఎమ్ఆర్ఐ, ఎక్స్‌రేలు, పూర్తి రక్తపరీక్షల ప్యానెల్‌లు వంటి ఖరీదైన టెస్టులు చేస్తుండటం ప్రజలను తీవ్రంగా ఇబ్బందుల




కు గురిచేస్తోంది. ఆసుపత్రులకు వెళ్లే రోగుల బంధువులు మాట్లాడుతూ డాక్టర్లు చెప్పే ప్రతి పరీక్ష చేయక తప్పదు. చేయకపోతే మా రోగి పరిస్థితి ప్రమాదకరం అవుతుందని మాకు లేని భయం పెరుగుతుంది. చివరికి పరీక్షలకే వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు.

**నియంత్రణ లేకపోవడం దోపిడీకి ప్రధాన కారణం**

ప్రైవేట్ ఆసుపత్రులపై కఠినమైన పర్యవేక్షణలేమీ లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ సడలిపోవడం, ప్రజల అవగాహన లోపం ఈ మూడు అంశాలు కలిసి ఈ దందాకు మార్గం సుగమం చేస్తున్నాయి. ఏ పరీక్ష నిజంగా అవసరమో ఏది అవసరం కాదో రోగులు అర్థం చేసుకోలేకపోవడం వల్ల ఆసుపత్రులు తమకు నచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రజలు ప్రభుత్వం జోక్యం కోరుతున్నారు**

ఈ పరిస్థితిని నిఘాలోకి తీసుకుని, అనవసరమైన స్కాన్లు ల్యాబ్ టెస్టులు రాయించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన నిర్ధారణ సేవలను మరింత బలోపేతం చేస్తే ప్రైవేట్ దందాకు అడ్డుకట్ట పడుతుందని వారు భావిస్తున్నారు. ఆరోగ్య శాఖ అధికారులు తక్షణం స్పందించి ఆసుపత్రుల తనిఖీలు చేపట్టి పద్ధతి తప్పినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కామారెడ్డి పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రుల పైసా దందా రోజురోజుకూ విస్తరిస్తోంది. ప్రజలు ఆరోగ్య సేవలను నమ్మకంగా పొందేందుకు ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరం ఉంది. రోగుల ఆరోగ్యాన్ని వ్యాపార సాధనంగా మార్చే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే ఈ దుస్థితికి తెరపడనుంది.

## మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ జడ్పీ ప్లో లీడర్ పెద్ది స్వప్న

నర్సంపేట /చెన్నారావుపేట నవంబర్ 17 తెలంగాణ పత్రిక

మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ తండ్రి మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అనారోగ్యంతో ఆదివారం నాడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి ఫ్లో లీడర్ పెద్ది స్వప్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు,కొమురయ్య నివాసానికి చేరుకొని జక్క కొమురయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కొమురయ్య చేసిన సేవలను స్మరించు కున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ .



మాజీ జెడ్పిటిసి బానోత్ పత్తి నాయక్. జున్నుతుల రాంరెడ్డి. నెక్కొండ మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్.దుగ్గండి మాజీ ఎంపీపీ భద్రయ్య. మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్ .కొండవీటి ప్రదీప్ కుమార్. మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్. మండల కార్యదర్శి సాదు నర్సింగరావు.మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య.



మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్. గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్. మాజీ ఉప సర్పంచ్ కందికొండ విజయ్. టిఆర్ఎస్వి సదిరం వినయ్ కుమార్. మాజీ ప్రజా ప్రతినిధులు. మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు. మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు. క్లస్టర్ బాధ్యులు. కార్యకర్తలు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ,తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అశ్వరావుపేట నియోజకవర్గంలో మరో 2 కొత్త 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్లలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషితో విద్యుత్ సమస్యలకు మోక్షం

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 17

మల్లారం మరియు జగ్గారం గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ కు 5కోట్ల 27 లక్షల 82 వేల రూపాయలు, నిధుల మంజూరు గండుగులపల్లి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సమస్య పరిష్కారం కోసం దమ్మపేట మండలంలోని మల్లారం,జగ్గారం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 5కోట్ల 27లక్షల82 వేలు రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలియజేశారు. 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే, ఆయా ప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా రైతులకు విద్యుత్ పరంగా ఉన్న సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలియజేశారు. నాణ్యమైన, నిరంత రాయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. సమస్యను ప్రభుత్వానికి విన్నవించడంతో సబ్ స్టేషన్ మంజూరు



చేయడం పట్ల ముఖ్యమంత్రి సంబంధిత శాఖ మంత్రి బట్టి విక్రమార్క కి ఆయన కృతజ్ఞతలు చెప్పారు, ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల అధ్యక్షులు సత్యప్రసాద్, మాజీ సర్పంచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలి

**– కొత్తగూడెం శాసనసభ్యులు, కూనంనేని, సాంబశివరావు**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక )

జూనియర్ స్టేట్ లెవెల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ ను ఢిల్లీ పబ్లిక్ స్కూల్, కొల్లూరు, హైదరాబాద్ నందు నిర్వహించడం జరిగింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరఫున పాల్గొని ప్రతిభ కనబరచిన పతక విజేతలు: ఇండియన్ రౌండ్ – బాలురు కె. రామ్ చరణ్ స్వర్ణ పతకం, ఇండియన్ రౌండ్ – బాలికలు ఈ. అవంతిక కాంస్య పతకం,




రికర్వ్ రౌండ్ – బాలికలు కె. లోహిత శ్రీ వెండి పతకం కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాదుల సారంగ పాణి, జనరల్ సెక్రటరీ పుట్ట శంకరయ్య, డి.వై.యస్.ఓ లు టీ. సునీల్ రెడ్డి, పరందామారెడ్డి ఈ విజయంపై హర్షం వ్యక్తపరిచారు.క్రీడాకారులను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు జరగబోయే,జాతీయస్థాయి పోటీలో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులను అభినందించారు.

# వైభవంగా శ్రీ సాయి అయ్యప్ప దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**– అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు పోల విఠల్ రావు గుప్త ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 17.

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ సాయి అయ్యప్ప దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మొదటి రోజు సోమవారం నాడు శ్రీ సాయి అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు పోలా విట్టల్ రావు గుప్త ఆధ్వర్యంలో గణపతి పూజ పుణ్యవచనం గోపూజ యాగశాల ప్రవేశము దేవత స్థాపనము, లక్ష్మీ గణపతి రుద్రసహిత చండీ హెూమము వేద పండితులతో, రాజు మహారాజు ప్రత్యేక పూజలు జరిపారు. రాజు మహారాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాముల సహకారంతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహిస్తున్నారన్నారు. స్వామివారి కృప గ్రామస్తుల మీద భక్తుల మీద ఎలావేళలా ఉండాలని దీవించారు. లోకకళ్యాణం కొరకు ఆలయ ప్రథమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు ఆలయ అభివృద్ధికి అయ్యప్ప స్వాములతో పాటు గ్రామస్తులు పాల్గొని సహాయ సహకారాలు అందిస్తున్నారని



పేర్కొన్నారు.ఆలయంలోని నిర్వహించే కార్యక్రమాలు భక్తుల తాకిడితో ఆలయం మార్మోగిందన్నారు. అనంతరం ఆలయంలో భక్తుల కొరకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకం

**– రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం.**
**– కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం**
**– పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుందని కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం, అప్పన్న పేట సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం రోజున సహకార వారోత్స వాల ను పురస్కరించుకొని ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు. తదుపరి పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి, రంగా పూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడు తూ. కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు అనేది కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యం అన్నారు. రైతన్నలు ఎవ్వరు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వం




అంటేనే రైతు ప్రభుత్వం అని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని అన్నారు. రైతు సరైన, అవసరమైన పత్రాలను కొనుగోలు కేంద్రాల వారికి సకాలంలో అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బి.ఆర్.ఎస్ హయంలో కటింగ్ ల పేరిట రైతన్నల నడ్డి విరిచారని విమర్శించారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోని వచ్చాక తాను ఎమ్మెల్యే ఎన్నికైనప్పటి నుండి ఎలాంటి తప్పిదాలకు కోతలకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసు కుంటున్నామని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ హయం లో రైతులందరూ సంతోషంగా ఉన్నారని తరచూ వడ్ల సాగు వల్ల రసాయనిక ఎరువుల వాడకం పెరిగి భూసారం దెబ్బతింటున్నదని చెప్పారు. పంటల మార్పిడి వల్ల భూములు సౌడు భూములుగా మారే అవకాశం లేదని చెప్పారు. ఇందులో భాగంగా



ఆయిల్ ఫామ్ వేసుకుంటే మూడు సంవత్సరాల శ్రమ అనంతరం సుదీర్ఘ కాలం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, విపరీతమైన లాభాలు వస్తాయని చెప్పారు. ఫామ్ ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా మన దేశంలోనే ఉత్పత్తి అయ్యేవిధంగా రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నుండి కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుంటుందని చెప్పారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వాడాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు.ఈ కార్య క్రమంలో రైతులు జిల్లా వ్యవసాయ అధికారులు, పరిశోధకులు సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా సీసీఐ కేంద్రాలలో గిట్టుబాటు ధరతో పత్తిని కొనుగోలు చేయాలి

**– రైతులకు 500 బోనస్ వారి ఖాతాల్లో జమా చెయ్యాలి**
**– వరి కొనుగోలు కేంద్రాలను ముందస్తుగానే ఏర్పాటు చెయ్యాలి**
**– సుజాతనగర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,లావుడ్యా సత్యనారాయణ,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారూ**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల కేంద్రంలో పత్తి సాగు చేసే రైతులు అధిక మొత్తంలో ఉన్నందున కౌలు చేసే రైతులు గాని సొంతంగా చేసుకునే రైతులు గాని పండించిన పత్తిని, వరిని మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలలో తీసు కోవాలని, తుఫాన్ వల్ల పడిన వర్షాల కారణంగా పత్తి రైతులు చాలా ఇబ్బందులు ఏదూరుకున్నారు. పర్యావరణం వల్ల జరిగిన నష్టాన్ని పరిధిలో తీసు కోకుండా రైతుల పండించిన పత్తిని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, అదే విధంగా రైతులు విద్యా అవగాహన గాని సంబంధిత ఆన్లైన్ యాప్ అవగాహన కూడా పరిగణంలోకి తీసుకోకుండా పత్తిని సీసీఐ కొనుగోలు చెయ్యాలని ,అదేవిధంగా ముందస్తుగా వరి ధాన్యన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దత్తు ధర తో కొనుగోలు చెయ్యాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతు న్నాము. అరకొర రైతులకు కాకుండా పూర్తి స్థాయి లో రైతులకు 500 రూపాయలు బోనస్ వారి ఖాతాల ల్లో జమా చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసు కోవాలని డిమాండ్ చేస్తూ కొనుగోలు చెయ్య కుండా రైతులను ఇబ్బంది పెట్టాలని ఆలోచన



తో అధికారులు గానీ సీసీఐ, వరి కేంద్రాలు గాని చేస్తే ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తరుపున ఇబ్బందులకు గురవుతున్న రైతులతో సంబంధిత కేంద్రాల వద్ద అగ్రికల్చర్ కార్యాలయాల వద్ద నిరసన, ధర్నా కార్యక్రమలు చేస్తామని హెచ్చరిస్తున్నాము.

# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్

**– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి. నాగేశ్వరరావు**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 17 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో హాస్పిటల్ కార్మికుల సమస్యలపై ఏరియా హాస్పిటల్ సూపరింటెండ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, “గత 10 ఏళ్లుగా శ్రమిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 12,000 రూపాయలతోనే జీతాలు ఇస్తున్నారు. ఈ ఆదాయంతో కుటుంబాలను పోషించడం అత్యంత కష్టసాధ్యం” అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల జీతాల్లో పిఎఫ్ కట్ అవుతున్నా, అది ప్రభుత్వం గానీ కాంట్రాక్టర్ గానీ డిపాజిట్ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఏ జాతీయ పండుగ సెలవులు అమలు చేయకపోవడంతో హాస్పిటల్ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికుల కోసం రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్, ప్రభాకర్, అరుణ, శివశంకర్, గోపాల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ-ప్రైవేట్ పత్తి కొనుగోళ్లకు తాత్కాలిక బ్రేక్







వాంకిడి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

సీసీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోళ్లలో ఎల్–1, ఎల్–2 విధానంతో కొన్ని జిన్నింగ్ మిల్లులు మాత్రమే నడపడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మిల్లులు సమస్యలను ఎదుర్కొంటున్నాయని మిల్లుల యజ మానులు తెలిపారు. మిల్లులన్నింటినీ ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వం, సీసీఐ అధికారులను పలుమార్లు కోరినా ఫలితం లేకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నవంబర్ 17 సోమవారం నుండి సీసీఐ మరియు ప్రైవేట్ దళారులు పత్తి కొనుగోళ్లు నిరవధికంగా నిలిపివేయాలని తెలంగాణ పత్తి అసోసియేషన్ నిర్ణయించినట్లు వాంకిడి మండల జిన్నింగ్ మిల్లుల యజమానులు వెల్లడించారు. రైతులు పరిస్థితిని అర్థం చేసుకుని జిన్నింగ్ మిల్లులకు సహకరించాలని వారు కోరారు.

## రైతు పండించిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**– సొసైటీ చైర్మన్,మండే,వీర హనుమంతరావు**
**– లక్ష్మీదేవి పల్లి మండల రిపోర్టర్**





నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం సహకారం సంఘం పరిధిలోని లక్ష్మీదేవి పల్లి మండలంలో గల చాతకొండ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గౌరవనీయులు కొత్త గూడెం శాసనసభ్యులు శ్రీ కునంనేని సాంబశివరావు, ప్రారంభించడం జరిగినది, ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు పండించిన ప్రతిదాన్ని కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉందని ప్రస్తుత సీజన్లో వరి ధాన్యమునకు సన్న రకాలకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ 2389/- అలాగే దొడ్డు రకమునకు 2369/- రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించిందని అలాగే సన్న రకాలకు ప్రత్యేకంగా క్వింటాకు రూ 500 రూపాయలు బోనస్ కూడా ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు, రైతులందరూ తమ ధాన్యాన్ని పూర్తిగా అరబెట్టుకొని ప్రభుత్వ నియమాలను పాటిస్తూ, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని తెలియజేశారు, ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు గౌరవనీయులైన శ్రీ కునంనేని సాంబశివ, మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న మంచి అవకాశం అని రైతులు ఎవరు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలియజేశారు ప్రభుత్వం కింటాకు 500బోనస్ ఇవ్వటం మంచి పరిణామామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి మండలం ఎమ్మార్వో శిరీష మరియు ఎంపీడీవో అంకుబాబు, లక్ష్మీదేవి పల్లి మండలం వ్యవసాయ అధికారి రాకేష్, డిటి ఉమామహేశ్వరరావు, మానిటరింగ్ అధికారి,శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధ రావు, సొసైటీ డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాసరావు, రైతులు రావు రమేష్, వల్లభనేని శివప్రసాద్, బొప్పనరావు బాబు, రామగిరి కేశవులు, ఉప్పనూరు బాబు, పంచాయతీ సెక్రెటరీ ఎంఈఓ కృష్ణయ్య, వైద్య సిబ్బంది, రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకానికి ఇతర డిపార్ట్మెంట్ ఇద్దరి గెజిటెడ్ అథారిటీని రద్దు చేయాలి

**– బిజెపి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్కు వినతిపత్రం అందజేత**



మాడుగులపల్లి/నల్గొండ/నవంబర్ 17:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ కి కళ్యాణ లక్ష్మి పథకం మొదటి వివాహ ధ్రువీకరణ పత్రం ఇతర డిపార్ట్మెంట్ గెజిటెడ్ అథారిటీనీ రద్దు చేయాలని అదే విధంగా లేట్ రిజిస్ట్రేషన్ డెత్ సర్టిఫికేట్ జారీ చేయాలన్న ఇద్దరు ఇతర డిపార్ట్మెంట్ వారు మరణించినట్టుగా ఇచ్చే ఇద్దరు గెజిటెడ్స్ అథారిటీస్ నిబంధన రద్దు చేయాలని అదే రెవెన్యూ డిపార్ట్మెంట్ కు ఈ నిబంధన వర్తింపజేయాలని సంబంధంలేని డిపార్ట్మెంట్లకు ఇట్టి బాధ్యతను అప్పజెప్పితే ఈ ధ్రువీకరణల సాకుతో విచారణ చేయకుండా ఫేక్ సర్టిఫికెట్లను జారీ చేసే అవకాశం ఉన్నది. విచారణ అనేది లోప భూష్టంగా ఉంటుంది కావున ఇట్టి సర్టిఫికెట్ల విషయంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి అథారిటీ ఉంటుంది. కాబట్టి గ్రామ పాలన అధికారి నుండి మొదలుకొని తహశీల్దార్ వరకు విచారణ నిమిత్తం ఫైల్స్ వెరిఫికేషన్ అథారిటీ ఉంటుంది. ఇట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకొని ఇతర డిపార్ట్మెంట్ వారి ధ్రువీకరణ నిబంధనను రద్దు చేయాలని వినతిపత్రం ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండల అధ్యక్షులు ఇటుకల జాన్ రెడ్డి, తిప్పర్తి మండల అధ్యక్షులు వంగూరి రవి, మాడుగులపల్లి సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో నవంబర్ 19న జరిగే బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి..

**– బీజేపీ మండల అధ్యక్షులు నరేష్ గౌడ్ కార్యకర్తలకు పిలుపు..**



వీణవంక ప్రతినిధి, నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ అధ్యక్షతన "బిజెపి ముఖ్య నాయకులు సమావేశం" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్ నరసింహ రాజు హాజరై మాట్లాడుతూ.. నవంబర్ 19న హుజురాబాద్ లో పోలింగ్ బూత్ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారని ఇట్టి కార్యక్రమానికి వీణవంక మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు రాజు మాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, అమృత ప్రభాకర్, అప్పని కొమురయ్య, మారం తిరుపతి రెడ్డి,దసారపు శ్రీనివాస్, ఎల్లగౌడ్,కుమారస్వామి, మధునయ్య, స్వామి, దామోదర్, అశోక్, తోడేటి శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెస్ కళాశాలలో సిరి డెంటల్ హాస్పిటల్ వారు దంతాల సంరక్షణ పై అవగాహన.

కోదాడ : నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)



దంతాల సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సోమవారం కోదాడ ఎమ్మెస్ జూనియర్ కళాశాలలో సిరి డెంటల్ కోదాడ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యం యస్ విద్యా సంస్థల సీఈఓ సేకు శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ 100 మందికి పైగా విద్యార్థిని విద్యార్థుల కు ఉచితంగా ఓపి నిర్వహించి సిరి డెంటల్ దంత వైద్యురాలు ఎం. సుష్మ సాయి ని అభినందించారు. ఈ సందర్భంగా దంత వైద్యురాలు సుష్మ సాయి మాట్లాడుతూ రోజుకు రెండుసార్లు బ్రష్ ద్వారా దంతాలు శుభ్రపరచుకోవాలని ఆహారం తిన్న తర్వాతపుక్కిలించాలని ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుని సంప్రదించాలని అన్నారు. దుర్వాసన, చిగుళ్ల వాపు, బ్లీడింగ్ లాంటి సమస్యలు ఉన్నప్పుడు వెంటనే దంత వైద్యులను సంప్రదించి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. దంతాలకు సంబంధించిన సమస్యలకు తక్కువ ఖర్చుతో తమ క్లినిక్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు విజయ భాస్కర్, రహీం, మరియు సిరి డెంటల్ నిర్వాహకులు సనా, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలు

**– కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై సిఐటియూ నేతల ఆగ్రహం..**

**– కార్మిక వ్యతిరేక విధానాలను సహించబోమని స్పష్టం.**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )




కార్మిక సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మండిపడ్డారు. ఈమేరకు పెద్దపల్లిలో ప్రెస్ క్లబ్బులో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ఇందులో 18తీర్మాణాలను ఆమోదించుకున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు కార్మికులకు వేతనాల పెంపు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంటు, హమాలీ, అంగన్వాడి, ఆశా వర్కర్ల, రైస్ మిల్లు, పనిగంటల తగ్గింపు తదితర సమస్యలు పరిష్కరించడానికి హామీ ఇచ్చిందని, కానీ రెండేళ్ళయినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కొత్తకొత్త సమస్యలను తెరమీదకు తెస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బిజెపి కార్మిక వ్యతిరేక పార్టీలని, మతోన్మాద రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతామని ముత్యంరావు విమర్శించారు. జిల్లాలో రెండులక్షల మంది కార్మికులు పని చేస్తున్నా ఇక్కడ డిప్యూటీ లేబర్ కమీషనరు కార్యాలయం లేకపోవడం ఇబ్బందిగా ఉందన్నారు. రామగుండంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. మహాసభల సందర్భంగా సిఐటియూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల కుమారస్వామి, కార్యదర్శిగా ఎరవెల్లి ముతంరావు, కోశాధికారిగా రామాచారి, ఉపాధ్యక్షులుగా బిక్షపతి, శ్రీనివాస్, కొమురయ్య, వనజారాణి, సహాయ కార్యదర్శిగా జ్యోతి, సీపెల్లి రవీందర్, ఖాజా, ప్రవీణ్, అంజయ్య, అరవింద్ తదితరులు నియిమితుల య్యారు.

## గొర్రె కాపరులకు ఇచ్చినమాటను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

**– గొర్రెల యూనిట్ రూ.2.5 లక్షలకు పెంచాలి..**

**– విద్యుదాఘాతంతో మరణిస్తే రూ.25 లక్షలివ్వాలి.**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్17 ( తెలంగాణ పత్రిక )



గొర్రెకాపరుల సమస్యలు పరిష్కారం, విద్యుత్శాఖ నిర్లక్ష్యానికి నిరసనగా పెద్దపల్లి కలెక్టర్ వద్ద గొర్రెకాపరుల సంక్షేమ సంఘం నాయకులు ధర్నా చేపట్టారు. సోమవారం గొర్రెకాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములుయాదవ్ అధ్యక్షతన చేపట్టిన ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్ మాట్లాడుతూ, యాదవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీ ఇచ్చిందని, కానీ రెండేళ్ళు గడుస్తున్నా ఎక్కడి గొంగలి అక్కడే అన్న చందంగా ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. గొర్రెల స్కీం యూనిట్ ధరను రూ.2లక్షల 50వేల పెంచుతామని ఇచ్చిన మాటను నెరవేర్చలేదని ఆరోపించారు. విద్యుత్శాఖ నిర్లక్ష్యంతో గొర్రెలు, గొర్రె కాపరులు ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యుత్ ఘాతంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అరకొరగా పరిహారం అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారని విద్యుత్శాఖపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యుత్ ప్రమాదాల్లో గొర్రెలకాపరి చనిపోతే అందించే పరిహారం రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచాలని, అలాగే ప్రమాదంలో చనిపోయిన గొర్రెకు రూ.20వేలు, పొట్టేలుకు రూ.30వేల పరిహారం అందించాలని, నష్టం జరిగినపుడు వెంటనే రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకు తక్షణం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ కమ్యూనిటీ భవనం నిర్మాణంకు అడ్డంగా ఉన్న ప్రమాదకరమైన 11కేవీ విద్యుత ట్రాన్సుఫార్మరును వెంటనే తొలగించాలనే కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న గొర్రెకాపురులు, యాదవ, గొల్లకుర్మ కులస్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ధర్నాలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, యాదవ సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు తాత సదానందం యాదవ్, దువ్వ సతీష్ యాదవ్ జిల్లా నాయకులు, జికేఎస్ఎస్ పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి దాడి రవి, బీసీ జేఏసీ కన్వీనర్ సలేంద్ర కొమురయ్య, నర అంజయ్య, బత్తిని లక్ష్మణ్, యూత్ అధ్యక్షుడు సాయి, మండల అధ్యక్షుడు బత్తుల లింగం, సొసైటీ అధ్యక్షులు పోట్రాజు,ఆవుల లచ్చయ్య యాదవ్, పర్శ సమ్మయ్యా, నర్రా అంజయ్య, పెగడ శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీనివాస్, కుమార్, కార్తీక్, మందస్వామి, మేకల భూమన్న, మ్యాదరవేణి లింగయ్య, గట్టయ్య, దాడి లచ్చన్న, కొమ్మ సతీష్, రేశవేన మల్లయ్య, వేల్పుల సందీప్, తువ్వ రాజయ్య, మల్లెత్తుల ఓదెలు, కొమ్మ గంగయ్య, కొమ్మ రాయమల్లు, కొమ్మ ఐలయ్య, రేషవేణి ఐలయ్య, రేషవేణి వెంకయ్య, కటికారెడ్డి లచ్చయ్య, అట్ల లచ్చయ్య, కొండయ్యా,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను అదుకోకుంటే దశల వారి పోరాటాలకు పిలుపునిస్తాం

**– ఆత్మకూరి చిరంజీవి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి**

వాంకిడి,నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం తహశీల్దార్ కార్యాలయంలో పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కవితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కొత్త విధానాల కారణంగా పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటీవలి భారీ వర్షాల వల్ల జిల్లాలోని పత్తి రైతులు భారీ నష్టాలను చవిచూశారని తెలిపారు. రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీసీఐ కొనుగోళ్లలో తేమ శాతం సమస్యల కారణంగా పత్తి కొనకపోవడంతో రైతులు దళారులపై ఆధారపడుతున్నారని విమర్శించారు. తేమ శాతం 12 నుండి 20 శాతానికి పెంచాలని, గిట్టుబాటు ధర నిర్ధారించాలని కోరారు. అనుమతులు లేకుండా నడుస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులను ఆదుకోకపోతే పోరాటాలను తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదురుపాక మహేష్ సీపీఐ మండల సహాయ కార్యదర్శి, వర్కోల్ రాకేష్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, పిప్పిరి వెంకటేష్ జిల్లా నాయకులు, ఇటాంకర్ తిరుపతి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్లో 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 17 తెలంగాణ పత్రిక





చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులు మరియు బ్యాంక్ కాలనీ రాఘవేంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి సుమారు 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ సమయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, కాలనీలో ఉండే ప్రజలకు నిర్మాణ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈ ఈ హరిలాల్ ,డి ఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ కోకొండ, కోకొండ జగన్, పల్లె వేణు గౌడ్, బాలకృష్ణ గౌడ్, శ్యామ్, బంటి గౌడ్, చిన్న,బ్యాంక్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు గఫూర్ జి ఎస్ సందీప్ భూషణ్, వెంకటేశ్వరరావు, బాలా గౌడ్, రాఘవేంద్ర నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు రవి వర్మ, కృష్ణారెడ్డి, వి బి ఎస్ కే భాస్కరరావు, సత్యనారాయణ, గౌసుద్దీన్, మొదలగు వారు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి యువ నాయకులు అఖిల్ ను పరమర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక ప్రతినిధి, నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ వి యువ నాయకులు అఖిల్ తండ్రి ఇటీవలే మరణించగా, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అఖిల్ నివాసంలో కలుసుకొని, కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పింగిళి రమేష్, రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రేణుకా తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం పై నిరంతర ఉద్యమాలకు కమ్యూనిస్టులు సిద్ధం కావాలి

**– సిపిఐ జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

కరీంనగర్ టౌన్,నవంబర్17(తెలంగాణ పత్రిక)

అబద్దాల పునాదులపై ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం దేశంలోని సంపదనంతా కార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాలకు దోచిపెడుతుందని, బిజెపి దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య,రాజ్యాంగ, లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం ఎర్రజెండాలన్నీ ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ఈనెల 15న జోడే ఘాట్ లో ప్రారంభమైన ప్రచార జాత నేడు కరీంనగర్ కు చేరుకోవడం జరిగింది. జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ లతో పాటు జాతా లో వస్తున్న రాష్ట్ర నాయకులకు సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పద్మనగర్ లో ఘన స్వాగతం పలికి, పూలమాలలు వేసి ఎర్ర కండువాళ్ళతో స్వాగతం పలికారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్ నేత చాడ వెంకటరెడ్డి ఎగురవేశారు. శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు నినాదాలు చేస్తూ పద్మనగర్ నుండి రాంనగర్, మంకమ్మతోట,గీతాభవన్ చౌరస్తా వరకు సిపిఐ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. గీతా భవన్ చౌరస్తా వద్ద పార్టీశ్రేణులను, ప్రజలనుద్దేశించి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందని, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడుతూ పెట్టుబడిదారీ విధానానికి,వర్గ దోపిడీకి వ్యతిరేకంగా సమాజంలో అంతరాలు లేని



సమ సమాజ స్థాపన కోసం ఆవిర్భవించిన పార్టీ సిపిఐ అని,వందేళ్లుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని దేశ ప్రజానీకానికి బాసటగా నిలుస్తూ,సమస్య ఎక్కడ ఉన్నా అక్కడ ఎర్రజెండా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షపాతిగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.దేశంలో 12 సంవత్సరాలకు పైగా దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ పూర్తిగా ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడి దారులకు,కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నాడని, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి,టెలికాం, రైల్వే విమానయాన సంస్థలతో పాటు అనేక సంస్థలను ప్రైవేటు పరం చేసి అదానీ, అంబానీ లాంటి వారికి కట్టబెడుతూ దేశ సంపదనంతా నిర్వీర్యం చేస్తున్నాడని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపివిధానాలను ఎదుర్కోవడానికి దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకమై ఉద్యమాలు నిర్వహించి పాలకుల మెడలు వంచాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్య,లౌకిక వ్యవస్థల పరిరక్షణ కోసం రానున్న రోజుల్లో ఎర్రజెండాలన్నీ ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే దేశంలో సిపిఐ ఆవిర్భవించిందని, మార్క్సిజం లెనినిజం సిద్ధాంత పునాదులపై ఏర్పడ్డ సిపిఐ నిరంతరం ప్రజోద్యమాలు నిర్వహిస్తూ ఉందని, 2024



డిసెంబర్ 26 నుండి 2025 డిసెంబర్ 26 వరకు సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా వందేళ్ళ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని,ఈ నేపథ్యంలో డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దేశం నలుమూలల నుండి లక్షలాదిమంది తరలి రానున్నారని ఆ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో రాష్ట్ర జాతాలు పర్యటిస్తున్నాయని, కమ్యూనిస్టు శ్రేణులు ఖమ్మంలో బహిరంగ సభకు కమ్యూనిస్టు శ్రేణులు కదలి రావాలని శ్రీనివాసరావు,శంకర్ పిలుపునిచ్చారు.జాతార లో తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్,రాష్ట్ర నాయకులు రెహ్మాన్,కన్నం లక్ష్మీనారాయణలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్,పిట్టల సమ్మయ్య, పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు,బీర్ల పద్మ కొట్టే అంజలి,ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,కంది రవీందర్ రెడ్డి,బండ రాజిరెడ్డి, మచ్చ రమేష్, బామండ్ల పెల్లి యుగేందర్,పిట్టల శ్రీనివాస్,బూడిద సదాశివ తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి మునిసిపల్ కమీషనర్ ప్రభుత్వ అధికారియా

**– లేక పెద్దపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడా**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణ వ్యాప్తంగా ఈనెల 8న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను వారి జన్మదినం కు మూడు రోజుల ముందుగానే ఏర్పాటు చేయడంవాళ్ల జన్మదినం అయిపోయి రోజులు గడుస్తున్నా ఇప్పటికీ తీయకపోవడం. ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ కాల్ చేయగా ,ఫ్లెక్సీలాను తొలగిస్తామని అనడం కానీ ఇంతవరకు తొలగించలేదు. కాంగ్రెస్ పార్టీ కట్టిన ఫ్లెక్సీ లు పెద్దపెల్లి ప్రధాన కూడలయినజెండా



చౌరస్తా వద్ద సీసీ కెమెరాలకు అడ్డుగా అనుకోని ఉన్నవి ఏదైనా సంఘటన జరిగినప్పుడు సాక్ష్యంగా ఉండే సీసీ కెమెరాలకు అడ్డుగా ఉండాడం వల్ల బాధ్యులు ఎవరు అవుతారని ప్రశ్నించారు.అదే ప్రతిపక్ష పార్టీల కార్యక్రమాలు ఉన్నప్పుడు ఇతర మతాల పండుగలు జరిగినప్పుడు పెట్టిన ఫ్లెక్సీలను అప్పటికప్పుడు తొలగిస్తారు అదే అధికార పార్టీకి కార్యకర్తలగావ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ మాత్రం ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి సంబంధించిన ఫ్లెక్సీలను తొలగించకపోవడం అంతర్యం ఏమిటని అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను మున్సిపల్ కార్యాలయం మొత్తం కమిషనర్ ఇంటి చుట్టు కట్టించుకున్న మాకేం అభ్యంతరం లేదని కానీ ప్రజలకు ఇబ్బందిగా సీసీ కెమెరాలకు అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని బీజేపీ నాయకులు తంగెడ రాజేశ్వరరావు భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నమన్నారు.

# రైతులకు యాసంగి బోనస్ బకాయిడబ్బులు చెల్లించాలి

**– కొనుగోలుకేంద్రాలను ప్రారంభించాలి..**
**– పత్తిరైతులకు యాప్ నుండి మినహాయింపునివాలి..**
**– కలెక్టరుకు వినతిపత్రం సమర్పించిన బిజెపి..**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్17(తెలంగాణ పత్రిక )

రాష్ట్ర రైతులకు యాసంగి బోనస్ బకాయిలు వెంటనే చెల్లించి, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంవేసేలా చర్యలు చేపట్టాలని భారతీయ జనతాపార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సోమవారం కలెక్టరేటు ఎదుట నిరసన చేపట్టి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం మాట్లాడుతూ, పంట చేతికొచ్చి మార్కెటు లో తూకానికి సిద్ధంగా ఉన్నా, కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో దళారులకు తక్కువ ధరకే ధాన్యం



అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వాపోయారు. కేవలం రాజకీయాల పైనే దృష్టి సారించకుండా, రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభం పై, కాంగ్రెస్ ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు పత్తిని విక్రయించే రైతులకు కపస్ మొబైల్ యాప్ నిబంధన సడలించాలని, రైతులు పత్తి ఎప్పుడు తీసుకువస్తే అప్పుడు కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రైతులను దగా చేస్తున్నదని విమర్శించారు. జిన్నింగ్ మిల్లులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వలన మిల్లులు ప్రారంభంకాకపోవడం రైతుల విక్రయాలకు ఆటంకంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి మొట్టం నర్సింగం, శివంగారి సతీష్, సోషల్ మీడియా కన్వీనరులు అక్కెపల్లి క్రాంతికుమార్, వెల్లంపల్లి శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు శిలావేరు ఓదెలు, జంగా చక్రధర్ రెడ్డి, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, పర్శసమయ్య, మొర మనోహర్, మంథని కృష్ణ, కసనగొట్టు విజయ్, బండ కరుణాకర్, జెట్టి రాజు, సాయి, పెండ్యాల కుమార్, రెవెల్లి సందీప్, కొప్పుల శ్రీను, వేల్పుల లక్ష్మినారాయణ, ముస్త్యాల సంతోష్, బొంకురు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ నిరసన లో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 17 తెలంగాణ పత్రిక

జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గాంధీ భవన్ లో నిర్వహించున ఓటు చోరీ నిరసన కార్యక్రమం లో పాలుగోన ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ .ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు, వాసు, సచిన్, జయంత్, ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి వినేష్, పాషా, భాను, భాస్కర్, నాని, శివ, అజీమ్, ఇంతియాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు.



# వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు రగ్గులు ఇవ్వాలి, వేడి నీటి కోసం గ్రీజర్లను ఏర్పాటు చేయాలి

**– సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



మిర్యాలగూడ ప్రతినిధి నవంబర్ 17:(తెలంగాణ పత్రిక):-

ఉమ్మడి నల్గొండ జిల్లాలో చలి తీవ్రత పెరిగిన్నందున వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు తక్షణమే రగ్గులు పంపిణీ చేయాలని అంతేగాక స్నానానికి వేడి నీటి కోసం గ్రీజర్లను ఏర్పాటు చేయాలనీ కోరుతూ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని వసతి గృహాలలో గురుకులాలు, కేజీబీవీలో చదువుకునే విద్యార్థులు చలికి వణికి పోతున్నారని గదులకు తలుపులు కిటికీలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడడమే గాకుండా ఇంకా కొన్నిచోట్ల బెడ్లు లేక బండలపైనా దుప్పట్లు పరచుకుని పడుకుంటున్నారని అన్నారు. వణికించే చలిలో విద్యార్థులు చల్లని నీటితో స్నానం చేయలేక వణికి పోతున్నారని వెంటనే గ్రీజర్లు ఏర్పాటు చేయాలని లింగంగౌడ్ కోరారు.

# ఇంచార్జ్ ఏడిఈ గా దాసరి శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరణ.



చిట్యాల, నవంబర్ 17( తెలంగాణ పత్రిక):

ట్రాన్స్కో చిట్యాల ఇంచార్జ్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ గా దాసరి శ్రీనివాస్ సోమవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. గతంలో 1993 డిసెంబర్లో మండల కేంద్రంలో జూనియర్ లైన్మెన్ గా పదవి బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు.అనంతరం వివిధ శాఖలలో పనిచేసి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏఈగా బాధ్యతలు చేపట్టగా చిట్యాల సబ్ స్టేషన్ కు ప్రమోషన్ పై ఏడిఈ గా అవకాశం లభించిందని అన్నారు. కాగా టేకుమట్ల ఏఈ ప్రమోద్, చిట్యాల,టేకుమట్ల మొగుళ్లపల్లి సబ్ ఇంజనీరింగ్ లు సుమంత్, శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు సిబ్బంది బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏడిఈ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజల సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు.

# డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్



ముధోల్:నవంబర్17(తెలంగాణ పత్రిక):

డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగా హన కలిగి ఉండి,రోడ్డు ప్రమాదాల నివార ణ పాటించాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. సోమ వారం మండల కేంద్రమైన ముధోల్ లో వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ జానకి షర్మిల సూచనల మేరకు విస్తృతంగా ప్రతిరోజు గ్రామాల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ అవగా హన కార్యక్ర మాలు నిర్వహిస్తామ న్నారు.పోలీసులు రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులతో మాట్లా డి,భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఇతరుల డ్రైవింగ్ నిర్లక్ష్యంతో సంభవించే ప్రమాదాల నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో దాని పై వివరించారు.పోలీసులు ప్రజలకు, వాహన దారులకు మరిన్ని భద్రత సూచనలు అందించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను కచ్చితంగా ధరించాలని పేర్కొన్నా రు.ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలి

ధర్మారం మండలానికి సంబంధించి నీటిపారుదల పనులపై సంబంధిత అధికారులతో అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

ధర్మారం మండలంలోని వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధర్మారం మండలానికి సంబంధించి నీటిపారుదల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ధర్మారం మండలం బొమ్మారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా రెండు కాల్వలు నిర్మిస్తే మిగిలిన భూమికి సాగునీరు అందే అవకాశం ఉందని, దీనికి సంబంధించి సర్వే పూర్తి చేసి భూ సేకరణ ప్రతిపాదనలు,సిద్ధం చేయాలన్నారు ధర్మారం మండలంలో నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి ఆయకట్టు సాగు నీరు అందించేందుకు వీలుగా అవసరమైన కాల్వల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ ప్రతి పాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ బొంతు శ్రీదేవి జన్మదిన వేడుకల్లో రామంతపూర్ కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 17 తెలంగాణ పత్రిక

జిహెచ్ఎంసి హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సతీమణి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సుర్వి మురళి గౌడ్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, బిక్షపతి చారి విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ సందర్భంగా మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## రూరల్ నూతన ఎస్ఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ పత్రిక యాజమాన్యం



జగిత్యాల జిల్లా :(తెలంగాణ పత్రిక) 17 -11-2025



రూరల్ నూతన ఎస్సై ఉమాసాగర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించిన తెలంగాణ పత్రిక విలేకరులు వారితో ఎస్ఐ ఉమా సాగర్ మాట్లాడుతూ కలం విలువల నైపుణ్యత గౌరవనీయమని ప్రజలకు ఎల్లవేళలా పోలీస్ బృందం అందుబాటులో ఉంటామని ప్రజా రక్షణ మా పోలీస్ బాధ్యత అని ఆపదలో ఉన్నవారు 100 కి సప్రదించి సేవలను అందుకోవాలని ఈ మధ్య కలంలో యువత డ్రాక్స్ మరియు గంజాయి కి బానిస అవుతున్నారని యువత తప్పుదోవ పట్టకుండా తమ తమ పిల్లల మరియు ఏ ఇతర సంఘ విద్రోహ కార్యక్రమలు తమ కంటికి కనబడిన నిఃందేహంగా పోలీస్ వారికీ తెలియజేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో తెలంగాణ పత్రిక స్టేట్ ఇంచార్జ్ కాముని శ్రీనివాస్,స్టేట్ బ్యూరో పురాణం సురేష్, ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చింత సుదీర్,జిల్లా స్టాఫర్ బోగా నాగభూషణం,టౌన్ రిపోర్టర్ సంద రాజశేఖర్,పెండరి శ్రవణ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజావాణి కి 62 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం(ములుగు) నవంబర్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాఫర్:



సమస్య పరిష్కరించాలని, ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్. ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 62 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలు 17, గృహ నిర్మాణ శాఖకు 12, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 01, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల వచ్చాయి. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన. 62 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో నాగులవంచ రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు

- విజయవాడ- డోర్నకల్ ప్యాసింజర్ రైలు హాల్ట్ పునరుద్ధరణ

(తెలంగాణ పత్రిక నవంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో నాగులవంచ రైల్వేస్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు సమకూరాయి. ఈ ప్రాంతం నుంచి తరచూ.. మధిర, ఖమ్మం, కొండపల్లి, విజయవాడ, హైదరాబాద్ లకు వివిధ పనుల మీద ప్రజలు, ఉన్నత విద్య కోసం విద్యార్థులు వెళుతుంటారని.. కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఎంపీ రఘురాం రెడ్డి రైల్వే జీఎం దృష్టికి గతంలో తీసుకెళ్లారు. నిజాం కాలం నాటి ఈ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు కల్పించాలని, పలు సర్వీసులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ హుటాహుటిన పనులు చేయించారు. స్టేషన్ లో అదనంగా లైట్లు, బెంచీల ఏర్పాటు మూడో లైన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పుడున్న బెంచీలకు అదనంగా ప్లాట్ ఫామ్ -1 వద్ద పనులు చేపట్టినట్లు రైల్వే జీఎం తెలిపారు. స్టేషన్ భవనాన్ని ఆధునికీకరించామని, బుకింగ్ కౌంటర్ లో ఎల్ఈడి లైట్, ఒకటో ప్లాట్ ఫార్మ్ వెంట 14 లైట్లు, సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విజయవాడ- డోర్నకల్ సర్వీస్ కు హాల్ట్ సౌకర్యం ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి విజ్ఞప్తి మేరకు.. నాగులవంచ రైల్వే స్టేషన్ లో విజయవాడ- డోర్నకల్ ప్యాసింజర్ రైలుకు హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు జీఎం తెలిపారు. గత నెల 25వ తేదీ నుంచే ఇది అమలవుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపీ రఘురాం రెడ్డికి రైల్వే ప్రయాణికుల కృతజ్ఞతలు దశాబ్ద కాలంగా నాగులవంచ రైల్వే స్టేషన్ లో అనేక సమస్యలు నెలకొన్నాయని.. ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి.. వాటి పరిష్కారానికి కృషి చేశారని నాగులవంచకు చెందిన పలువురు రైల్వే ప్రయాణికులు, నాగులవంచ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడ పట్టణంలోని 9 వార్డు లో రామతీర్థం పద్మ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

- ముఖ్యఅతిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..
- లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలను అందజేసిన విప్..

వేములవాడ, నవంబర్,17, తెలంగాణ పత్రిక.





వేములవాడ పట్టణంలోని 9 వార్డు లో రామతీర్థం పద్మ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేస్తుంది.గ్రామాల్లో ఆనాడు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే ఉన్నాయి.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తున్నానని ప్రజలను మోసం చేసింది. వేములవాడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. వేములవాడ పట్టణంలో సుమారు 490 మంది పై చిలుకు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.వాటి నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. వేములవాడ పట్టణంలో నేడు మొదటి ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేసుకున్నాం. స్వంత అన్నదమ్ముల లాగా ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నది. లబ్ధిదారులు మాట్లాడితే చాలా సంతోషంగా ఉంది. రెండో విడతలో వేములవాడ పట్టణంలో అడుగు స్థలం లేని వారికి బస్సు డిపో పక్కన సుమారు 144 మందికి పక్క ఇండ్లు మంజూరు చేశాం.ఇంకా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తాం. పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం జరిగడం వలన నిర్మాణ రంగానికి కొత్త ఊపు వచ్చింది.అన్ని రంగాల వారికి ఉపాధి లభిస్తుంది. గతంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు చూపిస్తే ఓట్లు అడగం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేని ఊరు మేం చూపిస్తాం అని మేము చేసిన సవాలు స్వీకరించలేదు.ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుంది. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం.రాష్ట్రంలో 20 మంది ముఖ్యమంత్రులు చేయలేని అప్పును కెసిఆర్ కేవలం పది సంవత్సరాలలో చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారు.రాష్ట్ర ప్రభుత్వనీకు మీ సహాయ సహకారాలు అందించాలి..

# ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

-మొదటిపేజీ తరువాయి: పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు ఛేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# న్యాయస్థానం సమీపంలో ఉన్న మద్యం షాపును మార్చాలని కలెక్టర్ వినతి పత్రం

ఓదెల నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండల కేంద్రంలో ఉన్న న్యాయస్థానం ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉన్న మద్యం షాపును అక్కడనుండి తరలించి ప్రజలకు ప్రభుత్వ అధికారులకు ఇబ్బందికలగ కుండా చూడాలని సోమవారం అడిషనల్ కలెక్టర్ కి ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ కు ఓదెలమత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మంద కొమురయ్య ముదిరాజ్ కి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా మంద కొమురయ్య ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ ఓదెల లోన్యాయస్థానం తహసీల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల మండల ఐకెపి కార్యాలయం విద్యా వనరుల కార్యాలయం ఇటీవల నూతనంగా వచ్చిన న్యాయస్థానం సమీపంలో ఉన్న మద్యం షాపు వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అదే కాకుండా రహదారిపై సాయంకాలమైతే విపరీతంగా



జనాలు ఉండడంతో వాహనదారులు కార్యాలయాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కస్తూర్బా పాఠశాల మోడల్ స్కూల్ తదితర పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ మద్యం షాప్ వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మద్యం షాపులు జనావాసాల మధ్య ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉండడం ఏమిటని కొన్ని విమర్శలు ఉన్నాయి అనేకసార్లు మద్యం సేవించి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులతో తగాదాలకు దిగుతున్నారని అంతేకాకుండా న్యాయస్థానం కు అతి సమీపంలో ఉండడం మంచిది కాదని అత్యంత న్యాయస్థానం సమీపంలో ఇలాంటి బ్రాండ్ షాపు ఉండడం ఎంతవరకు సమంజసమని వెంటనే దీనిపై తగు చర్యలు తీసుకొని మద్యం దుకాణాన్ని వేరే స్థలానికి మార్చి ప్రజలకు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్ ని ఎక్సైజ్. సీఐ గుర్నాథ్ రాథోడ్ ను కోరినట్లు చెప్పారు ఈ సందర్భంగా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మత్స్యశాఖ ముదిరాజ్ కార్యదర్శి సురేష్ బాబు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

-చిన్నారి నుంచి సీనియర్ సిటిజన్ వరకు అందరికీ గ్రంథాలయ సేవలు

-గ్రంథాలయంలో క్విజ్, వ్యాస రచన పోటీలు , జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు విశేష స్పందన

సంగారెడ్డి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి.....

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సారథ్యంలో సోమవారం క్విజ్ , వ్యాస రచన పోటీలను సందడిగా నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్రం, పుస్తక పఠన ప్రాధాన్యం, చదివే అలవాటు పెంపు, ఉత్తమ చదువరి ప్రోత్సాహకం వంటి విషయాలపై విద్యార్థులను ప్రోత్సహిస్తూ పోటీలు నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , సరస్వతి దేవి, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పుష్పమాలలు అర్పించి, అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞతో వారోత్సవాల





ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. వారి అధ్వర్యంలో గ్రంథాలయ ప్రతిజ్ఞ తో కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రంథాలయంలో లభించే అన్ని రకాల పుస్తకాలను చిన్నారుల నుండి సీనియర్ సిటిజెన్స్ వరకు అందరూ చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు.. ముద్రిత గ్రంథాలతో పాటు డిజిటల్ గ్రంథాలయాలు ఆధునిక కాలంలో అత్యంత ప్రాముఖ్యమని, వాటిని అభివృద్ధి చేయడానికి సి.యస్.ఆర్ నిధుల సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రంథాలయం అందిస్తున్న సేవలు, పాఠకుల అవసరాలు, అభివృద్ధి చేయవలసిన అంశాలపై వివరణాత్మకంగా గ్రంథాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోటీల్లో పాల్గొన్న వివిధ విద్యాసంస్థల విద్యార్థులను అభినందించిన కలెక్టర్, పోటీ పరీక్షల పుస్తకాలు మాత్రమే కాకుండా నవలలు, సాంస్కృతిక గ్రంథాలు, అకాడమీ పబ్లికేషన్లు, పత్రికలు తదితరాలను చదివే మంచి అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులతో పాటు అనేకమంది పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలి

-కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు.

-ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ.

-మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) నవంబర్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

రాష్ట్రంలోని పేదరికంలో ఉన్న పిల్లలను ఆరోగ్యంగా ఉంచడం కోసమే ప్రభుత్వం బలమైన ఆహారం అందించడానికి చర్యలు తీసుకుంటుందని, చిన్నపిల్లలు దేవుళ్లతో సమానంగా అంగన్వాడీ టీచర్లు చూసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం లోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీస్కూల్ చిన్నారులకు ప్రతీరోజు 100 మి.లీ పాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని, అంగన్వాడి కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ప్రతిరోజు పాలను అందజేయడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లలు అధిక సంఖ్యలో ఉండడంతో ఈ నూతన కార్యక్రమాన్ని




ఇక్కడి నుండే ప్రారంభించడం జరిగిందని వివరించారు. పిల్లలకు అందించే ప్రతి ఆహారాన్ని అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజు పరిశీలించాలని, అనారోగ్యానికి గురి చేసే వస్తువులు వచ్చిన పక్షంలో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్నారని, ప్రతి టీచర్ కు చీరలు పంపిణీ చేయడంతో పాటు వేతనాలను పెంచడం జరిగిందని అన్నారు. సొంత పిల్లల్లాగానే అంగన్వాడి పిల్లలను చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని సైతం అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా సెంటర్లను బలోపేతం చేస్తున్నామని, ప్రతి సెంటర్ నిర్వాహకులు పిల్లల తల్లిదండ్రులతో నిత్యం సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అనుకోకుండా మృతి చెందిన పక్షంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, సెంటర్లకు చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చడానికి కృషి చేస్తానని, అంగన్వాడి సెంటర్ లపై అంగన్వాడి సెంటర్ లపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీల పాత్ర వహించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కార్యక్రమాన్ని ములుగు జిల్లా నుండి ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, జిల్లాలోని ప్రతి సెంటర్లో పిల్లలకు సరిపోను ఆట వస్తువులు, పౌష్టిక ఆహారం అందించడానికి చర్యలు తీసుకుంటమని వివరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ప్రతి ఒక్కరూ చోరువ చూపాలని అన్నారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లితండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లితండ్రుల మీద మార్పిడి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలి వివాహాలపై ఏర్పాటుచేసిన పోస్టర్లు మంత్రి ఆవిష్కరించారు. ఈ విషయంలో సిడిపిఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఎంత కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాల పంపిణీని ప్రారంభించి ప్రీస్కూల్ చిన్నారులకు ఉచిత 100 మీ.లీ లీటర్ల పాలను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డిడబ్ల్యూఓ తుల రవి, సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

-ముఖ్య అతిథులుగా కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్, కోదాడ టౌన్ ఎస్సై సుధీర్ కుమార్

కోదాడ : నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

బాలల దినోత్సవ వేడుకలను సోమవారం కోదాడ పట్టణ ఆదిత్య స్కూల్ నందు స్కూల్ కరస్పాండెంట్ కొండపల్లి హైందవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సలీం షరీఫ్ మరియు కోదాడ టౌన్ ఎస్సై సుదీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆదిత్య స్కూల్ నందు విద్యార్థుల వేషధారణ చాలా అద్భుతంగా అలరించాయని వివిధ వృత్తులకు సంబధించిన వారి వేషధారణలు విద్యార్థుల చేత వేయించడం చాలా బాగుందని దానిలో భాగంగానే దుస్తులను కుట్టే దర్జీ వేషధారణ మరియు వివిధ రంగాలకు చెందిన పోలీస్ , ఆర్మీ, వేషధారణలు విద్యార్థుల చేత వేయించి సామాజిక చేతి వృత్తుల ప్రతిభను విద్యార్థులకు చూపించడం వారి విధివిధానాలను జీవనశైలిని చూపించడం ద్వారా విద్యార్థులకు వారిపై అపారమైన గౌరవం పెరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వేములవాడ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఆది శ్రీనివాస్

-వేములవాడ పట్టణ కాంగ్రెస్ నేతలు



వేములవాడ, నవంబర్,17, తెలంగాణ పత్రిక.

వేములవాడ మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని సోమవారం కాంగ్రెస్ నేతలు పని జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ సుమారు రూపాయలు 13 లక్షల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పనులు చేయడం జరుగుతుందని వారన్నారు. వేములవాడ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులకు తీసుకెళ్లడం జరుగుతుందని వారన్నారు.. వేములవాడను వెన్నెల వాడగా తీర్చిదిద్దడం జరుగుతుందని వేములవాడలో అన్ని వార్డులలో సిసి రోడ్ల డ్రైనేజీ పనులు నిధులు పెద్దలు ఆది శ్రీనివాస్ వెచ్చించడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య నాయకులు తోట రాజు, వనపర్తి శంకర్, ఫిరోజ్, రాజు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో - యువకుడు మృతి

వాంకిడి, నవంబర్ 17:-

వాంకిడి మండలం చిన్న బెండర గ్రామం సమీపంలోని జాతీయ రహదారి 363పై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు నాగోషే విజయ్ (ఖమాన గ్రామం) మృతి చెందాడు. ఆసిఫాబాద్‌లో ద్విచక్ర వాహన మెకానిక్‌గా పనిచేస్తున్న విజయ్ రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వెళ్లేందుకు బయలుదేరాడు. చిన్న బెండర వద్ద అతను నడుపుతున్న బైక్ డివైడర్‌ను ఢీకొట్టడంతో అదుపుతప్పి రహదారిపై పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మరణించినట్లు స్థానికులు తెలిపారు. ఘటనపై మృతుడి తండ్రి నాగోషే మల్లు ఫిర్యాదు మేరకు వాంకిడి ఎస్ఐ దుర్గం మహేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## విలేకరులకు ఘన సన్మానం



ముధోల్:17నవంబర్(తెలంగాణ పత్రిక)

జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లో భైంసా పట్టణంలోని వేదం పాఠశాల ఆధ్వర్యంలో విలేకరులకు ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు.ఈ సందర్భంగా వేదం పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి అని కొనియాడారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రతి విషయాన్ని తెలియజేయడం పత్రిక స్వచ్ఛత అని అన్నారు. అనంతరం జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతాజీ, చంద్రమణి,దుర్గ ప్రసాద్,విజయ్, గంగారెడ్డి, హైదర్, వేదం పాఠశాల సిబ్బంది మహేష్, తోపాటు తదితరులున్నారు.

## ప్రజావాణిలో వెంటనే స్పందన సంగారెడ్డి జిల్లా కలెక్టర్

సంగారెడ్డి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రశ్న ఇది...

ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి వెంటనే స్పందించి ముగ్గురు లబ్ధిదారులకు ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగింది నశాముక్త భారత్ అభియాన్ ఆధ్వర్యంలో రేపు 18-11-25 అన్ని స్కూల్లు మరియు కళాశాల లో సే నో టు డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయవలసిందిగా తెలియజేశారు జిల్లా సంక్షేమ అధికారి కే లలిత కుమారి మహిళా శిశు దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంగారెడ్డి



## సీజ్ చేసిన ఇసుక వేలం ప్రభుత్వానికి కాసుల వర్షం



నార్సింగి నవంబర్ 17 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ఈ నెల 14 శుక్రవారం గత శుక్రవారం రెవెన్యూ,పోలీస్ శాఖ సంయుక్తంగా దాడి నిర్వహించి దాదాపు 15 ట్రాక్టర్ల ఇసుకతో పాటు మరో 4 ట్రాక్టర్ల ఇసుక డంప్ సోమవారం మధ్యాహ్నం బహిరంగ వేలం వేస్తామని తహసీల్దార్ గ్రేస్ బాయి ప్రకటించారు.అంతకు ముందు ఉదయం ఇందిరమ్మ కమిటి సభ్యులు తహశీల్దార్ ను ప్రజావాణి సందర్భంగా కలిసి సీజ్ చేసిన ఇసుకను కుదిరితే వేలం వేయకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తున్న వారికి ఉచితంగా పంపిణీ చేయాలని,లేదా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఇసుకను అందించాలని వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం తహసీల్దార్ గ్రేస్ బాయి,ఎంపీడీఓ ప్రీతి రెడ్డి,ఎస్ఐ సృజన,ఆర్ ఐ శ్రీధర్,జీపీఓ నాగరాజు, ఈఓ నాగభూషణం,శంకాపూర్ కార్యదర్శి మౌనిక సమక్షం లో వేలంలో పాల్గొనడానికి వచ్చిన వారితో సమ్మతిస్తే సీజ్ చేసిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక సరఫరా గురించి చర్చించారు.ప్రత్యామనాయ మార్గమే చూడాలని,ఇక్కడ ఉన్న ఇసుక సరిపోదని,ఒకరికి అంది ఒకరికి అందక పోతే ఇబ్బందులు తలెత్తుతాయని, డంప్ వేలం వేయడమే సరైందని చెప్పారు.అందుకు తహశీల్దార్ ఇసుక డంప్ వేలం వేయగా 13 మంది వేలంలో పాల్గొనగా బొండ్ల రాకేష్ 1.99 లక్షలకు దక్కించుకున్నారు.ఇసుక డంప్ అంత ధర పలకడం పై అందరూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదాలకు కారణమవుతున్న చెట్లను తొలగించిన అధికారులు



భీమారం తెలంగాణ పత్రిక నవంబర్ 17

భీమారం మండలంలోని రంగాపూర్ గ్రామ వరద కాలువ బ్రిడ్జి వద్ద ఉన్న ప్రమాదకర చెట్లు, పిచ్చిమొక్కలను ఫీల్డ్ ఆఫీసర్ తొలగించారు. ఈ చర్యతో అక్కడి రహదారి ప్రయాణికులకు ప్రమాదం తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు ప్రాంతాన్ని మేడిపల్లి పోలీసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి ప్రాంతాన్ని సందర్శించి, రహదారి భద్రతకు సంబంధించిన సూచనలు ఇచ్చారు. గ్రామ పోలీస్ ఆఫీసర్ సత్తయ్య వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని, మూలమలుపుల వద్ద వేగం తగ్గించి ప్రయాణించాలని సూచించారు. గ్రామ ప్రజలు అధికారులు తీసుకున్న వేగవంతమైన చర్యలను ప్రశంసించారు.

## మద్యానికి బానిస ఒకరి మృతి

ముధోల్:17నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని కోలి గల్లి కి చెందిన గుంజలోళ్ళ నర్సయ్య (46) మద్యానికి బానిసై మృతి చెందినట్లు ఎస్సై బిట్ల పెర్సీస్ తెలిపారు. ఆమె కథనం ప్రకారం ఆదివారం కుటుంబ సభ్యులు శుభకార్యానికి నిజామాబాద్ కు వెళ్లారు.దీంతో ఇంటికి తిరిగి వచ్చేసారికి మృతుడు నర్సయ్య నోటి నుండి రక్తం కారుతూ పడి ఉన్నాడు. వెంటనే కుటుంబీకులు ఆసుపత్రికి తీసుకెళ్లగ అప్పటి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుడు గత 20 సంవత్సరాల నుండి మద్యానికి బానిసై రక్తం కక్కుకొని చనిపోయినట్లు ఎస్సై వివరించారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## వైభవంగా అడికేష్ లింగమయ్య దేవాలయంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు.

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 17.



కోటగిరి మండలంలోని గన్నారం శివారులో నూతనంగా నిర్మించిన అడికేష్ లింగమయ్య దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని చివరి సోమవారం నాడు ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయ ఆవరణలో కార్తిక దీపాలను భక్తులు వెలిగించి మొక్కులను చెల్లించుకున్నారు.. అనంతరం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ పూజ కార్యక్రమంలో దేవాలయ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

-పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి

కోదాడ: నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)





రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అన్నారు. కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో సోమవారం జరిగిన పిడిఎస్యు కోదాడ డివిజన్ 23వ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు అందించాల్సిన 8200 కోట్లు ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు రావలసినటువంటి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. డివిజన్ నూతన అధ్యక్షులుగా ఉమేష్, ప్రధాన కార్యదర్శిగా పులి రాఖి, ఉపాధ్యక్షులు శ్రీమంత్, సహాయ కార్యదర్శి వేణు, కోశాధికారి లక్ష్మణ్, సభ్యులుగా సాయి, వీరబాబు, విష్ణు, సాయి చరణ్, సిద్ధార్థ, మణి, ధనుష్, చరణ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్నికైన సభ్యులతో పిడిఎస్యు డివిజన్ ఇంచార్జి డి రవి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్టియు నాయకులు శ్రీను, భరత్, ఉదయ్, సాయి, ప్రతినిధులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ గుడిసె వాసులకు న్యాయం చేయండి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ 17 తెలంగాణ పత్రిక :



మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులకు న్యాయం చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ జె లక్ష్మీలు మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగినది. ఇప్పుడు కొంత మంది ఖాళీ ఉన్న ప్రదేశంలో కొత్త గుడిసెలు వేయడంతో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది. కావున ఇప్పుడు వేస్తున్న కొత్త గుడిసెలను వెంటనే తొలగించాలని ప్రభుత్వం ఇచ్చిన పట్టాలపై కొంతమంది కోర్టు కేసు వేయడం జరిగినది. ఈ కోర్టు కేసు అపిల్ వెయ్యాలని కొంతమంది గుడిసెలలో దప్పు చాటింపు చేసి లాయర్ కు డబ్బులు కట్టాలని పేద ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేయడం జరుగుతున్నది. కావున ఈ కేసును ప్రభుత్వమే తీసుకుని ఈ పేద ప్రజల పక్షాన న్యాయం పోరాటం చేయాలని లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని ఎవరైతే స్థానికంగా గుడిసెలలో నివాసం ఉంటున్నారో పట్టాలు రాని వారికి వెంటనే ప్రభుత్వం తరఫున పట్టాలు ఇప్పించాలని ఎవరైతే కాలి స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారో వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నుంచి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే ఎం యు కార్యదర్శి - అధ్యక్షులు కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, ఇస్తారి పాల్గొనడం జరిగినది.

# ప్రేక్షకులను అలరించిన నాట్యతోరణం..







-ఐదురకాల నృత్యరీతులు.. జుగల్‌బందీ కూడా..

-కరతాళ ధ్వనులతో నిండిపోయిన శిల్పకళావేదిక..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 17, ( తెలంగాణ పత్రిక )

హైదరాబాద్, నవంబర్ 17, 2025: ఒకటి కాదు.. రెండు కాదు.. ఐదు రకాల నృత్య రీతులతో పాటు జుగల్‌బందీని కూడా కలగలిపి ప్రదర్శించిన నాట్యాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత ఐదు సంవత్సరాలుగా అమృత కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నృత్యపండుగ.. హైటెక్ సిటీలోని శిల్పకళావేదికలో ఆదివారం నగరవాసులను అలరించింది. సాయంత్రం 4 గంటల నుంచి దాదాపు రెండున్నర గంటల పాటు భరతనాట్యం, కూచిపూడి, కథక్, మోహినీఅట్టం, ఒడిస్సీ, జుగల్‌బందీ రీతులను పలువురు నర్తకులు, నర్తకీమణులు ప్రదర్శించారు. 40 మందికి పైగా నాట్యకారులంతా అత్యంత హృద్యమైన రీతుల్లో నాట్యభంగిమలు చూపించడంతో శిల్పకళావేదిక మొత్తం కరతాళధ్వనులతో నిండిపోయింది. ఈ సందర్భంగా అమృత కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రాజేష్ పగడాల మాట్లాడుతూ, “అశేష ప్రేక్షకాదరణ వల్లే మేం నాట్యతోరణం కార్యక్రమాన్ని ఇన్నేళ్లుగా హైదరాబాద్‌లో నిర్వహించగలుగుతున్నాం. ఇది మాకు మరో మైలురాయి. ఇన్నాళ్ల పాటు చేసిన ప్రయత్నాలు, ఎన్నో రాత్రులు చేసిన కృషి, రిహార్సల్స్, ప్రణాళిక.. ఇవన్నీ కలిపి గుదిగుచ్చిన మాలగానే ఈ నాట్యతోరణం రూపొందింది. అందుకే.. మీ అందరికీ కృతజ్ఞతతో, రెట్టించిన ఉత్సాహంతో ప్రేక్షక మహాశయులందరినీ మా ఐదో వార్షిక కార్యక్రమం నాట్యతోరణానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాం. ఈ రోజు మేం చూపిస్తున్నది కేవలం నాట్యాలు మాత్రమే కాదు.. ఐదేళ్ల నిబద్ధత, ఎదుగుదల, సమిష్టి విజయాలు. మేం తొలిసారి నాట్యతోరణాన్ని రూపొందించినప్పుడు మా లక్ష్యం మీద మాకు చాలా స్పష్టత ఉంది. ఇది కేవలం మరో నృత్య కార్యక్రమంగా మిగిలిపోకూడదని, మన సంప్రదాయాన్ని గౌరవించే వేదికగా ఉండాలని, విభిన్న కళారూపాలను ఒక చోటుకు తీసుకురావాలని, యువ నృత్యకళాకారులు తగిన గౌరవాన్ని పొంది తమ ప్రతిభను కనబర్చడానికి ఒక వేదిక ఇవ్వాలని భావించాం, సాధించాం. ఒక ఆలోచనతో కూడిన ప్రయోజనాన్ని.. అత్యంత ప్రభావం చూపగల ఒక సంస్థగా మారిస్తే అదే అమృత కల్చరల్ ట్రస్ట్ అయ్యింది” అన్నారు. అమృత కల్చరల్ ట్రస్ట్ ట్రస్టీ భార్గవి పగడాల మాట్లాడుతూ, “ఈ ఐదేళ్లలో మేం 700 మందికి పైగా యువ నృత్యకారులు, ఏడు రకాల నృత్యరీతులకు అవకాశం కల్పించాం. ప్రతియేటా 50కి పైగా నృత్య పాఠశాలలు, 25 మందికి పైగా విశిష్ట గురువులు మా వేదికను, మా లక్ష్యాన్ని నమ్ముతున్నారు. ఈ కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతున్న అమృత కల్చరల్ ట్రస్టు.. తన లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి, ఎంతో ఉత్సాహంగా ముందడుగు వేస్తోంది. రాబోయే ఐదేళ్లలో మరిన్ని నగరాల్లో, మరిన్ని పాఠశాలల్లో, మరింత మంది యువ కళాకారులకు అవకాశం కల్పించాలన్నది మా లక్ష్యం. సంప్రదాయ నృత్యకళపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక వేదిక కల్పిస్తాం. ప్రతియేటా కేవలం నృత్య కార్యక్రమాలే కాక వర్క్‌షాప్‌లు, మాస్టర్ క్లాస్‌లు, శిక్షణ కార్యక్రమాలు, ఏడాదంతా నేర్చుకునే అవకాశాలు అందిస్తాం. స్కాలర్‌షిప్‌లు, మెంటార్‌షిప్‌ల ద్వారా యువ కళాకారులకు తమ కళా ప్రయాణంలో మద్దతు ఇస్తాం. గురువులు, నృత్య పాఠశాలలు, సాంస్కృతిక సంస్థలతో అనుబంధంతో మరింత ప్రభావం చూపే కార్యక్రమాలు నిర్వహిస్తాం. నాట్య తోరణాన్ని ఒక జాతీయ సాంస్కృతిక గుర్తింపుగా మారుస్తాం. యువ కళాకారులకు దేశంలోనే అత్యంత గౌరవప్రదమైన వేదికపై తమ కళను ప్రదర్శించే అవకాశం ఇస్తాం. ఐదేళ్ల క్రితం తొలిసారి మేం నాట్యతోరణం నిర్వహించిన రోజు ఇప్పటికీ గుర్తుంది. ఒక చిన్న బృందం ఎంతో ఉత్సాహంతో ఆరోజు ముందుకొచ్చింది. అప్పటికి పెద్ద వేదిక లేదు, వందలమంది నృత్యకారులు లేరు. ఉన్నదంతా రెట్టించిన ఉత్సాహం, మా మీద మాకు నమ్మకమే. ఇప్పుడు గౌరవనీయులైన గురువుల చేతుల్లో రూపొందిన కొత్తతరం కళాకారులు, ఇన్ని వందల మంది ప్రేక్షకుల ఆదరణ, తమ ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్న యువ కళాకారులు, తమ పిల్లల ఎదుగుదలను చూసి ఆనందబాష్పాలు రాలుస్తున్న తల్లిదండ్రులు, నాట్యతోరణానికి అపార మద్దతు ఇస్తున్న ఇంతమంది పెద్దలు అందరూ మాతో ఉన్నారు. మీ ఆదరాభిమానాలు సదా మాతో ఉండాలని ఆశిస్తున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చంద్రశేఖర్, అదనపు డీజీపీ అనిల్ కుమార్, ఆచార్య కళాకృష్ణ, సంగీత నాటక అకాడమీ అవార్డు విజేత దీపికారెడ్డి, మైహోం గ్రూప్ వైస్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు, సాయి సిల్క్స్ కళామందిర్ వ్యవస్థాపకుడు, ఎండీ చలవాది ప్రసాద్, కేఫ్ నీలోఫర్ ఛైర్మన్ అనుముల బాబూరావు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ ఉషారామన్, పీఆర్ డిజైన్ హౌస్ సీఎండీ పార్వతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ఉద్యమ కారుల జె ఏ సీ కరీంనగర్ నగర డివిజన్ కమిటీ ల నియామకం

కరీంనగర్ టౌన్,నవంబర్17(తెలంగాణ పత్రిక)

తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ కరీంనగర్ జిల్లా సమావేశం నగరం లోని మంకమ్మ తోటలో గల విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ సెమినార్ హాల్ లో జిల్లా అధ్యక్షులు బండ గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నగరం లోని పలు డివిజన్ లకు కన్వీనర్, కో కన్వీనర్ లను నియమించడం జరిగింది. ఒకటవ డివిజన్ లో కన్వీనర్ గా సింగతి పవన్ కుమార్, కోకోన్వీనర్ గా కిషన్ ప్రసాద్, లత, అశోక్ రాజు , ఎన్. సంపత్. 17 వ డివిజన్ కన్వీనర్ గా బండారి రఘు కోకోన్వీనర్ గా బి.తరుణ్ తేజ, కట్ల మహేందర్, గణేష్, కే. అశోక్ లను. 18 వ డివిజన్ కన్వీనర్ గా కాంతాల మల్లారెడ్డి కోకోన్వీనర్స్ గా దూస లక్ష్మి నారాయణ, సూర్ల రాజు, బండారి లక్ష్మణ్,లను. 45



వ డివిజన్ కన్వీనర్ గా సంగెమ్ వీర బ్రహ్మం కోకోన్వీనర్స్ గా ఓంప్రసాద్, తుమ్మ శ్రీనివాస్, జావీద్, అజీమ్ లను. ఆరెపల్లి 13 వ డివిజన్ కన్వీనర్ గా రామగిరి దామోదర్ కోకోన్వీనర్స్ గా బి. మల్లేశం, గౌరయ్య, శ్రీనివాస్ లను 11 వ డివిజన్ కన్వీనర్ గా సరోజన, కోకన్వీనర్ గా శ్రీనివాస రావు, బి. శ్రీనివాస్ గౌడ్ లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాట్లాడుతూ తెలంగాణ పునర్నిర్మాణం లో తెలంగాణ ఉద్యమ కారుల పాత్ర చాలా కీలకమైనదని ఏ ఆకాంక్షలకొరకు ఉద్యమం నిర్వహించారో, ఏ ఆకాంక్ష ల కొరకు ప్రాణ త్యాగాలు, శారీరక, ఆర్థిక శ్రమ ను దార పోసి తెలంగాణ ను సాధించుకొన్నారో అలాంటి తెలంగాణ ను పునర్నిర్మించుకోవాలని దీనికోసం టీ యూ జె ఏ సీ సభ్యులంతా కృషి చేయాలనీ సభ్యత్వ సంఖ్యను పెంచాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు బొత్తా వెంకట మల్లయ్య, ప్రధాన కార్యదర్శి దుర్గ మారుతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని సత్యనారాయణ గౌడ్, మహిళా అధ్యక్షురాలు మహిళా అధ్యక్షురాలు కవిత ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, వీరబ్రహ్మం, బండారి రఘు తరుణ్, సరోజన, పవన్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

# "స్థానిక ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్న యువత "

**-డిగ్రీలు చదివి ఎలాంటి ఉద్యోగ ఉపాధి లేకపోవడంతో స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని ఆలోచన**

సదాశివనగర్,నవంబర్17(తెలంగాణ పత్రిక):

స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే గ్రామాల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారుతున్నారు.అన్ని రాజకీయ పార్టీల్లోని యువకులు రాజకీయ నాయకులుగా...ప్రజాప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.సదాశివనగర్ మండలంలోని అన్ని గ్రామాల్లోని యువకులు స్థానిక ఎన్నికల పోరులో పోటీ చేసి తమ సత్తా ఏమిటో చూపించాలనే కుతూహలంతో ఉన్నారు.ఆయా రాజకీయ పార్టీల నుండి పార్టీ అభ్యర్థిగా గుర్తింపు కోసం నిరీక్షిస్తున్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో ఎక్కువ మంది యువకులు, పోటీ చేసేందుకు ఉబలాటపడుతున్నారు. చాలామంది యువకులు డిగ్రీలు చదివి ఎలాంటి ఉద్యోగ ఉపాధి లేకపోవడంతో స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని ఆలోచన చేస్తున్నారు.ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువకులు ఈ దఫా వచ్చిన



అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజకీయ లో రాణించాలని ఆశ పడుతున్నారు.రాజకీయ పార్టీలు సైతం యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి.దీంతో 30 నుంచి 40 సంవత్సరాల మధ్య యువకులు ప్రతి గ్రామంలో పోటీ చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.రాజకీయ పార్టీ నాయకులు 60 సంవత్సరాలు దాటిన వారికి స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు టికెట్లు ఇవ్వడానికి మొగ్గు చూపడం లేదు.యువకులు రాజకీయాల్లోకి వస్తే 30 సంవత్సరాల పాటు స్థానికంగా ఉండి పార్టీలను పట్టుకొని ఉంటారని రాజకీయ పార్టీలో ఆలోచన.ఈసారి రాజకీయ పార్టీలు స్థానిక ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో యువకులకు పార్టీ టికెట్లు ఇచ్చి పోటీలో ఉంచే అవకాశం ఉంది.యువకులు పరిషత్ ఎన్నికలైన ఎంపీటీసీ, జడ్.పి.టీ.సీలకే కాకుండా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు యువత పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు.ఈ సారి జరగబోయే..పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్,బీజేపీ ప్రధాన రాజకీయ పార్టీల్లో యువత కు ఏ పార్టీ అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది..అనేది ఆసక్తిగా మారింది.ఈసారి జరిగే ఎన్నికల్లో ఎక్కువ మంది యువకులు పోటీ చేసేందుకు ఉబలాటపడుతున్నారు.చాలామంది యువకులు డిగ్రీలు చదివి ఎలాంటి ఉద్యోగ ఉపాధి లేకపోవడంతో స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని ఆలోచన చేస్తున్నారు.ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువకులు ఈ దఫా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజకీయలో రాణించాలని ఆశ పడుతున్నారు.

# " రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన!

సదాశివనగర్, నవంబర్17(తెలంగాణ పత్రిక):

: ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు,ప్రజలు,విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సహాయక మోటార్ అధికారిలు మధుకర్,స్నిగ్ధ,ఇర్షద్ సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా సదాశివనగర్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సింగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ హెల్మెట్లేకుండా ప్రయాణించడం,డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం,మద్యం సేవించి వాహనం నడపడం,సీటు




బెల్టు ఉపయోగించకపోవడం,మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు.ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు.మాదక ద్రవ్యాలు మానసిక,శారీరక ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలు అని,ఇవి యువతను చెడు మార్గంలో నడిపిస్తాయని,చదువులో వెనుకబడేలా చేస్తాయన్నారు. భవిష్యత్తును నాశనం చేస్తాయని వివరించారు.కాబట్టి విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.వీటికి అలవాటు పడిన విద్యార్థులు,యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల,విద్యార్థులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల సాధనలో ముఖ్యమంత్రి వైఖరి ఏమిటి?

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 తెలంగాణ పత్రిక

స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల సాధనకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రోడ్ మ్యాప్ ని స్పష్టం చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేసినారు. హరిత కాకతీయ హోటల్ లో బీసీ రిజర్వేషన్ల కి సంబంధించి ముఖ్యమంత్రి కి లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు, సవరణ బిల్లు, జీవో లాంటి అన్ని ప్రయత్నాలు విఫలమైనందు వలన రిజర్వేషన్ల సాధనకి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను బలహీన వర్గాలకి తెలియజేయాలని డిమాండ్ చేసినారు. రిజర్వేషన్ల సాధనకు ఎదురవుతున్న అడ్డంకులను వాటిని అధిగమించటానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను, కేంద్ర ప్రభుత్వ సహకారానికి సంబంధించిన అన్ని అంశాలను ముఖ్యమంత్రికి లేఖ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేసినప్పుడే రిజర్వేషన్లు సాధించగలుగుతాం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల సాధనకి కేంద్రంతో సంప్రదింపులు ప్రారంభించాలని అభిప్రాయబడినారు. డిసెంబర్ 1 నుండి పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్నాయి కాబట్టి రిజర్వేషన్ల సాధనకి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి రిజర్వేషన్ల అంశాన్ని పార్లమెంట్ లో లేవనెత్తటంతో పాటు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో రిజర్వేషన్లకు సంబంధించి ప్రైవేట్



బిల్లు కూడా పెట్టాలని డిమాండ్ చేసినారు. రిజర్వేషన్లతో పాటు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన అన్ని హామీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి అలాగే సంచార జాతుల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి లేఖలో విజ్ఞప్తి చేసినారు. బీహార్ ఎన్నికలలో ఈబీసీ ఓట్లతో బిజెపి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీసీల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాయి కాబట్టి స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పనకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రిజర్వేషన్లు సాధించాలని అభిప్రాయపడినారు. రిజర్వేషన్ల సాధనకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయటం ద్వారా రిజర్వేషన్లు సాధించగలుగుతామని అభిప్రాయపడినారు. చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించకుండా స్థానిక సంస్థలలో బీసీలకి పార్టీ పరమైన రిజర్వేషన్లు ఇస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయటమంటే మరొకసారి బీసీలను మోసం చేసినట్లుగానే భావించాలని అభిప్రాయపడినారు.

ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు దారబోయిన సతీష్, నూతన కంటి ఆనందం, బుట్టి శ్యామ్ యాదవ్, ఎదునూరి రాజమౌళి, సోమిడి అంజన్ రావు, చిన్నాల యశ్వంత్ యాదవ్, డాక్టర్ పాలడుగుల సురేందర్, దాడబోయిన శ్రీనివాస్, డాక్టర్ రమేష్, కేడల ప్రసాద్, ధర్మపురి రామారావు, వేణు చారి, వినయ్ చారి, డేనియల్, కుమార్ గాడ్గే, విజయ్ కుమార్, కృష్ణ కుమార్ మల్లేశం అనిల్ వంగపండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# పటాన్‌చేరు లో సిపిఐ శతజయంతి ప్రచార జాతా ఘనారంభం



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 17 తెలంగాణ పత్రిక

పటాన్‌చేరు పట్టణంలో సిపిఐ శతజయంతి ప్రచార జాతా సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి జాతాకు ప్రారంభం పలికారూ సిపిఐ నాయకులు. డిసెంబర్ 26న జరగనున్న శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ, బాసర నుండి ఖమ్మం వరకు నవంబర్ 15 నుంచి 24 వరకు సిపిఐ భారీ ప్రచార జాతా కొనసాగుతుందని పేర్కొన్నారు. 1925లో ఆవిర్భవించిన సిపిఐ, స్వాతంత్ర్య సమరం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం వరకు ప్రజా ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిందని ఆమె గుర్తుచేశారు. కార్మిక–రైతు–గిరిజన హక్కుల కోసం పార్టీ చేపట్టిన పోరాటాలు, భూసంస్కరణలు, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం వంటి అనేక ప్రజా సంస్కరణల్లో సిపిఐ ప్రత్యేక పాత్ర ఉందని నాయకులు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వామపక్ష బలపడటమే ప్రజాస్వామ్య పరిరక్షణకు అవసరమని అన్నారు. శతజయంతి ముగింపు సభకు ఖమ్మం నగరమే వేదిక కాగా, దేశవ్యాప్తంగా మరియు విదేశాల నుంచి వేలాది మంది ప్రజలు, నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి నరేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# 6వ వార్డ్ మాజీ వార్డ్ సభ్యులు జట్గొండ మహాదేవి 8వ వర్ధంతి సందర్భంగా



సంగారెడ్డి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించడం జరిగింది అదేవిధంగా 8వ వర్ధంతి సందర్భంగా 8 సిమెంట్ చేర్లు ఏర్పాటు చేయడం జరిగింది వివిధ గ్రామాల చౌరస్తాలో గంగ్వార్ చౌరస్తా హద్నూర్ ఇ రోడ్ ముంగి చౌరస్తా మిర్జాపూర్( ఎన్ ) ఇ రోడ్ న్యాల్కల్ మడివల్ చౌరస్తా చినిగేపల్లి ఇబ్రహీంపూర్ చౌరస్తా చాల్కి చౌరస్తా మల్గి చౌరస్తా లలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బడక రాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బ్రిడ్జికి మరమ్మతులు చేయించాలని ప్రజావాణిలో వినతి పత్రం



జన్నారం మండల ప్రతినిధి నవంబర్17(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ధర్మారం–లింగాయపల్లి కూడలి వద్ద కూలిపోయిన బ్రిడ్జికి మరమ్మతులు చేయించాలని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు పందిరి మనీష్ కోరారు. సోమవారం జన్నారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరిగిన ప్రజావాణిలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి ఆయన వినతి పత్రం సమర్పించారు. లింగాయపల్లి కూడలి వద్ద ఉన్న కెనాల్ బ్రిడ్జి ఒకవైపు కూలిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే, తక్షణమే మరమ్మతులు చేయించాలని ఆయన కోరారు.



# ప్రజావాణిలో సమస్యలు తీరే దారేది




**భీమారం ,నవంబర్ 17, తెలంగాణ పత్రిక:**

భీమారం మండల ప్రజల సమస్యలను ప్రతిఫలించాల్సిన ప్రజావాణి అధికార ప్రతినిధుల నిర్లక్ష్యంతో నిర్వీర్యం అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు గ్రామీణ సమస్య ల కోసం వినతి పత్రం ఇచ్చిన వాటిని పట్టించుకోక పోవడం వల్ల ఎవరు ఈ ప్రజావాణి కి రావడం లేదని ప్రజలు అంటున్నారు. భీమారం లో ఎం పి ఓ, వ్యవస్థ సరిగా లేక గ్రామ వ్యవస్థ అభివృద్ధికి నోచుకోవడం లేదు. అదేవిదంగా సంవత్సరం కాలంగా ప్రజావాణిలో ఆర్ అండ్ బి వాళ్ళు పాల్గొనకపోవడం దురదృష్టం అని, ప్రజలు అన్నారు. పంచాయతీలలో, ప్రజా స్వరాన్ని వినాల్సిన బాధ్యత ఉన్నవారు స్పందించకపోవడంతో "ప్రజావాణి నిర్వీర్యం అవుతున్నదా?" అనే ప్రశ్న స్థానిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వరం బలహీనపడితే సామాజిక అభివృద్ధి పెనుముప్పులో పడుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# సమయపాలన పాటించని అధికారులు



**భీమారం, నవంబర్ 17, తెలంగాణ పత్రిక:**

భీమారం మండల కేంద్రంలో సోమవారం రోజున జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం సమయానికి ఎవరూ లేక ఖాళీగా దర్శనమిచ్చిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజల సమస్యలు తీర్చేటటువంటి అధికారులు సమయానికి రాక పొగ ఖాళీగా దర్శనం ఇవ్వడంతో ఆవేదన వ్యక్తం చేసి అభివృద్ధి అనేది అధికారుల చేతుల్లో ఉంటుందని వాళ్ళు సరిగా సమయపాలన పాటించకపోవడం వల్ల అది కుంటుపడుతుందని ఆరోపించారు.

# తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మెగారెడ్డి



**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ 17 నవంబర్ 2025**

సోమవారం మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో 15 రోజులపాటు మంచినీళ్ళ బోరులు ఎర్రగడ్డ మోటార్, బరెడ్డి కుంట కాడ మంచినీళ్ళ బోరు ఈ రెండు బోర్లు కాలిపోవడం జరిగింది. గ్రామంలో మంచినీటికి తీవ్ర ఇబ్బందులకు కావడం జరిగింది ఇట్టి విషయాన్ని వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి దృష్టికి తీసుకపోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ పంచాయతీ రాజు డిపిఓ కు, జిల్లా అధికారులతో శాసనసభ్యులు మెగా రెడ్డి మాట్లాడడం జరిగింది. ప్రజలకు మంచినీటి సమస్య వెంటనే తీర్చాల్సిందిగా గౌరవ శాసనసభ్యులు జిల్లా అధికారుల ఆదేశించడం జరిగింది. ఎర్రగడ్డ మోటార్ బరెడ్డి కుంట కాడి మంచినీళ్ల మోటార్ రెండు పీకి వెంటనే రిపేర్ చేయించి మంచినీళ్ల సమస్య గ్రామంలో తీర్చినారు. శాసనసభ్యులు మెగా రెడ్డికి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ ఎక్స్ ఎంపిటిసి వెంకటయ్య నాయుడు, గ్రామపంచాయతీ సభ్యులు, మెకానిక్ బిచ్చన్న నాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది.

# భరతమాత ముద్దుబిడ్డ తెలంగాణలక్ష్మీ కాంతారా

**అక్కంపేట మండల్. తెలంగాణ పత్రిక. 17**



భారతమాత ముద్దుబిడ్డ తెలంగాణ శ్రీ కీర్తన లక్ష్మి సాధన కోసం అలుపెరుగని కృషి చేసిన యోధులు మాజీ రాష్ట్ర మంత్రివర్యులు మాజీ రాజ్యసభ సభ్యులు పేద వర్గాల పెన్నిధి మాన్యులు శ్రీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి మాలోతు బీలు నాయక్ అక్కన్నపేట బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు మండల జనరల్ సెక్రెటరీ ఇసంపల్లి రవీందర్ హుస్నాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ భూక్య లక్ష్మణ్ నాయక్ కేశనాయక్ తండ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.

# నూనెగూడెం గ్రామాభివృద్ధికై నిధులు మంజూరు చేయాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు**

**గుండాల, తెలంగాణా పత్రిక ప్రతినిధి :**



నియోజకవర్గంలోనే అత్యంత వెనుకబడిన నూనెగూడెం గ్రామాభివృద్ధికై ప్రతియేటా కోటి రూపాయల చొప్పున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు.సిపిఎం జిల్లా కమిటీ పిలుపు మేరకు గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ వృద్ధాప్య,వికలాంగులు,వితంతువులు,కల్లుగీత కార్మికులకు ఆసరా పిఛన్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు గ్రామ సభలో ఎంపిక చేయకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని విమర్శించారు.గ్రామ పంచాయతీ ఏర్పడి 50 సంవత్సరాలు దాటినా పాలకులు చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేకపోయారని ఆరోపించారు.గ్రామ మహిళలు కనీసం ఉచిత బస్సు సౌఖర్యానికి నోచుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.డెబ్బై ఏండ్ల పాలనలో వరుసగా ఏర్పడ్డ ప్రభుత్వాలు గ్రామంలో సాగునీటి కాలువలు పూర్తి కాలేదు.ఫ్లోరిన్ రహిత త్రాగునీటికై కృష్ణా జలాలకు ప్రత్యేక వాటర్ ట్యాంక్, పాఠశాలలో సరైన తరగతి గదులు,అంగన్వాడీ, కమ్యూనిటీ భవనములు నిర్మించలేదు.గ్రామాభివృద్ధికై స్థానిక ఎమ్మెల్యే,పార్లమెంట్ సభ్యులు ప్రతియేటా రూ. కోటి రూపాయలు కేటాయించి రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.అన్ని రంగాల్లో మరింత అభివృద్ధికి చొరవ చూపించాలని గ్రామ ప్రజల తరపున మద్దెపురం రాజు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి తూనం సైదులు,పుల్లయ్య,మల్లయ్య,దుర్గమ్మ పాల్గొన్నారు.

# ఆదర్శం పడొద్దు అండగా ఉంటాము

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) నవంబర్ 17**



నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమత్తం 5000 వేల రూపాయలు.అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్ అధ్యర్యంలో వీరభద్రవరం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా గత సంవత్సరం క్రితం తండ్రి ని కోల్పోయి అనాధలైన ముగ్గురి పిల్లలో చిన్న అమ్మాయి సొలం అనన్య వయసు 12 సంవత్సరములు జీవితకాలపు వ్యాది షుగరు తో బాధపడుతున్న నిరుపేద %ూ% కుటుంబనికి.హాస్పిటల్ ఖర్చుల నమిత్తం సొలం అనున్యలి కుటుంబానికి సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద 5000 వేల రూపాయలు. అందజేసి.నిరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరు ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు.సోలం సుధాకర్, సొలం ఓంపతి .పోడెం సురేష్. మాటూరి వెంకటేష్. సొలం సతీష్. మాటూరి వెంకటేష్. బంద రాము. గగ్గురి రమేష్. బట్ట నారాయణ. దర్రాజు దామోదర్.బట్ట శేఖర్. సొలం చంటి. పూణెం రాజేష్. బట్ట నాగేస్. బట్ట శ్రీనివాసరావు. కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, పుణ్యం లక్ష్మణరావు. బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు.దర్రాజు గురుమూర్తి. చిదెం ఋుషశ్వర్రావు. మడకం నాని.మంచెర్ల నరేష.బట్ట పురుషోత్తం. బంద శ్రీకాంత్. చారి. కొప్పుల ప్రసాద్.మంచర్ల అబ్బరాజు. కుంట సందీప్. బంధ సాంబం. కుంట సంపత్. కొంగురి శాసంత్. కంటం ప్రణయ్. లంజపల్లి చంటిబాబు. గుద్దేటి చరణ్.ఇండ్ల శివకుమార్. గద్దల ధనుంజయ్. కట్టం అభిషేక్. గుద్దేటి అరుణ్. మంచర్ల పురుషోత్తం. మాంచెర్ల రాంబాబు. మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## గ్రేస్ వృద్ధాశ్రమాన్ని సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతిబి సౌజన్య తనకి నిర్వహించడం జరిగినది

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి భవాని చంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈరోజు గ్రేస్ వృద్ధాశ్రమాన్ని సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతిబి సౌజన్య తనకి నిర్వహించడం జరిగినది**

**సంగారెడ్డి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి...**



గ్రేస్ వృద్ధాశ్రమన్ని సందర్శన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు గ్రేస్ వృద్ధాశ్రమన్ని, సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు గారు తనికి నిర్వహించటం జరిగినది. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు, వృద్దులు, గ్రేస్ వృద్ధాశ్రమమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మానవతా విలువలు, సేవాభావం పెంపొందాలి: ఎంపీడీవో శశికళ

**ఇల్లంతకుంట, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)**





విద్యార్థుల్లో మానవతా విలువలు, సేవాభావం, సామాజిక స్పృహ పెంపొందిస్తూ సమాజానికి ఉపయోగకరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరమున్నదని ఎంపీడీవో శశికళ అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్జీపూర్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి విద్యార్థులకు 10 వేల విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. హరికృష్ణా రెడ్డి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుండటం ప్రశంసనీయం అని ఎంపీడీవో పేర్కొన్నారు. ఇలాంటి సేవాభావం ఉన్న వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్లు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పటికీ, పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించడం ఆశ్చర్యకరమని ఆమె అభిప్రాయపడ్డారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా డిజిటల్ విధానంలో బోధన జరుగుతోందని చెప్పారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయుడు కె. స్వామిరెడ్డి మాట్లాడుతూ, సేవాతత్పరత కలిగిన ఉపాధ్యాయుడు హరికృష్ణా రెడ్డి మా పాఠశాలలో ఉండటం గర్వకారణం అన్నారు. క్రీడా దుస్తులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ దేశెట్టి పద్మ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం అన్నపూర్ణ, ఉపాధ్యాయులు అరుణ, అనురాధ, రాజిరెడ్డి, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# హడావుడి చేశారు ఆచరణ మరిచారు

**ఓదెల నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)**



ఓదల నుండి కనగర్తికి వెళ్లే రహదారి ఓదెల ఓర్రెగడ్డ సమీపంలో గత కొన్ని రోజుల కింద వరద కాలువ మీద కట్టిన కల్వర్టు కూలిపోవడంతో ప్రమాదం తప్పిన విషయం తెలిసిందే ఆ విషయంపై వివిధ పత్రికల్లో వచ్చిన కథనాల కు స్పందించి న నాయకులు కల్వర్టును సందర్శించి హడావిడి చేసి ఆచరణ మాత్రం మార్చారు. వెంటనే దాన్ని సందర్శించి దాన్ని కొలతలు తీసి అధికారులకు పంపించామని అధికారులు వెంటనే స్పందించి నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినట్టు గుర్తు ఈన్ని రోజులు గడుస్తున్న ఎందుకు పనులు జరగడం లేదని పలువు విమర్శిస్తున్నారు నిత్యం వందలాది వాహనాలు ఇదే రోడ్డుపై ప్రయాణం చేస్తూ ఉంటారని అదే కాకుండా. ఓదెల ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు విద్యార్థులు రైతులు ఇదే ప్రధాన రహదారి. ఏదైనా ప్రమాదం జరుగుతునే తప్ప దీనిపై చర్యలు తీసుకోరని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . గత కొద్ది రోజుల క్రితం ఒక కారు తెలియకుండా అచ్చి అందులో ఇరుక్కుపోయిందని అదృష్టవశాస్తు ఎలాంటి ప్రమాదం జరగకపోవడం ఊపిరి పీల్చుకోవడం జరిగిందని సమాచారం అప్పటినుండి దానిపై ఎవరు ఇప్పటివరకు ఈ వర్ధకాలువ పై కూలిన బ్రిడ్జిని పట్టించుకున్న నాథుడే లేదని. పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతులు వరి కోతలు మొదలవడంతో అనేక వాహనాలు హార్వెస్టర్లు ట్రాక్టర్లు వరి ధాన్యం. తరలించే విషయంలో ఇబ్బందికరంగా మారిందని ఏదైనా పెద్ద ప్రమాదం సంభవిస్తేనే వీళ్ళకు మళ్ళీ సమస్య .గుర్తుకు వస్తది. అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాత్రి అనక పగలనకా అనేక వాహనాలు వస్తున్నాయని దానిపై ముల్లకంప చెత్తాచెదారం వేసి చేతులు తెలుపుకోవడం జరిగిందని వెంటనే అదికాదు స్పందించి దీన్ని శాశ్వత నిర్మాణం చేయాలని రైతులు ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు

# ఇనుగుర్తికి బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐ

-ఏఎస్ఐ సర్వేశ్వరరావు సేవలు మరువలేనివి.
ఎస్ఐ రాజ్ కుమార్
-అతి తక్కువ సమయంలో ఎనలేని సేవలు అందించారు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-




మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ సర్వేశ్వరరావు, అతితక్కువ కాలంలోనే తమదైన శైలిలో సేవలు అందించారని ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. డిపార్ట్ మెంట్ లో బదిలీలలో భాగంగా కొత్తగూడ పిఎస్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ సర్వేశ్వరరావు ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా, పోలీస్ స్టేషన్ సిబ్బంది అంతా ఆయనను సత్కరించి, తను చేసిన సేవలను గుర్తు చేసుకుని ఘనంగా వీడ్కోలు పలికారు. అందించిన సేవలు, నేర్పించిన పాఠాలు, పంచుకున్న ఆనందాలను తలుచుకుంటూ, వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారితో ప్రయాణం ప్రారంభమైనప్పుడు వారు ఎంతో ఉత్సాహంతో, నూతన ఆలోచనలతో ముందుకు తీసుకెళ్లారని అన్నారు. మేము వారితో కలిసి పని చేసినప్పుడు, వారు మాకు ఎన్నో మంచి విషయాలను నేర్పించారు. వారిలోని సహనశీలత, నిబద్ధత, అలాగే ఆప్యాయత ఎప్పటికీ అలాగే గుర్తుండి పోతాయి. మేము వారితో పంచుకున్న మధురమైన జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేమని, భవిష్యత్తులో మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధించాలని, మీరు ఎంచుకున్న మార్గంలో మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. మరోసారి, మీకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీరు ఎక్కడ ఉన్నా సంతోషం గా ఉండాలని, ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్, సిబ్బంది శాలువాతో ఏఎస్ఐ సర్వేశ్వర రావును సన్మానించారు.

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఉపాధి కల్పన..

-ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి...

తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి నవంబర్ 17



సుంకిరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 300 మంది వరకు మహిళలకు ఉద్యోగా అవకాశాలు కల్పించడం జరిగిందని వారు అన్నారు.ఇటీవల జరిగిన ఇంటర్వ్యూల ప్రక్రియ ద్వారా మరో 71 మంది మహిళలు ఉద్యోగంలో చేరడం జరిగింది అని తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మహిళలు ఉద్యోగాల్లో చేరుతున్న సందర్భంగా కంపెనీని సందర్శించిన.ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఉద్యోగ అవకాశాలు పొందిన మహిళకు తన అభినందలు తెలియజేస్తున్నానని, మహిళలు ఉద్యోగాలు చేయడం వలన కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై, పిల్లల చదువు,వైద్య,గృహ అవసరాలపై భారం తగ్గుతుంది, ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ పరిస్థితులను నిర్ణయించడంలో మహిళలు కీలకపాత్ర పోషించగలు గుతున్నారు, సమాజంలో మరింత గౌరవం,గుర్తింపు లభిస్తోంది,ఒక మహిళ ఉద్యోగంలో చేరడం అంటే,ఆమె ఒక్కరే కాదు,ఒక కుటుంబం మొత్తానికి గొప్ప ఆర్థిక భరోసా ఇస్తున్నట్టు అని ఆయన అన్నారు.ఇటీవల వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంతో పాటు కల్వకుర్తి మరియు ఆమనగల్ మండలాల నుండి 71 మంది మహిళలు ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తి చేసుకుని ఉద్యోగాలలో చేరారు అని,ఇప్పటికే 300 మంది వరకు ఉద్యోగాల్లో చేరి విజయవంతంగా ముందుకు వెళు తున్నారని, ఇంత మంది మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని,ఇలాంటి కార్యక్రమాలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముందు ముందు ఇంకా కొనసాగిస్తామని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్,శ్రీపతి,కళ్యాణ్ పాటు తదితరులు ఉన్నారు.

# పల్లెల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

గంగాధర నవంబర్ 17 (తెలంగాణ పత్రిక) :



చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.1.15 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి, పూర్తయిన పనులను ప్రారంభించారు. గట్టుభూత్కూరులో రూ.20 లక్షలతో, గంగాధరలో మరో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్ర భవనాలకు, వెంకంపల్లిలో రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, అలాగే రూ.5 లక్షలతో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. తదుపరి గంగాధరలో రూ.44 లక్షలు, మధురానగర్‌లో రూ.11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తులకు రూ.11 లక్షలు, సబ్‌డివిజన్ కార్యాలయ కాంపౌండ్ వాల్‌కు రూ.5 లక్షలు, బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి రూ.5 లక్షలు, అంబేద్కర్ సంఘ భవనంలో సీసీ ప్లాట్‌ఫామ్ కోసం మరో రూ.5 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ పల్లెల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సత్యం అన్నారు. చొప్పదండి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇప్పటికే మంజూరు చేయించామని గుర్తుచేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు వల్ల ప్రభావితులైన నిర్వాసితులకు రూ.23.50 కోట్లు అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ నాయకులు%-%కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెబ్బేరు అయ్యప్ప స్వాముల పేటైతుళ్ళి భక్తులను ఆకట్టుకున్న శోభాయాత్ర





తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 17:

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం 14వ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అష్టాభిషేకాలతో అభిషేకాలు చేసి, దేవాలయ మండపం భక్తుల నినాదాలతో మార్మోగింది. పూజా కార్యక్రమం అనంతరం ఉత్సవ విగ్రహంతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అంగరంగ వైభవంగా శోభాయాత్రను నిర్వహించారు. శోభాయాత్ర సుభాష్ చౌరస్తా వద్దకు చేరుకోగానే అయ్యప్ప మాళికలు, మేళతాళాలు, భజన గోష్ఠులతో వాతావరణం నీరాజనంగా మారింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఎరిమేలిలో 'పేటైతుళ్ళి' ఎలా ఆడుతారో అదే విధంగా స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద అయ్యప్ప భక్తులు పేటైతుళ్ళి ఆడి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించారు. అనంతరం శోభాయాత్ర కృష్ణానది తీరంలోని పంబ(కృష్ణా) ఆరాట్ ఘాట్‌కు చేరి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల



భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు శ్రీ రాజ్ దేశ్ పాండే గురుస్వామి, వారి శిష్యబృందం, పెబ్బేరు అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## లంబాడీలను మోసం చేసే ప్రయత్నం...

-ఎస్టీ సెల్ నాయకుడు ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు మల్లేష్ నాయక్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 17



కడ్తాల్ మండలంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు, ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు మల్లేష్ నాయక్ మాట్లాడుతూ బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే కుట్రపూరిత ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ,మాజీ మంత్రి రవీందర్ నాయక్ పిలుపు మేరకు ఢిల్లీలో తమ గళం విపేందుకు ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం అని మల్లేష్ నాయక్ అన్నారు.అదే విధంగా, సోదరులుగా సమానులైన ఆదివాసులు మరియు బంజారా సమాజాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్న ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపు రావు , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అండ్ కో. వంటి వ్యక్తుల పై రాయకుండా చర్యలకు శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమాధానం ఇవ్వడానికి ఈ కార్యక్రమంలో పాల్గొనబడడం జరుగుతుంది అన్నారు.

## పోతిరెడ్డిపల్లి లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

నవంబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి లో వోల్టేజ్ సమస్యను అధికమించడానికి విద్యుత్ శాఖ అధికారులు నూతన ట్రాన్స్ఫార్మర్ను బిగించారు. పాత ట్రాన్స్ఫర్ లో వోల్టేజ్ ని తట్టుకోలేక తరచుగా విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇకపై ఈ సమస్యలు ఉండవని నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేసి అధికారులు సిబ్బందికి గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటాయి కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలు కొంచెం ఓపికతో ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అప్పుడప్పుడు కావాలంటే ట్రాన్స్ఫర్ ఆలు లేనియెడల ఏం చేయలేని పరిస్థితిలో ఉంటామని ట్రాన్స్ఫారాలు రాగానే పని మొదలుపెట్టి ఒకటే రోజులో చేసేస్తామని అధికారులు తెలిపారు.

## యన్నం వెంకట్రావు చిత్రపటానికి నివాళులర్పించిన డా. కోట రాంబాబు



(తెలంగాణ పత్రిక నవంబర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మధిర మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి యన్నం వెంకటరావు అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం పొందగా వారి దశదిన కర్మకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కటికల సీతారాం రెడ్డి, మందడపు శ్రీను, కన్నెబోయిన సీతారామయ్య, కోట డేవిడ్, చిలకా సత్యం, మేకల రమేష్, గుండ్ల రత్నబాబు, నంద్యాల మాధవరావు, బత్తినేని శ్రీనివాసరావు, నాగభూషణరావు, పోతినేని కోటేశ్వరరావు, వెంపాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్య మండలి జిల్లా మహా సభలు...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 17

నాగర్ కర్నూలు జిల్లా ప్రజానాట్య మండలి జిల్లా మహాసభలు కల్వకుర్తి పట్టణం లో యూ టి ఎఫ్ భవన్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రజానాట్య మండలి ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింహ హాజరై , మాట్లాడుతూ.. ప్రజానాట్య మండలి ప్రజల చైతన్యం కోసం ఎన్నో కళారూపాలు రాసి, ప్రదర్శనలు ఇచ్చి ప్రజలలో భాగమై పనిచేస్తుందని అన్నారు.ప్రజా కళాకారుడు అందెశ్రీ కి ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి కాక%శీ% ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను, అపోహలను తొలగించి విజ్ఞానవంతులుగా మార్చాల్సిన బాధ్యత కళాకారులుగా మనపై ఉందని అన్నారు.యువత మద్యానికి,చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలని అన్నారు.నూతన కమిటీ ఎన్నిక.జిల్లా అధ్యక్షులు - నల్లవెల్లి .వెంకటేష్ ప్రధాన కార్యదర్శి రాసమల్ల లక్ష్మయ్య గౌరవ అధ్యక్షులు జగన్ఉపాధ్యక్షులు.నిరంజన్, మురళి, విజయ్., రవి సహాయ కార్యదర్శులు.లక్ష్మమ్మ, రాము,రాఘవ, బాబు, భీం రాజు. సభ్యులుగా. సరస్వతి, సుధాకర్,సత్యం,శ్రీను,మల్లేష్, లక్ష్మణ్, రామచంద్రయ్య, పాలది రేణుక.తదితరులు ఉన్నారు.

## పాత పాల్వంచ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా కార్తీక సోమవారం సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు నిర్వహించిన

-పూజల్లో పాల్గొన్న,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల దంపతులు



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కార్తీక మాసం,చివరి సోమవారం సందర్భంగా వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం, పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన పూజారి కందాల సింహాద్రి,ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు.సుమారు 40 దంపతులు పీటల మీద కూర్చొని వ్రతం ఆచరించారు. ఈ పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,సతీమణి విమలాదేవి, దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు కిలారి సుజాత,సత్యవతి,సావిత్రి,అన్నపూర్ణ,లోగాని,విజయ,రాణి,కళావతి,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,వై,వెంకటేశ్వరరావు,పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని రాములు తండా గ్రామ పంచాయతీ సిబ్బంది, వాటర్ మ్యాన్ గూగులోత్ బాలు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా, అదేవిధంగా ఫుల్ సింగ్ తండాలో భూక్య బాగి చనిపోగా విషయాన్ని తెలుసుకుని వారిరువురి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మనోధైర్యం నింపిన, రాములు తండా గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాదావత్ రమేష్ నాయక్. తదానంతరం వారిరువురి ఒక్కొక్క కుటుంబానికి, 50 కేజీల బియ్యంతో పాటు, ఆర్థిక సహాయం కూడా అందజేసారు. వారితో పాటు టిఆర్ఎస్ నాయకులు భూక్య సుధాకర్, బాలు, ఇనుముల దేవేందర్, సముద్రాల సాయిలు, భూక్య గవాస్కర్, గూగులోత్ వెంకన్న, ధర్మసోత్ సుమన్, వీరన్న, గౌసు, హరి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రై ఫ్రూట్స్ తో సంపూర్ణ ఆరోగ్యం

– మెదక్ ఎంపీ రఘునందన్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

డ్రై ఫ్రూట్స్ తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. సోమవారం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన డ్రై ఫ్రూట్ హౌస్ షాపును ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రస్తుతం తింటున్న ఆహార పదార్థాలు రసాయనిక ఎరువులతో మిళితమై ఉంటున్నాయని, తద్వారా శరీరానికి కావలసిన సరియైన పోషకాలు లభించడం లేదన్నారు. అందుకుగాను ప్రతి ఒక్కరూ డ్రై ఫ్రూట్స్ వినియోగించి ఆరోగ్య సమతుల్యతను కాపాడుకోవడం ఎంతో అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ డ్రై ఫ్రూట్ హౌస్ బ్రాంచీలు భారతదేశంలో 220 పైగా ఉన్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యంత నాణ్యమైన డ్రైఫ్రూట్లను అందిస్తున్న ఏకైక సంస్థగా తెలిపారు బెంగళూరు, పూణే ,హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ , కోయంబత్తూర్ , అహ్మదాబాద్ , మొహాలి, బళ్లారి, కర్నూల్ వంటి ప్రాంతాల్లో దేశవ్యాప్తంగా 200 పైగా బ్రాంచీలు ఉన్నట్లు డ్రై ఫ్రూట్ హౌస్ నిర్వాహకులు తెలిపారు.

## రాజ్ మహమ్మద్ జాన్ బీ మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





-మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న,ఎంపీఓ పి కే ఏం, ఖాన్, ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఎండి రజాక్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో రాజ మహమ్మద్ జాన్బీ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంలో రజాక్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిప్పనపల్లి పంచాయతీ లోని అహ్మద్ నగర్,వెంకటాపురం, తిప్పనపల్లి గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. శాస్త్ర చికిత్స అవసరమైన 15 మంది రోగులకు కంటి శాస్త్ర చికిత్స చేసేందుకు వెంటనే తమ వాహనంలో ఖమ్మం లోని మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా 2000 రూపాయలు విలువచేసే ఉచిత ఫ్యామిలీ ప్రివిలైజ్ కూపన్లను ఉచితంగా గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పీకే ఎం ఖాన్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ట్రస్ట్ చర్మన్ పాషా జునేద్,ఐ ఎన్ టి యు సి సభ్యులు కొమరయ్య, ఎస్కే గౌస్, సీతారామరాజు, మహేష్, రజాక్,వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ సిహెచ్ శివ నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ధరావత్ రామారావు, మచ్చా కుమార్, జాకీర్ హుస్సేన్, యాకూబాలి, ఆకుల రాంబాబు, హాస్పిటల్స్ సిబ్బంది దేవేందర్, పాషా పాల్గొన్నారు.

## ఆర్ డి ఓ రామ్మూర్తి కి పత్తి కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

హుస్నాబాద్ . తెలంగాణ పత్రిక.17.

పత్తి కొనుగోళ్లలో సి సి ఐ కొనుగోలు కేంద్రం లో రైతులకు అనేక నిబంధన లు పెట్టడం వలన పత్తి రైతులు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోళ్ల లో కొన్ని నిబంధనలు సవరించి పత్తిని అమ్ముకునే విధంగా ప్రభుత్వం చూడాలని కోరుతూ ఈ రోజున హుస్నాబాద్ ఆర్ డి ఓ రామూర్తి గారికి బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. పత్తి కొనుగోలు సి సి ఐ కొనుగోలు కేంద్రం లో ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.. పత్తి కొనుగోళ్ల లో సి సి ఐ అధికారులు పెట్టె అనేక కొరివి వలనే రైతులు నష్టపోతున్నారు. పత్తి కొనుగోళ్ల ను ప్రభుత్వం పట్టించుకోవాలి బిఆర్యస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి.... పత్తి రైతులు కష్ట నష్టాలను



ఓర్చుకోని అనేక పెట్టుబడులు పెట్టి కొద్ది మేరకు పందులు చేతికి వచ్చిన పత్తి పంటను అమ్ముకుందాం అని సి సి ఐ కొనుగోలు కేంద్రానికి రైతులు వెళ్ళితే సి సి ఐ అధికారులు అనేక నిబంధన లు పెట్టడం వలన రైతులను అనేక ఇబ్బందులు పడుతున్నారు వాతావరణం పరిస్థితిల మార్పుల వలన తేమ శాతం రావడం కష్టంగా మారుతుంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరోపక్క ఎకరానికి ఏడు కింటాళ్ల వరకే కొనుగోలు చేస్తాం అని నిబంధనలు పెట్టుతున్నారు అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి స్తాయి లో పత్తి పంటను ఆన్ లైన్ లో నమోదు చేయక పోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు హుస్నాబాద్ లో పత్తి మిల్లు లో సి సి ఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసి నెల రోజుల గడిచిన రెండు వేల కింటల్ పత్తి కుడా కొనుగోలు చేయలేదు సి సి సి అధికారులు అనేక పెట్టె నిబంధనలు పెట్టడం వలన రైతులు పత్తి ని అమ్ముకోవడానికి ఇబ్బందు లు పడడం వలన రైతుల అవసరానికి ప్రవేట్ పత్తి వ్యాపారుల దగ్గర వెళ్లి పత్తిని అమ్ముకుంటే తక్కువ ధరలు పెట్టుతు రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారు రైతులకు మేలు చేస్తున్నాం ప్రభుత్వలు గొప్పలు చెప్పుకోవడానికి తప్ప రైతులను ఆదుకొనే పరిస్థితి లేదు కనీసం ఇప్పటికై ప్రభుత్వాలు పట్టించుకోని రైతులను రైతులు కోరుతున్నారు..

# నవజాత శిశువులపై ప్రత్యేక దృష్టి పెట్టండి







పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితులపై వైద్యులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనంలోని మిని సమావేశ మందిరంలో పెద్దపల్లి జిల్లాలోని వైద్య అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఆనందం, ఆశ్చర్యం, ఆందోళనలతోపాటుగా మరెన్నో భావనలకు తెరతీస్తుంది శిశు జననం. నూతన శిశు వును ఈ ప్రపంచంలోకి ఆహ్వానించటం ఒక అపూర్వమైన మధురానుభవం. ఆరోగ్యంగా ఉన్న తల్లి సంరక్షణలో పిల్లల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. శిశు రక్షణలో మాతృ సంరక్షణ ఒక భాగం. ఆరోగ్యమే మహాభాగ్యం అనేది అందరికీ తెలిసిందే. తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యం ప్రధానంగా పరిసరాల పరిశుభ్రతపై ఆధారపడి వుంటుంది. మనం తినే ఆహారం, తాగేనీరు, పీల్చే గాలి కూడా ప్రభావితం చేస్తాయి. రోగకారణాలు, రోగ నివారణ, టీకాలు తదితర విషయాలపై తల్లులకు అవగాహన ఉంటే బిడ్డలను సురక్షితంగా రక్షించుకోవచ్చు. ప్రపంచ శిశు రక్షణ దినోత్సవాన్ని ఏటా నవంబరు 7న జరుపుకుంటారు. శిశువుల ఆరోగ్యాన్ని, భద్రతను, సంరక్షణను ప్రాముఖ్యతతో కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రచారం చేస్తారు. జీవిత ప్రారంభంలోనే సరైన సంరక్షణ లభిస్తే, శిశువులు ఆరోగ్యవంతమైన వ్యక్తులుగా ఎదుగుతారు. ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన నవజాత శిశువుల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు గత రెండు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య సంతృప్తికరంగా కొనసాగుతోందని, ఇదే విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. వెసెక్టమీ పక్షం సందర్భంగా ఈ నెల 21 నుండి డిసెంబర్ 4 వరకు టార్గెట్ కపుల్స్‌కు అవగాహన కల్పించి, వెసెక్టమీ కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను ప్రోత్సహించాలని సూచించారు. ఎన్‌సీడీ కార్యక్రమం లో భాగంగా పొగాకు రహిత గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓపి కి వచ్చే రోగుల్లో క్షయ వ్యాధి అనుమానితులకు స్పూటం పరీక్షలు నిర్వహించాలి, అలాగే షెడ్యూల్ ప్రకారం ఎక్స్%-%రే వాహనం వచ్చినప్పుడు టార్గెట్ ప్రకారం క్షయ కేసులను గుర్తించేందుకు ఎక్స్%-%రే పరీక్షలు చేయాలని ఆదేశించారు. జ్వరాల సర్వే, డ్రై డే%-%ఫ్రై డే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని తెలిపారు. అదేవిధంగా చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి అని సూచించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓపి కేసుల సంఖ్యను పెంచాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పనితీరు తక్కువగా ఉన్నవారు తక్షణమే మెరుగుపరచుకోవాలని చెప్పారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ సూచించారు. చలి తీవ్రత పెరగడంతో పిల్లలకు నిమోనియా సోకే అవకాశం ఉందని, జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వారిని ఆసుపత్రికి పంపేలా అవగాహన కల్పించాలన్నారు

# ప్రభుత్వ హెచ్చరిక బోర్డు మాయం చర్యలు శూన్యం

-ప్రభుత్వ భూములను కబ్జా నుండి కాపాడాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

-ఇబ్రహీంపట్నం నియోజకవర్గ భూముల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్

మంచాల నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):-

కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి.అయినా రెవెన్యూ అధికారులు నామమాత్రపు చర్యలతో మమ అనిపిస్తున్నారు.దీంతో అక్రమార్కుల దృష్టిలో వారు అలుసైపోతున్నారు.దీంతో ఆక్రమణదారులు నిత్యం చెలరేగిపోతున్నారు.పలు దినపత్రికల్లో భూ ఆక్రమణలపై కథనాలు రాగానే అధికారులు స్థలాన్ని పరిశీలించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు.ఆ తరువాత అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను అక్రమార్కులు మాయం చేస్తూ కబ్జాల పర్వాన్ని కొనసాగిస్తున్నారు.గతంలో మంచాల మండలం,ఆగపల్లి గ్రామ పంచాయితీ



నాగార్జునసాగర్ హైవే ప్రధాన రహదారికి ఆనుకొని సర్వే నెంబర్ 191లో ఉన్న కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు ఆక్రమించుకున్నారని పత్రికల్లో పలు కథనాలు రావడంతో తహసీల్దార్ తూతూమంత్రంగా రక్షణ బోర్డును ఏర్పాటు చేశారు.రెండు రోజులకే ఆ బోర్డు మాయమైపోయింది.ఆ తరువాత ఆస్థలం ఏమైందో రెవెన్యూ అధికారులకు తెలియలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది.ఇదే విషయమై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు గంటిల వెంకటేష్ కలెక్టర్ సి.నారాయణరెడ్డి కి ఆగపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి కబ్జా విషయంపై ఫిర్యాదు చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో ఇదే విషయమై మూడుసార్లు ఫిర్యాదు చేసిన కూడా అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు.ఇప్పటికైనా అధికారులు ఈ యొక్క విషయమై పట్టించుకోని ప్రభుత్వ భూమిని పూర్తిగా సర్వే చేయించి హద్దులు నిర్మించి ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించిన వెంచర్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.

# సుప్రియ ఆన్ డ్యూటీ...పల్లెటూరి నుండి ఢిల్లీ కేంద్ర పోలీసు సర్వీస్ లోకి

ఏటూరునాగారం(ములుగు) నవంబర్ 17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ములుగు గడ్డ, సమ్మక్క సారక్క అడవి తల్లి బిడ్డ, ఒకానొక సందర్భంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్చించుకున్న ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతం,గోదావరి నది తీరాన వెలిసిన శివంగి రామన్నగూడెం ఆడబిడ్డ కేంద్ర పోలీసు సర్వీసుల్లో కఠినమైన ఉద్యోగం సాధించి తల్లి కళ నేర్వేలేచింది,ఎంతో మంది యువతి, యువకులకు ఆదర్శనంగా నిలిచింది. చిన్నప్పటినుండి చదువులో ముందంజలో ఉన్న సుప్రియ పది నుండి రామన్నగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదివి,ఇంటర్ విద్య హన్మకొండ శ్రీ సాయి జూనియర్ కళాశాలలో చదివి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.బ్యాచిలర్ డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కలశాలలో విజయం వైపు పడిన తన మొదటి అడుగు ముందుగు సాగేలా చేసింది,ఎన్



సి సి విభాగంలో బి.సర్టిఫికెట్ సాధించి డిగ్రీ పూర్తి చేసి గత సంవత్సరం వెలువడిన సి ఐ ఎస్ ఎఫ్ కేంద్ర పోలీసు మహిళ కొలువుకు ప్రవేశం సాధించి 10 నెలలు కఠినమైన శిక్షణ పూర్తి చేసుకొని నిన్న మధ్యప్రదేశ్ బర్వా పరేడ్ గ్రౌండ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న తెలంగాణ ప్రాంతం నుండి ఎన్నికైన 10 మంది మహిళ కానిస్టేబుళ్లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో నియామక పత్రాలు అందించారు . తల్లిదండ్రుల కష్టాలను చూసిన పిల్లలు చదువుతో కుస్తీ పడి , సాధించాలనే తపన ఉంటే ప్రతిదీ సులువే అని నిరుపించింది సుప్రియ. ఇలాంటి తల్లి దండ్రులకు సమాజంలో మంచి గుర్తింపు, గౌరవ మర్యాదలు దక్కుతాయని అందరూ చర్చించుకుంటారు. గ్రామ స్థాయి నుండి ఢిల్లీ స్థాయిలో పోలీసు ఉద్యోగం సాధించిన సుప్రియను స్థానికులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# మిర్యాలగూడని మోడల్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తాం







-రూ.250 కోట్లతో రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన

-స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి....మంత్రి కోమటిరెడ్డి

-ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బుల చెల్లింపులు... మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 17:(తెలంగాణ పత్రిక):-

రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం లోని అన్ని స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆర్ అండ్ బి రోడ్డు శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. సోమవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం యాదగిరి పల్లి నాలుగు లైన్ల రోడ్డు రూ 74.5 కోట్ల తో చేపట్టే పనులను మంత్రులు కోమిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో మోడల్ మిర్యాలగూడ తీర్చిదిద్దుతామన్నారు. మిర్యాలగూడ పట్టణ మండలంలో 250 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు శంకుస్థాపన చేశామన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాలలో వేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విదంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు. 200 యూనిట్ ఉచితంగా కరెంటు ఇస్తున్నామని, దేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున క్వాలిటీ నెంబర్ వన్ సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని, ఆశీర్వదించాలని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా అదన కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీకల్లు పట్టించుకోని ఆప్కారిశాఖ అధికారులు, ప్రజల ప్రాణాలతో చెలగాటం.

బిక్నూర్, నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలోగల రేణుకాదేవి ఆలయం ఆవరణలో ఉన్నటువంటి కల్లు దుకాణంలో కల్తీకల్లు ( కృత్రిమ తయారు చేసినటువంటి కల్లు ) భిక్నూర్ గ్రామంలో సుమారుగా 7 కల్లు దుకాణాలు నడుస్తున్నాయి, గ్రామంలో జనాభా సుమారుగా 9 వేల ప్రజలు ఉన్న పెద్ద గ్రామంలో, ప్రతిరోజు రైతులు కూలి పని చేసేవారు, చుట్టుపక్కల గ్రామాల వారు రైతులు కూలి పని చేసేవారు ప్రతిరోజు కల్లు తాగుతున్నారు, ఇంత జనాభాకు స్వచ్ఛమైన కల్లు ఏక్కడ నుంచి వస్తుంది, వచ్చిన కల్లు నుంచి, కృత్రిమ తయారీతో కల్లు కలిపి గ్రామంలో ఉన్న అన్ని దుకాణాలకు ప్రతిరోజు సరఫరా చేస్తారు, ఈ కల్లు తాగిన ప్రజలు, చాలా అనారోగ్యాలకు గురవుతున్నారు, పర్యవేక్షణ లేని ఆప్కారిశాఖ అధికారులు, సోమవారం రోజున రేణుక దేవి ఆవరణలో ఉన్నటువంటి కల్లు దుకాణంలో జరిగిన సంఘటన, అమ్మకం దారునితో గొడవ జరిగింది, ఈ విషయం గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు కోపగృతులేనారు.



# దక్షిణ కాశీలో 18న కార్తిక దీపోత్సవం.

భిక్నూర్, నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం కేంద్రంలోగల శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రంలో కార్తిక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో సాయంత్రం ఐదు గంటలకు దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు, దీపాంతులు, వత్తులు, నూనె, ఉచితంగా అందజేయడం జరుగుతుందని, శ్రీసిద్ధరామేశ్వర భజన మండలి అధ్యక్షులు శని శెట్టి రాజలింగం తెలిపారు, కమిటీ సభ్యులైన కోడిప్యాక ఆంజనేయులు, సిద్ధ గౌడ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.



# ఎద్దుల రవి కుటుంబానికి మేఘారెడ్డి సహాయం- కాంగ్రెస్ నాయకుల పరామర్శ



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 17:

పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఎద్దుల (బొగ్గు) రవి ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మేఘారెడ్డి భరోసాగా మృతుడి కూతురు,కు రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావలి బాలస్వామి(చిన్నోడు), సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గొల్ల బొంగు చిన్న కిష్టన్న, పిట్ట నాగేంద్రం, గొడుగు పెద్ద ఎల్లస్వామి, దాది రాముడు, యుగంధర్, ఎద్దుల శివరాజు, మండ్ల నరేష్, బొగ్గు దామోదర్, బొగ్గు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కేంద్రంలో కోతుల పట్టివేత ప్రారంభం

స్వచ్ఛందంగా విరాళం అందిస్తున్న స్థానికులు



తెలంగాణ పత్రిక నవంబర్ 17:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కోతుల బెడద నుండి విముక్తి పొందడానికి స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తూ ముందుకు వస్తున్నారు ఈ కార్యక్రమానికి గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మతో పాటు గ్రామ అభివృద్ధి కమిటీ శ్రీకారం చుట్టారు రెండు రోజుల క్రితం కోతులను పట్టేవారిని పిలిపించి ఇప్పటివరకు దాదాపుగా 300 కోతులను పట్టి 100 కిలోమీటర్ల దూరం వరకు వాటిని తరలించారు గ్రామస్తులు ఐక్యతతో ముందుకు వస్తు గ్రామంలో కోతులు లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఈకార్యక్రమానికి సహకరిస్తున్నారు

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్ టౌన్,నవంబర్17(తెలంగాణ పత్రిక)

కట్టరాంపూర్ లోని కార్తికేయ నగర్ కాలనీలో చాలాకాలంగా పెండింగులో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యను సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పనులకు శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ సాధారణ నిధులతో పాటు సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని నగర సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు.స్థానికుల కోరిక మేరకు కార్తికేయ నగర్ నుండి అపూర్వ ఎంక్లేవ్ మీదుగా కట్టరాంపూర్ మెయిన్ రోడ్డు వరకు డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పోరేటర్ ఆకుల నర్మద నర్సయ్య,నెల్లి నరేష్,దన్న సింగ్,బత్తిని చంద్రయ్య,గంగుల దిలీప్,విఠల్ రెడ్డి,సూర్య నారాయణ,సత్యంరావు తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాలలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 17,

యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 28వ బ్రహ్మోత్సవాలు సందర్భంగా డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి సాధన యూఎస్ఏ వారి ఆధ్వర్యంలో,సోమవారం మధ్యాహ్నం 12 గంటలకుశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా యాదగిరిగుట్ట ప్రధాన అర్చకులు కారంపొడి నరసింహ చార్యులు అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు, పైళ్ల మల్లారెడ్డి కుటుంబ సభ్యులు మరియు అన్నప్రసాద కార్యక్రమం పైళ్ళసంజీవరెడ్డి,మనోరమ్మ, కుటుంబ సభ్యులు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అర్చకులు గ్రామ ప్రజలు మహిళలు మండల ప్రజలు తదితరులు

## సెంట్రింగ్ యూనిట్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములు కావాలి

కామారెడ్డిజిల్లా కలెక్టర్ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి, నవంబర్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సెంట్రింగ్ యూనిట్ల ను లబ్ధిదారులకు సోమవారం జిల్లా కలెక్టర్ అందజేశారు. జిల్లా యూనిట్‌ల స్థాపనకు ఆర్థిక%–%సబ్సిడీ సహాయంపై శాఖలకు సూచనలు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెంట్రింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి శిక్షణ పొందిన 32 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ లో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన లబ్ధిదారులు శిక్షణ పూర్తి చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ముందడుగు వేశారు సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో శిక్షణ పొందిన లబ్ధిదారులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. "ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావడానికి సెంట్రింగ్ సేవలు అత్యంత అవసరమని, శిక్షణ పొందిన మీరు ఈ నిర్మాణ కార్యాచరణలో భాగస్వాములు కావాలన్నారు . ఇది మీ ఉపాధికి మాత్రమే కాదు, జిల్లా గృహ నిర్మాణ పురోగతికి కూడా తోడ్పడుతుంది," అని ఆయన పేర్కొన్నారు. అలాగే లబ్ధిదారులు తమ యూనిట్లను ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయం ,సబ్సిడీలు అందించేందుకు పరిశ్రమల శాఖ, బ్యాంకులు, డిఆర్డిఏ మధ్య సమన్వయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకు అవసరమైన సహకారాన్ని డిఆర్డిఏఅధికారులు వెంటనే అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమల శాఖ అధికారులు, అదనపు విజయలక్ష్మి, సాయిలు, రాజేందర్, అలాగే లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే

గంగాధర నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)



గంగాధర మండలంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కోసం వెళుతున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కురిక్యాల గ్రామానికి చెందిన భీమనాతిని సత్యవ్వ అనే మహిళ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ప్రమాదాన్ని గమనించి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన మహిళను దగ్గరుండి స్థానిక పోలీస్ వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ లోని ఆసుపత్రి వైద్యులతో ఫోనులో మాట్లాడి గాయపడిన మహిళకు మెరుగైన వైద్యం అందజేయాలని ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన మహిళను స్వయంగా ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మండల ప్రజలు అభినందించారు.

## కుల గణన సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించాలి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– నవంబర్ 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–

మహబూబాబాద్ జిల్లా, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ కుల గణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలని, ఉపధ్యాయుల ను విధ్యేతర పనుల నుండి విముక్తి చేయాలని, అన్ని గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, టిఎస్ యూటీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. టిఎస్ యూటీఎఫ్ గూడూరు మండల సభ్యత్వ నమోదు కార్యక్రమలో మండలంలోని నాయకపల్లి, తీగలవేణి, అప్పారాజుపల్లి, దుబ్బగూడెం, దామరవంచ, బొద్దుగొండ, బ్రాహ్మనపల్లి, కేజీబీవీ పాఠశాలల్లో షేక్ యాకూబ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన, కుల గణన సర్వే విధులు నిర్వహించిన సూపర్వైజర్ లకు రూపాయలు 12,000 లు, ఎన్యూమరేటర్ లకు రూపాయలు



10,000 ల చొప్పున చెల్లించాల్సిన రెమ్యునరేషన్, ఏడాది దాటిన చెల్లించలేదని జిల్లా అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా ఫలితం లేదని, పోరాటానికి ఉపాధ్యాయులు సిద్ధం కావాలని అన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి 2011 కంటే ముందు అపాయింట్ మెంట్ అయినా ఉపాధ్యాయులకు మినాహాయింపు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఐదు డీఏ లను మంజూరు చేయాలని, 2023 జూలై నుండి పిఆర్సి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులు అన్నింటిని క్లియర్ చేయాలని, 317 ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, సర్వీస్ నిబంధనలు 11,12 ప్రకారం కామన్ సీనియారిటీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ భాషలకు అలాగే పిజికల్ డైరెక్టర్ పదోన్నతులు ఇవ్వాలని, గురుకులాలన్నింటిని కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, మైనారిటీ గురుకుల టైం టేబుల్ మాదిరిగా అన్ని గురుకులాల్లో మార్చాలని, గురుకుల, కెజిబివి స్కూల్స్ లో కేర్ టేకర్ లను నియమించాలని, గురుకులాల్లో పిజిటి హిందీ పోస్ట్ మంజూరు చేయాలని , మోడల్ స్కూల్, అన్ని గురుకులాల ఉపాధ్యాయులకు 010 పద్దు కిందకు తేవాలని, కేజీబీవీ టీచర్లకు మినిమం బేసిక్ పే అమలు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధనుసరి రమేష్, మండల బాధ్యులు డబ్బగట్ల రమేష్, బత్తుల శ్రీనివాస్, గాదం స్వామినాధన్, తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న ప్రాచీన కళారూపాలను రక్షించుకోవాలి

–పిఎన్ఏం డివిజన్ మహాసభలో జూలకంటి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 17:(తెలంగాణ పత్రిక):–

ప్రజా కళలను రక్షించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. సోమవారం స్థానిక పిఎన్ఎం కార్యాలయంలో మిర్యాలగూడ డివిజన్ మహాసభ నిర్వహించారు. అంతకు ముందు పిఎన్ఏం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కళారూపాలు అంతరించిపోతున్నాయని వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి కళాకారులను ఆదుకోవాలని కోరారు. కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న పెన్షన్ వెంటనే విడుదల చేయాలని గుర్తింపు కార్డులు ఇచ్చి బస్సు పాసులు అందించాలని కోరారు. ప్రజల్లో



జరుగుతున్న దోపిడిని అరికట్టేందుకు కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్య తీసుకురావాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు డిసెంబర్ 6, 7 తేదీలలో మడుగులపల్లి లో నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో ప్రజానాట్యమండలి బలోపేతం కోసం చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం 15 మందితో నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పల్ల ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేమిడాల పరుశురాములు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పుట్టల సైదులు, నాయకులు కుమ్మరి సైదులు, రమణ, అక్కినేపల్లి సైదులు, ఊర్మిళ, భూపతి శైలజ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా ఆక్రమణలు..కమిషనర్ ఏవీ రంగనాథ్

హైడ్రా ప్రజావాణికి 52 ఫిర్యాదులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 17:

నగరంలో ఎలా అనువుగా ఉంటే అలా కబ్జాలకు పాల్పడుతున్నారు. డెడ్ ఎండ్ కాలనీ అయితే.. ఆ మర్గాన్ని కబ్జా చేసేయడం, పాత లే ఔట్‌లలో హద్దులు చెరిపేసి పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల ఆక్రమణ.ఇలా అనేక ఫిర్యాదులు నగరం నలుమూలల నుంచి హైడ్రాకు అందుతున్నాయి.ఇలా నగరం నలుమూలల నుంచి సోమవారం ప్రజావాణికి మొత్తం 52 ఫిర్యాదులు అందాయి. వీటిని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఫిర్యాదులు ఇలా.. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఓల్డ్ అల్వాల్ జొన్నబండ గ్రామం సర్వే నంబరు 21పి, 576పి, 577 లో 9.61 ఎకరాల మేర గంగా అవెన్యూ లో 2292 గజాల స్థలాన్ని పార్కుతో పాటు ప్రజావసరాలకు కేటాయించారు. అక్కడ ఆక్రమణలను హైడ్రా తొలగించింది.వెంటనే ఫెన్సింగ్ వేసి ఆ స్థలాన్ని కాపాడాలని ప్రజావాణి ఫిర్యాదులో అక్కడి నివాసితులు కోరారు. లేని పక్షంలో మరోసారి కబ్జాకు గురి అవుతుందని..




వెంటనే పార్కుగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. అదే ప్రాంతంలోని అరవింద్ ఎన్‌క్లేవ్ కు వెళ్లే దారి నంబరు 4 ను అక్రమంగా కబ్జా చేసి అడ్డుగా గోడను నిర్మించారని,వెంటనే తొలగించాలని కోరారు..

## ప్రభుత్వ విద్యా సంస్థలకు ప్రజలు ప్రాధాన్యతను ఇవ్వాలి..







కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో విద్యకు ప్రాముఖ్యం..

పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు..

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కాలేజ్ మైదానంలో ఎస్.డి.ఎఫ్ నిధులు రెండు కోట్ల రూపాయలతో తరగతి గదుల భవన నిర్మాణం తెనుగువాడ మండల ప్రాథమిక పాఠశాల 16 లక్షల రూపాయలతో తరగతి గదులు 24వ వార్డు పరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్ వద్ద 14 లక్షల రూపాయలతో నూతన పబ్లిక్ టాయిలెట్స్ పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట మినీ ట్యాంక్ బండ్ పైన 13 లక్షల రూపాయలతో నూతన పబ్లిక్ టాయిలెట్స్ ను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని రెండు కోట్ల రూపాయల నిధులతో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెనుగువాడ పాఠశాల నందు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గదులను నిర్మించడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల యాజమాన్యం పిల్లలకు ప్రత్యేక చొరవతో నాణ్యమైన విద్యను అందించాలని ఇక్కడి పాఠశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి నిరుపేద విద్యార్థులని ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి చదువుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. స్థానిక శాసనసభ్యునిగా నేను మున్సిపల్ కమిషనర్ ఇక్కడున్న ప్రతి ఒక్కరు ఆఫీసర్లు ప్రభుత్వ పాఠశాల చదువుకొని ఇంతటి స్థాయికి రాగలగామన్నారు. ఈ సందర్భంగా తరగతి గదులను అద్భుతంగా పెయింటింగ్ తో నిర్మాణం చేపించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఏఈ సతీష్, మండల విద్యాధికారి సురేందర్, హెచ్.ఎం శ్రీలత, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.